సంగీత మేరు శిఖరాలు
రూ.120/-
పేజీలు:138

నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★


కోటాలో ‘నీట్’ అభ్యర్థిని ఆత్మహత్య

సుప్రీంకోర్టు ప్రత్యేక లోక్ అదాలత్ దశాబ్దాలనాటి పలు కేసులకు పరిష్కారం

07


సంపుటి 09, సంచిక: 268 | గురువారం | 27-08-2026 | ఖమ్మం

Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar

పేజీలు: 12+8 | వెల రూ. 5.00




## అతివేగం.. ఘోర ప్రమాదం

### ఆరుగురు మృతి

14 మందికి తీవ్రగాయాలు
కోదాడ సమీపంలో ఘటన

ప్రజాపక్షం/కోదాడ/కోదాడ రూరల్

గమ్యస్థానానికి చేరుకుని హాయిగా నిద్రలేవాలనుకున్న ప్రయాణికుల ఆశలు మార్గమధ్యంలోనే ఆవిరయ్యాయి. తెల్లవారుజామున చిమ్మచీకటిలో ఊహించని ప్రమాదం మృత్యు ఘంటికలు మోగించింది. కనురెప్ప మూసి తెరిచేలోపే ఆరుగురి ప్రాణాలు గాల్లో కలిసిపోగా, మరో 14 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. ప్రమాదం తర్వాత క్షతగాత్రుల హాహాకారాలు, బంధువుల ఆర్తనాదాలతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి విషాదంలో మునిగిపోయింది. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దోరకుంట సమీపంలో హైద్రాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున ప్రమాదానికి గురైన కంటైనర్ డివైడర్‌పై నిలిచి ఉండగా, దాన్ని తరువాయి 8లో



## టిబెట్‌లో భూకంపం.. నేపాల్‌లో జలప్రళయం

### 500 మంది పర్యాటకులు గల్లంతు

- 95 మృతదేహాలు స్వాధీనం
- జాడ తెలియని 133 మంది హైదరాబాదీలు, 391 మంది విదేశీయులు
- 80 మంది పైగా నేపాలీ భద్రతా సిబ్బంది క్షణాల్లో అదృశ్యం
- కొట్టుకుపోయిన గ్రామాలు, వంతెనలు
- డజను జల విద్యుత్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలు ధ్వంసం

**కాఠ్మండు :** టిబెట్ వైపు భూకంపం,హిమనీ నద విస్ఫోటనం (గ్లేసియర్ లేక్ ఔట్ బరస్ట్)తో నేపాల్‌లో ఘోర వరద విలయం సంభవించింది. నేపాల్ రషువాలోని భోట్‌కోషి నదికి టిబెట్ సరిహద్దు ప్రాంతం నుండి ఆకస్మిక వరదలు రావడంతో 133 మంది భారతీయులు సహా దాదాపు 500 మంది పర్యాటకులు గల్లంతయ్యారు. వివిధ ప్రాంతాలలో ఉన్న 44 మంది నేపాల్ సైనికులు సహా 80 మంది పైగా భద్రతా సిబ్బంది క్షణకాలంలో కనిపించకుండా అదృశ్యమయ్యారు. బుధవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఈ పెను జల ప్రళయం మహోగ్రంగా ఆకాశం ఎత్తున లేచి వస్తూ ఉండటంతో ఆ జలఘోష విని ప్రజలు హా..హా..కారాలు చేస్తూ ప్రాణాలు రక్షించుకోవడానికి విఫలయత్నం చేశారు. టిబెట్ సరిహద్దుల్లో ఉన్న రసువా, ధాడింగ్ సహా ఏడు నేపాలీ జిల్లాల పరీవాహక ప్రాంతాలపై వరద తరంగాలు ఉవ్వెత్తున లేచి పడి జనావాసాలను తుడిచిపెట్టాయి. పలుగ్రామాలు,వంతెనలు కొట్టుకుపోయి అపారనష్టం వాటిల్లింది. అనేక ఇళ్ళు ధ్వంసమయ్యాయి.లాంగ్టాంగ్ ఖోలా హైడ్రో పవర్ ప్రాజెక్టులో పనిచేసే 60 మంది సిబ్బందితో సంబంధాలు తెగిపోయినట్లు అధికారులు ప్రకటించారు. ఈ నదీపరీవాహక ప్రాంతంలోని రహదారులపై ప్రయాణిస్తున్న విదేశీ పర్యాటకులున్న వాహనాలు వరద ఉద్ధృతిలో కొట్టుకుపోయాయి. వీరిలో ఎంతమంది సజీవంగా ఉన్నారో తెలియదు. గల్లంతైనవారిలో తరువాయి 8లో





## పాలమూరు బిడ్డగా.. సురవరం త్యాగాలు అమూల్యం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- సుధాకరరెడ్డి స్వగ్రామం కంచుపాడులో ఘనంగా ప్రథమ వర్ధంతి సభ
- పలువురు నేతలు నివాళి

ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల

పాలమూరు బిడ్డగా సురవరం చేసిన త్యాగాలు అమూల్యమని, జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగినా తన సొంత గడ్డ అభివృద్ధిని ఎప్పుడూ మరువలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల పరిధిలోని ఆయన స్వగ్రామం కంచుపాడులో సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ స్థాయి నుంచి దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయికి ఎదిగిన సురవరం సేవలను, ఆయన చేసిన పోరాటాలను ఈ సందర్భంగా తరువాయి 12లో

### రూ.4.15 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

సురవరం సుధాకర్ రెడ్డి వర్ధంతి సభను పురస్కరించుకుని కంచుపాడు గ్రామంలో పలు కీలక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మంత్రులు, ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కంచుపాడు గ్రామం నుండి నేషనల్ హైవే 44 వరకు రూ.3.15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణపనులకు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రూ.1 కోటి నిధులతో పాఠశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. యువతలో విజ్ఞానాన్ని, క్రీడా నైపుణ్యాలను పెంపొందించే దిశగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సురవరం సుధాకర్‌రెడ్డి గ్రంథాలయం (లైబ్రరి), సురవరం సుధాకర్ రెడ్డి, క్రీడా ప్రాంగణాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు గ్రామంలోని నిరుపేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మంజూరు చేసిన 5 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అర్హులైన లబ్దిదారులకు ప్రజాప్రతినిధులు అందజేశారు. సురవరం వెంకటరామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ద్వారా గ్రామీణ మహిళలకు కుట్టుమిషన్, కంప్యూటర్, ఏఐ శిక్షణలతో పాటు క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి మైదానాలు అందుబాటులోకి తెచ్చినట్లు సురవరం కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## మరింత సంక్షోభంలోకి...

### కలిసిరాని వాతావరణం సాగు రంగంపై ఎల్‌నినో దెబ్బ



ప్రజాపక్షం/ ఖమ్మం

దేశంలో ప్రధాన రంగంగా ఉండి ఇప్పటికి 50 శాతానికి పైగా ఆధారపడిన వ్యవసాయ రంగం ఇప్పుడు మరింత సంక్షోభంలోకి కూరుకుపోతుంది. రైతాంగం అప్పులపాలై సాగును వదిలి ప్రత్యామ్నాయ మార్గాల వైపు జీవనోపాధి కోసం వెళ్తున్నారు. పాలకుల విధానాలలో మార్పు రాకపోవడం, ప్రకృతి సాగుకు అనుకూలంగా లేకపోవడం వ్యవసాయ రంగ సంక్షోభానికి కారణమవుతుంది. ఒక ఏడాది కాస్త ఫర్వాలేదనుకుంటే రెండేళ్లు తీవ్రంగా నష్టపోవడం రైతాంగానికి ఆనవాయితీగా మారింది. గతేడాది వాణిజ్య పంటలతో పాటు ఆహార పంటల దిగుబడులు కాస్త ఆశాజనకంగా అనిపించాయి. దీనికి తగిన రీతిలో ధరలు కూడా ఉండడంతో రైతులు కాస్త ఉపశమనం పొందారు. ఈ ఏడాది మళ్లీ మొదటికొచ్చింది. వర్షాభావ పరిస్థితుల్లో పంటలు ఎండిపోవడమో అతివృష్టికారణంగా పంటలు కొట్టుకుపోవడమో జరుగుతున్న నేపథ్యంలో ఎల్‌నినో పుణ్యమా అని వర్షాలు కురవకపోవడంతో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. వర్షాలు లేకపోవడం, వేసవిని తలపించే రీతిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో కొన్ని ప్రాంతాల్లో పంటలు సాగు చేసిన ఆశించిన స్థాయిలో ఎదుగు బొదుగు లేకుండాపోయాయి. కొన్ని ప్రాంతాలలో పత్తి పంట పరిస్థితి ఇప్పటికైతే ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది వరి సాగు గణనీయంగా తగ్గింది. వర్షాలు లేకపోవడంతో నీటి వనరులు వట్టిపోతున్నాయి. రాష్ట్రంలో 11 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే నాగార్జున సాగర్ ప్రాజెక్టులోకి ఈ ఏడాది కొత్త నీరు చేరలేదు. దీనితో సాగర్ ఎడమ కాలువ పరిధిలో 11లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పరిస్థితి లేదు. మధ్యతరహా ప్రాజెక్టులలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలో ఒక్క తాలిపేరు మినహా ఏ మధ్యతరహా ప్రాజెక్టులోనూ నీరు లేదు. చెరువులు, కుంటల పరిస్థితి చెప్పాల్సిన తరువాయి 12లో



## పోలీసుల అదుపులో ఆరేళ్ళ బాలుడు?

### వైరల్‌గా మారిన పట్నా వీడియో

**పట్నా :** బిహార్ రాజధాని పట్నాలో మంగళవారం జరిగిన యువజన నిరసనలో పాల్గొన్న ఆరేళ్ల బాలుడు సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షించాడు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ముఖ్యమంత్రి రాజీనామాను డిమాండ్ చేస్తున్న ఆ బాలుడికి సంబంధించిన అనేక వీడియోలు వైరల్ అయ్యాయి. అయితే, నిరసన ప్రదేశం నుండి పోలీసులు అతన్ని బలవంతంగా తరలిస్తున్న ఒక వీడియో తీవ్ర విమర్శలకు దారితీసింది. ఆరేళ్ల బాలుడిని అదుపులోకి తీసుకోవడంపై పోలీసుల తీరును కాంగ్రెస్ జనతా పార్టీ తప్పుబట్టింది. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో అక్రమాలపై వందలాది మంది విద్యార్థులు నిరసన తెలుపుతుండగా, ఆ బాలుడు పట్నాలోని డాక్ బంగ్లా క్రాసింగ్ వద్దకు చేరుకున్నాడు. ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి నివాసాన్ని ముట్టడించడానికి నిరసనకారులు ప్రయత్నించడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఆ బాలుడు చేతిలో త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని, నిరుద్యోగ సమస్యపై నినాదాలు చేస్తూ, ముఖ్యమంత్రి రాజీనామాను డిమాండ్ చేయడం వైరల్ విడియోలో కనిపించింది. ‘విద్యార్థులకు ఉద్యోగాలు ఎందుకు రావడం లేదు? ఉద్యోగాల కల్పన గురించి మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి, సమ్రాట్ చౌదరీ? ఆయన పదవి నుంచి దిగిపోవాలి’ అని ఆ ఆరేళ్ల బాలుడు అనడం వినిపిస్తుంది. మరో వీడియోలో, పోలీసు చర్యను ఎదుర్కోవడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ధైర్యంగా చెబుతుండడం కనిపించింది. కొద్ది నిమిషాల తర్వాత, మహిళా పోలీసులతో సహా కొంతమంది పోలీసులు ఆ బాలుడిని, తల్లితో సహా బలవంతంగా నిరసన ప్రదేశం నుండి తీసుకువెళ్లడం కనిపించింది.

## 29న శాసనసభ ఎథిక్స్ కమిటీ సమావేశం

### కడియం శ్రీహరిపై పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తనను పరిశీలించనున్న కమిటీ

ప్రజాపక్షం/హైదరాబాద్

శాసనసభలో సీనియర్ సభ్యులు, మాజీ మంత్రి కడియం శ్రీహరి పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరుపై శాసనసభ ఎథిక్స్ కమిటీ సమావేశం ఈ నెల 29వ తేదీన ఉదయం 11 గంటలకు అసెంబ్లీ భవనాల కమిటీ హాల్‌లో జరగనుంది. ఈ ఏడాది మార్చి 29న శాసనసభలో సభ్యులు కడియం శ్రీహరి పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరుపై వచ్చిన అంశాన్ని శాసనసభ ఎథిక్స్ కమిటీకి నివేదించింది. ఈ వ్యవహారాన్ని పరిశీలించి, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై సిఫారసులు చేసేందుకు కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ శాసన సభ సచివాలయం అధికారికంగా బుధవారం నోటీసు జారీ చేసింది.

### పోలీస్‌లను ఆయుధంగా ఉపయోగిస్తున్న బిహార్ సర్కార్

కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శ



07



## వంద శాతం కాంగ్రెస్‌లోనే..

### స్పష్టం చేసిన కొండా మురళి

సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

ప్రజాపక్షం/హైదరాబాద్

తమ కుమార్తె కొండా సుస్మిత వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి స్పష్టం చేశారు. తాము 100 శాతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని, పార్టీ అధిష్టానం, గాంధీ కుటుంబంపై తరువాయి 12లో

## కాంగ్రెస్‌లో కొండంత ఉత్కంఠ

- పరిణామాలపై సైలెంట్‌గా కొండా శిబిరం
- చర్యలు తప్పవంటూ వస్తున్న వార్తలతో కలకలం
- తాజాగా డిప్యూటీ సిఎం భట్టితో కొండా మురళి భేటీ

ప్రజాపక్షం/హనుమకొండ

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కుటుంబాన్ని చుట్టుముట్టిన పరిణామాలు ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. ఒకవైపు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలపై మంత్రి సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యల వ్యవహారంలో క్రమశిక్షణ సంఘం నివేదిక పీసీసీ చీఫ్ కు చేరడం.. మరోవైపు మంత్రి మాజీ ఓఎస్డీ సుమంత్ పై నమో దైన హత్యాయత్నం కేసులో వరుస అరెస్టులు, జూబ్లీహిల్స్ ఇన్ స్పెక్టర్ ముత్తు యాదవ్ సస్పెన్షన్.. ఇలా ఒకదాని వెంట ఒకటి పరిణామాలు చోటుచే సుకోవడంతో ఇక కొండాపై ఏం తేల్చనున్నారు? అన్న చర్చ పొలిటికల్ సర్కిళ్లలో సాగుతోంది.జరుగుతున్న తాజా పరిణామాలపై కొండా వర్గం వేచి చూసే ధోరణిలో ఉంది. కాగా తాజాగా




మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సమావేశం అయ్యారు.మరోవైపు కొండా సురేఖ పై చర్యలు తప్పవని వస్తున్న వార్తలతో కొండా శిబిరంలో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో కొండా మురళి భట్టి విక్రమార్కతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రెండు రోజులుగా వరంగల్ నగరంలో పర్యటిస్తున్న మంత్రి సురేఖ మౌనం పాటిస్తున్నారు. తనను కలుస్తున్న మీడియాకు తరువాయి 12లో

## పోలీసు బారికేడ్లను ఛేదించుకొని రైతుల ట్రాక్టర్ ర్యాలీ



### హనుమాన్‌గఢ్ జిల్లాలో ఉద్రిక్తత




**జైపూర్:** రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్ జిల్లాలో బుధవారం రైతులు చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీ సందర్భంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. అటల్ భూజల్ యోజన కింద నిర్మించిన వ్యవసాయ చెరువులకు సంబంధించిన పెండింగ్ సబ్సిడీని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు పోలీసు బారికేడ్లను దాటడంతో కొందరు రైతులు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, తమకు రావాల్సిన సబ్సిడీ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధన్ మండి మార్కెట్ నుంచి ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభమైంది. రైతులను అడ్డుకునేందుకు పోలీసులు అక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. రైతులు వాటిని పక్కకు నెట్టడంతో కొందరు ఆందోళనకారులు, పోలీసు సిబ్బంది మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అనంతరం తరువాయి 8లో

ప్రజాపక్షం
Telugu National Daily
ఖమ్మం
గురువారం
27-08-2026
www.prajapaksham.in
PEOPLE'S VIEWS
ఎడిట్
PEOPLE'S VIEWS

# ప్రమాదం తర్వాతే మేల్కొంటూరా?

ఒక ప్రైవేట్ బస్సు ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోతారు. మరోవైపు హైదరాబాద్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడు అంతస్తుల భవనం కుప్పకూలుతుంది. చూడడానికి ఇవి రెండూ ఘటనలు. కానీ, అవి సంధించే ప్రశ్న మాత్రం ఒకటే. 'నిబంధనలు ఉన్నప్పుడు అవి అమలులో ఎందుకు కనిపించవు?' అనేది పదేపదే పునరావృతమవుతున్న ప్రశ్న. భవనం కూలిన తర్వాత అధికారులు అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్లు నడుపుతున్నారు. తనిఖీలు, నోటీసులు, కూల్చివేతలు మొదలయ్యాయి. ఈ అక్రమ నిర్మాణాలు ఒక్క రాత్రిలో పుట్టాయా? అని నిలదీస్తున్న ప్రజలకు సమాధానం ఎవరు చెప్తారు? ఒక భవనం నిర్మించడానికి అనుమతులు అవసరం. ప్లాన్ ఆమోదం, నిర్మాణ తనిఖీలు, భద్రతా ప్రమాణాలు, విద్యుత్, అగ్నిమాపక వంటి అనేక అంశాలు ఉంటాయి. మరి నిబంధనలకు విరుద్ధంగా ఒక భవనం ఏడు అంతస్తులకు ఎదిగే వరకు సంబంధిత అధికారులు ఎక్కడ ఉన్నారు? ఇదే ప్రశ్న ప్రైవేట్ బస్సు ప్రమాదం విషయంలోనూ తలెత్తుతుంది. వాహనానికి ఫిట్‌నెస్ ఉందా? డ్రైవర్‌కు తగిన విశ్రాంతి లభిస్తున్నదా? వాహనాన్ని సక్రమంగా నడిపిస్తున్నారా? ప్రయాణికుల భద్రతా ప్రమాణాలు పాటించారా? డ్రైవర్‌పై పని భారం అధికంగా ఉందా? ఈ ప్రశ్నలు ప్రమాదం జరిగిన తర్వాతే ఎందుకు గుర్తుకు వస్తాయి? ప్రతిసారీ ప్రమాదం జరిగిన తర్వాతే నిబంధనలు గుర్తుకు రావడం మన పరిపాలనా వ్యవస్థలోని తీవ్రమైన వైఫల్యాలలో ఒకటి. అవినీతి అంటే కేవలం లంచం తీసుకోవడం కాదు. నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తి నుంచి డబ్బు తీసుకుని కళ్లుమూయడం అవినీతి అయితే, ఉల్లంఘన తెలిసినా చర్య తీసుకోకపోవడం కూడా పరిపాలనా అవినీతికి దారితీసే నిర్లక్ష్యమే. అయితే మొత్తం తప్పును ప్రభుత్వ ఉద్యోగులపై మాత్రమే మోపడం కూడా సరికాదు. అక్రమ నిర్మాణం చేయాలనుకునే వ్యక్తి, భద్రతా ప్రమాణాలను పట్టించుకోని వాహన యజమాని, నిబంధనలను తప్పించుకోవడానికి ప్రయత్నించే వ్యాపారి, లంచం ఇచ్చి పని త్వరగా పూర్తి చేయాలనుకునే పౌరుడు కూడా ఈ దుర్మార్గంలో భాగస్వాములే. అవినీతి ప్రభుత్వ కార్యాలయంలో మాత్రమే ఉండదు. అది సమాజంలోనూ ఉంటుంది. 'లంచం ఇవ్వనిదే పనులు కావు' అని స్థిరీకరించి, ఒక రకంగా ప్రజలే అవినీతి వ్యవస్థకు ఊపిరిపోస్తున్నారు. పెంచి పోషిస్తున్నారు. అవినీతిని సాధారణ జీవితంలో భాగం చేస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించడం తెలివిగా, చట్టాన్ని పాటించడం మూర్ఖత్వంగా కనిపించే స్థితి ఏ సమాజానికైనా ప్రమాదకరం. అవినీతిని నియంత్రించడానికి కేవలం నైతిక బోధనలు సరిపోవు. వ్యవస్థలో మార్పులు అవసరం. ఈ క్రమంలో, ప్రభుత్వ సేవలను సాధ్యమైనంత వరకు డిజిటలైజ్ చేయాలి. అనుమతులు, లైసెన్సులు, నిర్మాణ దరఖాస్తులు, వాహన ఫిట్‌నెస్ వంటి ప్రక్రియల్లో ఎవరు, ఎప్పుడు, ఏ నిర్ణయం తీసుకున్నారో డిజిటల్ రికార్డు ఉండాలి. నిర్ణయాలకు కాలపరిమితి ఉండాలి. దరఖాస్తును తిరస్కరించడానికి గల కారణాలను స్పష్టంగా పేర్కోవాలి. తనిఖీలను ప్రమాద ఆధారంగా నిర్వహించాలి. గతంలో నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలు, వాహనాలు లేదా సంస్థలపై మరింత కఠిన పర్యవేక్షణ అవసరం. ప్రతి ప్రమాదం తర్వాత భారీ తనిఖీలు నిర్వహించడం కంటే, ప్రమాదం జరగకముందే ప్రమాదాన్ని గుర్తించడం సమర్థవంతమైన పరిపాలన అనిపించుకుంటుంది. అధికారులకు బాధ్యతను నిర్ధారించాలి. ఒక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు సంవత్సరాల పాటు కొనసాగితే, వాటిని నిర్మించినవారినే కాదు, పర్యవేక్షణ బాధ్యత వహించిన అధికారుల పనితీరును కూడా పరిశీలించాలి. ఒక ప్రమాదకర వాహనం పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తే, యజమానితో పాటు పర్యవేక్షణ వ్యవస్థ ఎలా పనిచేసిందో కూడా ప్రశ్నించాలి. తప్పు చేస్తే శిక్ష తప్పదనే నమ్మకం కలగాలి. చట్టాలు ఎంత కఠినంగా ఉన్నా అవి సంవత్సరాల తరబడి అమలుకాకపోతే ప్రయోజనం ఉండదు. న్యాయస్థానాల్లో కేసులు సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా ఉండడం అవినీతిపరులకు ఎక్కడలేని ధైర్యాన్నిస్తుంది. అందుకే, వేగవంతమైన, నిష్పక్షపాత విచారణ అవసరం. అదే సమయంలో నిజాయితీగా పనిచేసే అధికారులకు రాజకీయ లేదా అనవసర ఒత్తిళ్ల నుంచి రక్షణ ఉండాలి. ఇక్కడ, రాజకీయ వ్యవస్థ పాత్రను కూడా విస్మరించలేం. అక్రమ నిర్మాణాలు, అనధికార వ్యాపారాలు లేదా రవాణా ఉల్లంఘనలకు రాజకీయ రక్షణ లభిస్తే, చట్టాన్ని అమలు చేసే అధికారి బలహీనపడతాడు. ప్రజాప్రతినిధి ప్రజల ప్రతినిధి. చట్టాన్ని ఉల్లంఘించే వారి రక్షకుడు కాదు. ఇక సమాజం కూడా తన బాధ్యతను గుర్తించాలి. తన ఇంటి నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించి, పక్కింటి అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదు. లంచం ఇచ్చి పని త్వరగా చేయించుకోవడం కూడా అవినీతి వ్యవస్థకు బలం ఇస్తుంది. ఒక బస్సు ప్రమాదం జరిగిన తర్వాత లేదా ఒక భవనం కుప్పకూలిన తర్వాత హడావిడి చేయడం, ఆ తర్వాత తిరిగి గాఢ నిద్రలోకి జారుకోవడం ఈ వ్యవస్థలో ఆనవాయితీగా మారింది. అందుకే, ప్రతి ప్రమాదం తర్వాత అదే నాటకం పునరావృతమవుతున్నది. సంతాపాలు, సమావేశాలు, తనిఖీలు, బుల్డోజర్లు, హామీలు. కొద్దిరోజులకు అన్నీ మామూలవుతాయి. తరువాత మరో ప్రమాదం. మళ్లీ ఒక చిన్న అలజడి. ప్రమాదం తర్వాత ప్రభుత్వం ఏం చేసింది? అనేది కీలకం కాదు. ప్రమాదం జరగకముందే ప్రభుత్వం ఏం చేస్తున్నదో చెప్పాలి. అదే ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పగలిగిన రోజునే మన పరిపాలన ప్రతిచర్యాత్మక వ్యవస్థ నుంచి బాధ్యతాయుతమైన ప్రజా వ్యవస్థగా మారుతుంది. ప్రభుత్వానికి కీలక బాధ్యత ఉన్నప్పటికీ, అవినీతికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత సమాజం, వ్యక్తులపైన కూడా ఉంది. అధికారి తన బాధ్యతను నిర్వర్తించాలి. ప్రజాప్రతినిధి చట్టానికి కట్టుబడి ఉండాలి. వ్యాపారి భద్రతా ప్రమాణాలను ఖర్చుగా కాకుండా బాధ్యతగా చూడాలి. పౌరుడు లంచాన్ని ఒక సాధారణ ప్రక్రియగా భావించడం మానుకోవాలి. అప్పుడే సమస్యకు కొంతవరకైనా పరిష్కారం లభిస్తుంది. •



## న్యాయవ్యవస్థ సరిపడా ప్రజాస్వామ్యయుతంగా లేదు

న్యాయవాదులు, న్యాయమూర్తులు, ప్రభుత్వ సౌలభ్యం చుట్టూనే మన న్యాయ వ్యవస్థ మొత్తం తిరుగుతోంది. ఇది కక్షిదారుల కేంద్రంగా లేదు. నేటికీ, ఒక ఒక కక్షిదారుడు వృత్తిపరమైన న్యాయ సహాయం లేకుండా తన న్యాయపరమైన చిక్కుముడిని ఛేదించుకోవడం సాధ్యం కాదు. స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడిచినా న్యాయ పరిపాలనావ్యవస్థ ఉండాల్సినంత ప్రజాస్వామ్యయుతంగా, దానిని ఉపయోగించుకునేవారికి జవాబుదారీగా లేదు.

– డి.ఎస్.బోర్కర్ స్మారకోపన్యాసంలో ఒడిషా హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎస్.మురళీధర్



# యువత ఆశలు – ప్రభుత్వ వైఫల్యాలు!

దేశాభివృద్ధికి చలనచిత్రం వంటి అత్యంత కీలకమైన శక్తి మన యువత. ప్రతిష్టాత్మకమైన ఎర్రకోట బురుజుల పైనుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంలో 'వికసిత్ భారత్' సాధనలో యువత పాత్రను ఆకర్షణీయమైన పదజాలంతో కొనియాడారు. అయితే, ఆ శబ్దాల వెనుక దాగి ఉన్న చేదు నిజాలు, క్షేత్రస్థాయిలోని సామాజిక, ఆర్థిక సవాళ్లు మాత్రం తీవ్రమైన ఆందోళనను కలిగిస్తున్నాయి. విద్యా వ్యవస్థలోని వ్యవస్థాగత లోపాలు, పెరుగుతున్న నిరుద్యోగం, ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలలో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమాల వల్ల నేటి యువత తీవ్ర నిరాశానిస్పృహల్లో మునిగిపోయింది. ఈ క్లిష్టమైన సమయంలో, ప్రభుత్వం మూల సమస్యలను పరిష్కరించకుండా కేవలం ఉపరితల ప్రకటనలతో సత్యాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం తీవ్రమైన విమర్శలకు దారితీస్తోంది.

యువత నుంచి వ్యక్తమవుతున్న ఆగ్రహాన్ని, నిరసనలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కొన్ని సంస్కరణలను, హామీలను తెరపైకి తెచ్చింది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సౌకర్యం, కోటిమంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) లో శిక్షణ ఇవ్వడం అందులో ప్రధానమైనవిగా కనిపిస్తున్నాయి. కానీ, లోతుగా విశ్లేషిస్తే ఇవి అసలైన సమస్యను పక్కదారి పట్టించే చర్యలుగానే తోస్తున్నాయి. ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల అధిక రుసుముల భారాన్ని తగ్గించే నెపంతో ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ప్రతిపాదన తెచ్చినప్పటికీ, పరీక్షల నిర్వహణలో రోజురోజుకూ క్షీణిస్తున్న విశ్వసనీయతను ఇది పునరుద్ధరించజాలదు. పేపర్ లీకేజీలు, ముందస్తు కుంభకోణాలు, ఫలితాల ప్రకటనలో అంతులేని జాప్యం ఉన్నంత కాలం ఎన్ని ఉచిత కోచింగ్ కేంద్రాలు అందుబాటులోకి తెచ్చినా విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి భద్రతా ఉండదు.

అలాగే కృత్రిమ మేధలో కోటిమందికి శిక్షణ ఇవ్వడం సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడానికి మేలు చేస్తుందనడంలో సందేహం లేదు. కానీ, ఇప్పటికే విద్యాభ్యాసం పూర్తి చేసుకుని వీధుల్లో ఉన్న కోట్లాది మంది నిరుద్యోగులకు కొత్తగా ఉద్యోగావకాశాలు కల్పించకుండా కేవలం నైపుణ్యాలు పెంచుతామనడం సమస్యను కాలయాపన చేయడమే అవుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులు, ముఖ్యంగా దేశ మార్పును కాంక్షించే యువత లోపభూయిష్టమైన విధానాలను ప్రశ్నించడం ఒక సహజమైన, రాజ్యాంగబద్ధమైన హక్కు. తమ భవిష్యత్తు నాశనం అవుతోందని ఆవేదనతో గొంతు ఎత్తిన యువతపై 'దిమాగీ నక్సల్స్' అని వ్యాఖ్యానించడం లేదా వారి నిరసన వెనుక కుట్రలు ఉన్నాయని చిత్రీకరించడం భావప్రకటనా స్వేచ్ఛను అణచివేయడమే అవుతుంది. నిరసన తెలిపిన ప్రతి ఒక్కరినీ రాజ్యానికి వ్యతిరేకులుగా ముద్ర వేయడం వల్ల ప్రజాస్వామ్య పునాదులే బలహీనపడతాయి. విమర్శలను సానుకూలంగా స్వీకరించి, అవసరమైన సంస్కరణలు చేయాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న పాలకులపై ఉంది.

భారతదేశం 2026 నాటి వర్తమానంలో దేశ యువత అనుభవిస్తున్న నిరుద్యోగిత, మానసిక ఒత్తిడి, విద్యా వ్యవస్థలోని అవినీతికి తక్షణ పరిష్కారాలు చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరీక్షా వ్యవస్థల సమగ్ర ప్రక్షాళన, పారదర్శక నియామక ప్రక్రియలు, ఖాళీగా ఉన్న లక్షలాది ప్రభుత్వ పోస్టుల తక్షణ భర్తీ, విద్యా రంగానికి సరైన బడ్జెట్ కేటాయింపులు మాత్రమే ఈ సమస్యలకు అసలైన, శాశ్వత పరిష్కారాలు కాగలవు.

యువతను కేవలం ఓటు బ్యాంకుగా లేదా ఉచిత పథకాల లబ్ధిదారులుగా చూడటం వారి అపరిమిత సామర్థ్యాన్ని తక్కువ చేసి చూపడమే. యువశక్తి ఏ దేశ పురోగతికైనా అత్యంత బలమైన వెన్నుముక వంటిది. వారి న్యాయమైన ప్రశ్నలకు సరైన జవాబులు చెప్పకుండా, వారి నిరసనలను భయభ్రాంతులకు గురిచేసి అణచివేయాలని చూస్తే, ఆ అసంతృప్తి భవిష్యత్తులో తీవ్రమైన సామాజిక ఉద్రిక్తతలకు దారితీస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పగటి కలల నుంచి బయటకు వచ్చి, యువతలో సడలిన విశ్వాసాన్ని మళ్లీ పునరుద్ధరించేలా ఆచరణాత్మకమైన, పారదర్శకమైన చర్యలు చేపట్టి తమ బాధ్యతను నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

వెంకగారి భూమయ్య, 9848559863

# రక్తాక్షరాల్లో రాసిన తెలంగాణ గాథ...వీర బైరాన్‌పల్లి



మామిండ్ల రమేష్ రాజా
7893230218

తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో కొన్ని గ్రామాల పేర్లు కేవలం భౌగోళిక గుర్తులుగా మిగలలేదు. అవి ఒక తరం ఆత్మగౌరవానికి, ప్రజా ప్రతిఘటనకు, త్యాగానికి ప్రతీకలయ్యాయి. ఆనాటి జనగాం తాలుకాలోని బైరాన్‌పల్లి అలాంటి పేరు గలది. దొరల పెత్తనం, వెట్టిచాకిరీ, భూస్వామ్య దోపిడీ, రజాకార్ల హింసకు వ్యతిరేకంగా పల్లె ప్రజలు సంఘటితమై తమ ఊరిని తామే రక్షించుకున్న గ్రామం అది. 1948 ఆగస్టు 27న అదే బైరాన్‌పల్లి భారీ సాయుధ దాడికి గురై సామూహిక హత్యాకాండకు సాక్ష్యమైంది. కానీ బైరాన్‌పల్లి చరిత్రను కేవలం చనిపోయిన వారి సంఖ్యతో కొలిస్తే ఆ పల్లె అసలు చరిత్రను మనమే చిన్నదిగా చేసినట్టవుతుంది. బైరాన్‌పల్లి ముందు ఒక ప్రతిఘటన. ఆ తర్వాత నరమేధం. ముందు ప్రజల ఐక్యత. ఆ తర్వాత అధికార హింస. ముందు స్వేచ్ఛా ఆకాంక్ష. ఆ తర్వాత దానిని తుపాకీతో అణచివేయాలన్న ప్రయత్నం.

1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుంచి స్వాతంత్ర్యం పొందింది. కానీ హైదరాబాద్ సంస్థానంలో ఆ స్వాతంత్ర్యపు వెలుగు వెంటనే పడలేదు. నిజాం భారత యూనియన్‌లో విలీనానికి నిరాకరించి తన సంస్థానాన్ని స్వతంత్రంగా కొనసాగించాలని పట్టుబట్టాడు. గ్రామీణ తెలంగాణలో దొరల పెత్తనం, వెట్టిచాకిరీ, అక్రమ వసూళ్లు, భూస్వామ్య దోపిడీ కొనసాగాయి. రజాకార్ల సాయుధ హింస వాటికి మరింత బలం చేకూర్చింది. దేశం స్వతంత్రమైందన్న వార్త పల్లెలకు చేరింది. కానీ పేద రైతు జీవితంలో స్వేచ్ఛ కనిపించలేదు. భూమిని దున్నేవాడికి భూమిపై హక్కు లేదు. కష్టపడేవాడికి తన కష్టానికి ఫలితంపై హక్కు లేదు. దొర మాటే చట్టం. వెట్టి చేయకపోతే శిక్ష. పన్నులు చెల్లించకపోతే దౌర్జన్యం. రజాకారు తుపాకీతో ఇంట్లోకి వస్తే ఎదిరించే హక్కు లేదు. అక్కడే ప్రజల మనసులో ఒక ప్రశ్న పుట్టింది. దేశం స్వతంత్రమైతే గ్రామం ఎందుకు బానిసగా ఉండాలి? భూమిని దున్నేవాడికి భూమి దక్కకపోతే స్వాతంత్ర్యానికి అర్థమేమిటి? చెమటోడ్చిన రైతు పంటను దొర దోచుకుపోతే స్వేచ్ఛ ఎక్కడుంది? తన ఇంట్లోనే మనిషి భయంతో బతకాల్సి వస్తే ఆ స్వాతంత్ర్యం ఎవరి కోసం?

ఈ ప్రశ్నలు వ్యక్తిగత అసంతృప్తులుగా మిగలలేదు. అవి సామూహిక చైతన్యంగా మారాయి. ఆంధ్ర మహాసభ ద్వారా గ్రామాల్లోకి చేరిన రాజకీయ అవగాహన, రైతాంగ సంఘటనలు, కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావం ప్రజల ఆలోచనలను మార్చాయి. తమ బాధ వ్యక్తిగతం కాదని, దోపిడీ ఒక వ్యవస్థ అని ప్రజలు అర్థం చేసుకోవడం ప్రారంభించారు. దొర ఎదుట ఒంటరిగా నిలబడటం కాదు, ప్రజలుగా సంఘటితమై నిలబడటమే మార్గమని తెలుసుకున్నారు. భూమి, బతుకు, గౌరవం కోసం జరిగిన పోరాటం క్రమంగా గ్రామ రక్షణ పోరాటంగా కూడా మారింది.

బైరాన్‌పల్లి ఈ చైతన్యానికి ఒక ముఖ్యమైన కేంద్రంగా ఎదిగింది. రజాకార్ల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామస్థులు తమ రక్షణ కోసం గ్రామ రక్షక దళాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామం చుట్టూ రక్షణ గోడ నిర్మించారు. గ్రామంలోని ఎత్తయిన బురుజును రక్షణ కేంద్రంగా మార్చుకున్నారు. అక్కడ నిరంతరం కాపలా ఉండేది. ప్రమాదం కనిపిస్తే నగారా మోగేది. ఆ నగారా కేవలం హెచ్చరిక కాదు. అది ఒక పల్లె నుంచి మరో పల్లెకు వెళ్లే ప్రజా పిలుపు. బైరాన్‌పల్లి నగారా మోగితే చుట్టుపక్కల వల్లంపట్ల, కూటిగల్, బెక్కల్, కొండాపూర్, లింగాపూర్, దూళ్మిట్ట తదితర గ్రామాల నుంచి ప్రజలు కదిలేవారు. ఒక గ్రామంపై దాడి జరిగితే అది ఆ గ్రామం సమస్య కాదనే భావన అక్కడ బలపడింది. దోపిడీదారులు ప్రజలను కులం, మతం, ఊరు, వర్గం పేర్లతో విడదీయాలని చూస్తే ప్రజలు తమ అనుభవాల నుంచి ఐక్యతను నిర్మించుకున్నారు. ఒకరి బాధను మరొకరు తమ బాధగా స్వీకరించారు. ఒక గ్రామం మంటల్లో ఉంటే పక్క గ్రామం చూస్తూ ఊరుకోలేదు.

లింగాపూర్‌పై జరిగిన రజాకార్ల దాడి దీనికి స్పష్టమైన ఉదాహరణ. ఇళ్లను తగులబెట్టి, వస్తువులను దోచుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన రజాకార్ల దాడి వార్త బైరాన్‌పల్లికి చేరింది. తమ గ్రామం కాదని ప్రజలు వెనక్కి తగ్గలేదు. బైరాన్‌పల్లి నుంచి సుమారు ముప్పై మంది, దూళ్మిట్ట నుంచి మరో ముప్పై మంది వరకు కదిలారు. కర్రలు, గొడ్డళ్లు, కొడవళ్లు చేతుల్లోకి వచ్చాయి. రజాకార్లను ఎదుర్కొన్నారు. దోచుకున్న సామాగ్రిని వదిలేసి వారు వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. ఈ సంఘటన బైరాన్‌పల్లి రక్షక దళం పట్ల రజాకార్లలో మరింత ఆగ్రహాన్ని పెంచింది.

బైరాన్‌పల్లిపై రజాకార్లు పలుమార్లు దాడి చేయడానికి ప్రయత్నించారు. కొన్ని స్థానిక వృత్తాంతాలు మూడు, నాలుగు దాడులను ప్రస్తావిస్తాయి. ప్రతి ప్రయత్నాన్నీ గ్రామ రక్షక దళం ప్రతిఘటించింది. రజాకార్లకు బైరాన్‌పల్లి సాధారణ పల్లె కాదని స్పష్టమైంది. స్థానిక రజాకార్ల దాడులు విఫలమవుతున్న కొద్దీ ప్రతీకారం పెరిగింది. చివరకు గ్రామాన్ని భారీ సైనిక బలంతో ముంచెత్తాలన్న నిర్ణయానికి దారితీసింది.

ఈ సందర్భంలో ఖాసిం రజ్వీ పాత్రను విస్మరించలేం. మజ్లిస్‌ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నాయకత్వంలో రజాకార్లను ఒక సాయుధ రాజకీయ శక్తిగా విస్తరింపజేసిన ప్రధాన నాయకుడు ఖాసిం రజ్వీ.



హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కాకూడదన్న కఠిన రాజకీయాన్ని అతడు సమర్థించాడు. నిజాం పాలనకు మద్దతుగా రజాకార్లను సంఘటితం చేసి, ప్రజల విలీన ఆకాంక్షను అణచివేయడానికి సాయుధ శక్తిని వినియోగించే రాజకీయానికి నాయకత్వం వహించాడు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రతిఘటన పెరుగుతున్న కొద్దీ రజాకార్ల హింస కూడా తీవ్రతరమైంది.

ఆగస్టు 26 అర్ధరాత్రి దాటిన తర్వాత సైనిక కదలికలు ప్రారంభమయ్యాయి. జనగామ వైపు నుంచి వచ్చిన బలగాలు ముత్యాల మీదుగా బైరాన్‌పల్లి వైపు కదిలి తెల్లవారుజామున గ్రామాన్ని చుట్టుముట్టాయి. దాడికి వచ్చిన బలగాల సంఖ్య విషయంలో ఆధారాలు ఏకాభిప్రాయంగా లేవు. ప్రభుత్వ డిజిటల్ జిల్లా రిపాజిటరీ సుమారు 500 మంది రజాకార్లు ఆధునిక ఆయుధాలతో ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో దాడి చేసినట్లు నమోదు చేస్తోంది. కొన్ని పత్రికా, స్థానిక వృత్తాంతాలు 1200 మంది వరకు బలగం ఉన్నట్లు పేర్కొంటాయి. సంఖ్యలో ఈ వ్యత్యాసం ఉన్నప్పటికీ దాడి భారీ సాయుధ బలగంతో జరిగిందన్న విషయంలో సందేహం లేదు. ఫిరంగులు, మెషిన్‌గన్లు, స్టెన్‌గన్లు, రైఫిళ్లు, ఇతర ఆధునిక ఆయుధాలు దాడిలో ఉపయోగించబడ్డాయి.

వేకువ ఇంకా పూర్తిగా విరియలేదు. బైరాన్‌పల్లి నిద్రలో ఉంది. గ్రామానికి కొంతదూరంలో సాయుధ బలగాలు స్థానాలు ఆక్రమించాయి. ప్రమాదాన్ని గుర్తించిన రక్షక దళం నగారా మోగించింది. ఆ శబ్దం గ్రామాన్ని ఒక్కసారిగా మేల్కొలిపింది. ఆయుధాలు అందుకున్నారు. బురుజుపైకి చేరుకున్నారు. గ్రామ రక్షణకు సిద్ధమయ్యారు.

ఒకవైపు దేశీయ తుపాకులు, పరిమిత మందుగుండు సామాగ్రి, కర్రలు, కొడవళ్లు, తమ ఊరిని కాపాడుకోవాలన్న సంకల్పంతో నిలిచిన రైతులు, కూలీలు, యువకులు. మరోవైపు ఫిరంగులు, మెషిన్ గన్లు, స్టెన్‌గన్లు, రైఫిళ్లతో కూడిన సాయుధ బలగం. ఈ ఆయుధ అసమానతే బైరాన్‌పల్లి విషాదానికి ప్రధాన నేపథ్యం.

మరణాల సంఖ్య విషయంలో చరిత్ర ఆధారాల్లో ఇప్పటికీ భేదాలున్నాయి. భారత ప్రభుత్వ డిజిటల్ జిల్లా రిపాజిటరీ 99 మంది హతమైనట్లు నమోదు చేసింది. పలు తెలుగు పత్రికా వృత్తాంతాలు 96 మందిని ప్రధాన సంఖ్యగా పేర్కొంటాయి. మరికొన్ని వృత్తాంతాల్లో 118, 119, 200 వరకు సంఖ్యలు కనిపిస్తాయి. స్థానిక మౌఖిక వృత్తాంతాల్లో ఇంకా ఎక్కువ సంఖ్యలు వినిపిస్తాయి. ఈ భేదాలను దృష్టిలో ఉంచుకుని పరిశోధనలో ఒక సంఖ్యను మాత్రమే తుది సత్యంగా ప్రకటించడం కంటే ఆధారాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని నమోదు చేయడం అవసరం.

కానీ ఈ సంఖ్యా భేదం నరమేధం తీవ్రతను ఏమాత్రం తగ్గించదు. 96 అయినా, 99 అయినా, 118 అయినా, అంతకంటే ఎక్కువైనా ప్రతి సంఖ్య వెనుక ఒక మనిషి ఉన్నాడు. ఒక కుటుంబం ఉంది. ఒక తల్లి ఉంది. ఒక భార్య ఉంది. ఒక బిడ్డ ఉంది. ఒక పొలం ఉంది. ఒక బతుకు ఉంది. అందుకే బైరాన్‌పల్లి చరిత్రను సంఖ్యలతో మాత్రమే కొలవలేం.

హింస బైరాన్‌పల్లితో ఆగిపోలేదు. సమీపంలోని కూటిగల్ గ్రామంపైనా దాడి జరిగి ప్రజలు హతమైనట్లు ప్రభుత్వ రికార్డులు పేర్కొంటున్నాయి. స్థానిక వృత్తాంతా లు అక్కడి మరణాల సంఖ్యను మరింత ఎక్కువగా చెబుతున్నాయి. బైరాన్‌పల్లి వంటి గ్రామం ప్రతిఘటిస్తే దాని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు భయం కలిగించాలన్న ఉద్దేశం ఈ హింసలో స్పష్టంగా కనిపిస్తుంది.

బైరాన్‌పల్లిని కేవలం 'నరమేధం'గా గుర్తుంచుకోవ డం సరిపోదు. ఎందుకు ఆ గ్రామం లక్ష్యమైందో అర్థం చేసుకోవాలి.అది రజాకార్లను ఎదిరించింది. తనను తాను రక్షించుకోవడానికి రక్షక దళాన్ని నిర్మించుకుంది. పక్క గ్రామాలతో ఐక్యత పెంచుకుంది. ప్రజలు తమ బలాన్ని తామే గుర్తించారు. అందుకే బైరాన్‌పల్లి మీద జరిగిన దాడి కేవలం ప్రతీకార చర్య కాదు. అది ప్రజా ప్రతిఘటనను అణచివేయడానికి జరిగిన రాజకీయ హింస.

ఈ అర్థంలోనే బైరాన్‌పల్లిని తెలంగాణ జలియన్ వాలాబాగ్ ను తలపించే ఘటనగా పిలిచారు. ఈ పోలికను చారిత్రక సమానత్వంగా చూడాల్సిన అవసరం లేదు. జలియన్‌వాలాబాగ్ బ్రిటిష్ వలస పాలనలో జరిగింది. బైరాన్‌పల్లి హైదరాబాద్ సంస్థానంలోని నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల సైనిక హింస నేపథ్యంలో జరిగింది. రెండు సందర్భాలు వేరు. కానీ ప్రజల స్వేచ్ఛా ఆకాంక్షకు తుపాకీతో సమాధానం చెప్పిన అధికార హింస అనే విషయంలో రెండూ రక్తసాక్ష్యాలుగా నిలిచాయి.

1948 సెప్టెంబర్‌లో నిజాం పాలన ముగిసింది. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయింది. రజాకార్ల రాజకీయ ఆధిపత్యం కూలిపోయింది. తరాలు మారాయి. బైరాన్‌పల్లి కూడా మారింది. కానీ ఆ గ్రామం లేవనెత్తిన ప్రశ్నలు మాత్రం చరిత్రలో మిగిలిపోయాయి. స్వేచ్ఛ అంటే ఏమిటి? ప్రజాస్వామ్యం ఎవరి కోసం? భూమిని దున్నేవాడికి భూమిపై హక్కు ఎప్పుడు? ప్రజల గౌరవాన్ని తుపాకీతో అణచివేయగలమా?

చరిత్రను గుర్తుంచుకోవడం అంటే గతాన్ని పూజించడం కాదు. గత పోరాటాల నుంచి వర్తమానానికి దారి వెతకడం. బైరాన్‌పల్లి మన గతం మాత్రమే కాదు. మన వర్తమానాన్ని ప్రశ్నించే చరిత్ర.

వీర బైరాన్‌పల్లి తెలంగాణ ప్రజా పోరాట చరిత్రలో చెరిగిపోని రక్తాక్షరం.

# తెగడ్తల నుంచి పొగడ్తల దాకా ఎందుకు?

దేశ రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో జంతర్ మంతర్‌లో ప్రారంభమైన జన్ జి యువత ఉద్యమాన్ని దేశద్రోహుల ఉద్యమమని, విదేశీ శక్తుల కుట్ర అని, మురికి జనరేషన్ అంటూ అవహేళన చేసి, తిట్టిపోసిన వారి స్వరాల్లో ఇప్పుడు మార్పు స్పష్టంగా కనిపిస్తున్నది. జెన్ జికి బాధ్యత లేదని, వారి నిరసనలను తక్కువ చేసినవారు, సామాజిక మాధ్యమాల మత్తులో జోగుతున్న తరంగా చిత్రీకరించినవారు ఇప్పుడు గత్యంతరం లేక జెన్ జీ తరమే దేశ భవిష్యత్తని కీర్తిస్తున్నారు. ఆదిలో అసహనం వ్యక్తం చేసిన ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్, ప్రధాని నరేంద్ర మోదీ సహా కొందరు నేతలు మొదలు, అభ్యంతరకరమైన తీవ్ర వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి, సినీ నటి కంగనా రనౌత్ స్వరాల్లో మార్పు వచ్చింది.

జన్ జి యువత ఉద్యమం ప్రారంభమైనప్పుడు ఆందోళనల్లో పాల్గొంటున్న యువతపై ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ ఆ ఉద్యమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ ఘాటుగా మాట్లాడారు. ఇప్పటి యువత ప్రశ్నిస్తున్నదని, దేవుళ్లకు కోతి, ఏనుగు ముఖాలు ఎందుకు ఉన్నాయని ఈ తరం పిల్లలు అడుగుతున్నారని, యువత ప్రతిదానికి లాజిక్‌లు వెతుకుతున్నారని పేర్కొన్నారు. తాము యువకులుగా ఉన్నప్పుడు ఆ పని చేయలేదని అంటూ, ప్రశ్నించే తత్వానికి వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. యువకులుగా నాడు తమకు ఉన్న విధేయత ఈనాటి జన్ జికి లేదని పేర్కొన్నారు.

యువత ఆవేశంతో కాకుండా బాధ్యతతో వ్యవహరించాలని, నిరసనల వెనుక రాజకీయ ప్రేరేపణలు ఉన్నాయన్న భావనను వ్యక్తం చేశారు. ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రభావం చూపడంతో ఇప్పుడు ఆయన మాటల్లోనూ తేడా వచ్చింది. జంతర్ మంతర్ ఉద్యమం పూర్తయ్యా క ఆయన స్వరం కూడా మారింది. యువత ఉద్యమాన్ని అణచివేయడం, నిర్లక్ష్యం చేయడం కంటే, యువతలోని అసంతృప్తికి కారణాలను గుర్తించాలనే పల్లవి ఎత్తుకున్నారు. వారు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉందని అంటున్నారు. ఆ ఉద్యమ తరుణంలో యువత తీరును తప్పుబట్టిన ఆయనే ఇప్పుడు జన్ జి దేశ భవిష్యత్తుకు కీలక శక్తిగా, వారి ఆకాంక్షలను గౌరవించాల్సిన అవసరం ఉందని వారితో మీటింగులు పెట్టి మరీ పేర్కొంటున్నారు. దీన్ని ఆయనలో వ్యక్తిగతంగా ఏర్పడ్డ అభిప్రాయ మార్పుగా చూడలేం. ప్రజా ఉద్యమం బలపడినప్పుడు, దాని ప్రభావాన్ని అన్ని వ్యవస్థలు గుర్తించక తప్పదనే వాస్తవానికి ఇది నిదర్శనం.

ప్రధాని మోదీ తొలుత యువత ఆందోళనను, అసంతృప్తిని సోషల్ మీడియా ప్రభావంగానే భావించినట్టు కనిపించింది. ఇది తాత్కాలిక ఆవేశంగాను, ఒకటి రెండు రోజుల్లో అదే సమసిపోతుందని ఆయన భావించి ఉండవచ్చు. ఆ ఉద్యమం ఉధృతమై దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన తర్వాత ఆయన ఆలోచనలో, మాటల్లో మార్పు వచ్చింది. ముందు ప్రశ్నించే యువతను నిర్లక్ష్యం చేసిన ఆయన ఇప్పుడు మన యువత భవిష్యత్తే అత్యంత ముఖ్యమైనదని, జన్ జి ఒక మంచి మార్పుకు శక్తిగా మారుతోందని ప్రశంసించే స్థాయికి చేరారు. ఆదిలో జన్ జీనే కొత్త సమస్య అన్నట్టుగా వ్యవహరించిన వారి నోట ఇప్పుడు జన్ జి నే దేశ భవిష్యత్తు అనే దాకా మారవలసి వచ్చింది.

జన్ జి ఉద్యమ ప్రారంభంలో అధికార పార్టీకి చెందిన వివాదాస్పద ఎంపికంగనా రనౌత్ జన్ జిని ఉద్దేశించి మురికి ('గట్టర్') అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని లేపా యి. ఆ వ్యాఖ్య తీవ్ర విమర్శలకు దారి తీసింది. సమస్యలపై యువతలో వ్యక్తమవుతున్న ఆగ్రహాన్ని, అసంతృప్తిని అర్థం చేసుకునే ప్రయత్నం చేయకుండా, ఉద్యమకారులను అవమానించేలా మాట్లాడటం ద్వారా ఆమె తన అసహనాన్ని బయటపెట్టుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును తక్కువ చేస్తూ సమస్యను పక్కదారి పట్టించాలని చూశారు. ఉద్యమం ఆగలేదు. విమర్శలు, అవమానాలు, రాజకీయ ఆరోపణలను దాటి జన్ జి ఉద్యమం మరింత విస్తరించింది. విద్యాశాఖ మంత్రి రాజీనామా రూపంలో ఒక విజయాన్ని నమోదు చేసింది. దీంతో జన్ జిని 'గట్టర్' అన్న నోటితోనే ఇప్పుడు పొగడాల్సి వచ్చింది.

ఇప్పుడు తిరుగుబాటు తత్వాన్ని ప్రదర్శిస్తున్న జనరేషన్ జి తరం నూతన సామాజిక, ఆర్థిక, రాజకీయ వాస్తవాల మధ్య పెరిగిన తరం. ఇప్పుడు వారు తెరపైకి తెస్తున్న సమస్యలేవీ వారి వ్యక్తిగతమైనవి కావు. సమాజం సామూహికంగా ఎదుర్కొంటున్నవి. పేపర్ లీకేజీ అనేది ఆ పరీక్ష రాసిన కొందరి సమస్యగానో, ఆ సమస్య వలన ఆత్మహత్యకు పాల్పడిన వారి సమస్యగానో భావించలేదు. ఒక విద్యార్థికి జరిగిన అన్యాయం వేలమంది విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యగానే చూసింది. ఒక పరీక్షలో జరిగిన అవకతవక లక్షలాది మంది విద్యార్థుల ఆగ్రహానికి ప్రతీకగా మారింది.

ఎంతో కాలంగా జన్ జి తరంలో గూడు కట్టుకున్న ఆవేదనకు కారణమైన పాలకుల వైఫల్యాలపై సామాజిక మాధ్యమాల ద్వారా నిలదీసి, ఎంతకూ చలించకపోవడంతో ఇక రోడ్ల మీదే అమీ తుమీ తేల్చుకోవాలని, ప్రశ్నను ఆయుధంగా ప్రతిఘటించి, అధికారానికి సవాల్ విసిరి ప్రభుత్వం మెడలు వంచింది. ఇదే రీతిన భవిష్యత్‌లోనూ మరిన్ని సామాజిక సంస్కరణ పోరాటాలు తప్పవనే సంకేతాలు ఇచ్చింది. జనం మధ్యకే వచ్చి సమస్యను వింటూ మళ్లీ ప్రశ్నలు సంధించడానికి సిద్ధమైంది. ఇందుకోసం ఒక ప్రణాళిక వేసుకుని వస్తుండడంతో అధికార పక్షంతో పాటు వారి మద్దతుదారుల్లో అసలైన భయం మొదలైంది. ఈ తరుణంలోనే నిన్నటి దాకా తిట్టిపోసిన వారు జెన్ జి యువతను నేడు పొగడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామం అమాంతంగా జన్ జి తరంపై ఏర్పడ్డ ప్రేమ కాదు. తాము చెప్పింది విని, కులం, మతం మత్తులో నిద్రిస్తున్నదని భావించిన జన్ జి రానున్న రోజుల్లో బలమైన రాజకీయ శక్తిగా ఎదగనున్నదనే భయం, ఇది మరింత విస్తృతమైతే తమ అధికార పీఠం కూసాలు కదులుతాయనే ఆందోళనతో పాలక పక్షపు దిద్దుబాటు చర్యే ఈనాటి పొగడ్తల పర్వం.

డాక్టర్ సి.ఎన్.క్షేత్రపాల్ రెడ్డి,
9059837847

# పెట్టుబడులు ఆకర్షించేలా 'ఇన్వెస్ట్ తెలంగాణ'

### నిపుణులతో కమిటీల ఏర్పాటు
### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణలో భారీగా పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2026'లో భాగంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' సమ్మిట్ ఏర్పాట్లను వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సమ్మిట్ నిర్వహణ కోసం ప్రజాభవన్‌లో తక్షణమే ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, ప్రముఖ అతిథులకు ఆహ్వాన పత్రాలను ఎలాంటి జాప్యం లేకుండా పంపించే ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. మహాత్మా పూలే ప్రజాభవన్‌లో బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించిన వివిధ అంశాలపై సమావేశంలో సమీక్షించారు. ప్రత్యేక వార్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలను ఒక సీనియర్ అధికారి ఆధ్వర్యంలో చేపట్టేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. సమ్మిట్ కోసం ఏర్పాటు చేసే వివిధ కమిటీల్లో అవసరమైన రంగాలకు చెందిన నిపుణులు, కీలక అధికారులను భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. గతంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా కుదిరిన అవగాహన ఒప్పందాల అమలు, ప్రస్తుత పురోగతిపై సమగ్ర విశ్లేషణ చేసేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులను పెద్దఎత్తున ఆకర్షించేలా విస్తృతంగా రోడ్‌షోలు నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని సూచించారు. సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా ప్రతి కమిటీకి అప్పగించిన బాధ్యతలను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సమ్మిట్ పనుల పురోగతిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రోజుకు కనీసం గంట సమయం కేటాయించి రోజువారీ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. పెట్టుబడులను ఆకర్షించేలా సమన్వయంతో పనిచేసి 'ఇన్వెస్ట్ తెలంగాణ' సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

#### బొగ్గు నుంచి కీలక ఖనిజాల దిశగా సింగరేణి

తెలంగాణకు గుండెకాయలాంటి ప్రభుత్వరంగ సంస్థ సింగరేణిని లాభదాయక సంస్థగా నిలబెట్టి భవిష్యత్ తరాలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా కీలక, వ్యూహాత్మక ఖనిజాల అన్వేషణ, మైనింగ్‌లోకి సింగరేణిని విస్తరించాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ మినరల్స్‌తో పాటు బొగ్గు గనులకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే అన్ని వేలం ప్రక్రియల్లో సింగరేణి చురుగ్గా పాల్గొనాలని సూచించారు. బుధవారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో సింగరేణి అధికారులతో భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి సిఎండి డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి, డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుమలరావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సంస్థ భవిష్యత్ విస్తరణ, బొగ్గు ఉత్పత్తి, కొత్త మైనింగ్ అవకాశాలు, కీలక ఖనిజాల అన్వేషణ తదితర అంశాలపై సమీక్షించారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ అవసరాలు పెరిగిన నేపథ్యంలో డిమాండ్‌కు అనుగుణంగా సింగరేణి బొగ్గు ఉత్పత్తిని పెంచాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన భద్రతలో సింగరేణి మరింత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు సంస్థను ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. సింగరేణి కేవలం బొగ్గు మైనింగ్‌కే పరిమితం కాకుండా అన్ని రకాల మైనింగ్ రంగాల్లోకి ప్రవేశించాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క అన్నారు. రానున్న కాలంలో వెనేడియం, టైటానియం వంటి కీలక ఖనిజాల బ్లాక్‌లు వేలానికి వచ్చే అవకాశం ఉన్నందున వాటిని దక్కించుకునేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు.

ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కాపర్, గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాల మైనింగ్ వైపు సింగరేణిని ప్రోత్సహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఆయా రంగాల్లో పెట్టుబడులు, మైనింగ్ అవకాశాలను అధ్యయనం చేసేందుకు దక్షిణాఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ వంటి దేశాల కోసం అంతర్జాతీయ కన్సల్టెంట్లను నియమించినట్లు వెల్లడించారు. కీలక ఖనిజాల రంగంలోకి సింగరేణి ప్రవేశించడం ద్వారా సంస్థ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు రాష్ట్రానికి కొత్త ఆదాయ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచ ఆర్థిక, పారిశ్రామిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాత్మక ప్రణాళికతో సింగరేణిని విస్తరించి, లాభదాయక సంస్థగా మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.

## పూర్తి పారదర్శకంగా...
# ఇందిరమ్మ టవర్స్ లాటరీ

● ఆగస్టు 28 నుంచి 31 వరకు నిర్వహణ ● యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం: హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి.గౌతం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ పథకం కింద హైదరాబాద్ పరిధిలో నిర్మించనున్న ఇళ్ల కేటాయింపునకు సంబంధించిన లాటరీ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు 16 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన లాటరీని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. లాటరీ ప్రక్రియను యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నామని, ఎలాంటి అనుమానాలు, అపోహలకు తావులేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. స్థలాభావం, భద్రతా కారణాల దృష్ట్యా లాటరీ కేంద్రాల్లోకి దరఖాస్తుదారులందరినీ అనుమతించడం సాధ్యం కాదని గౌతం తెలిపారు. అయితే లాటరీ జరుగుతున్న తీరును ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసే స్క్రీన్లపై ప్రజలు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. లాటరీ ప్రత్యక్ష ప్రసారాన్ని tghb.telangana.gov.in వెబ్‌సైట్‌తో పాటు హౌసింగ్ డిపార్ట్‌మెంట్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వీక్షించవచ్చని వివరించారు. లాటరీ ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపుపై వచ్చే వదంతులు, అపోహలను నమ్మవద్దని దరఖాస్తుదారులకు సూచించారు.



**28న మొదటి రోజు :** ఈ నెల 28న కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన లాటరీని గాజులరామారం గండిమైసమ్మ ఫంక్షన్ హాల్‌లో, సికింద్రాబాద్ కంటోన్మెంట్ లాటరీని బోయినపల్లిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి సంబంధించిన లాటరీని మైలార్‌దేవ్‌పల్లిలోని లక్ష్మీగూడ పొదుపు సంఘం హాల్‌లో, నాంపల్లి నియోజకవర్గ లాటరీని రెడ్‌హిల్స్‌లోని వెట్స్ గార్డెన్‌లో నిర్వహించనున్నారు.

**29న రెండవ రోజు :** ఈనెల 29న ఖైరతాబాద్ నియోజకవర్గ లాటరీని ఎమ్మెల్యే కాలనీలోని కుమ్రంభీం ఆదివాసీ భవన్, సేవాలాల్ బంజారా భవన్‌లో, కూకట్‌పల్లి నియోజకవర్గ లాటరీని కెపిహెచ్‌బి కమ్యూనిటీ హాల్‌లో, అంబర్‌పేట నియోజకవర్గ లాటరీని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో, బహదూర్‌పుర నియోజకవర్గ లాటరీని ఎస్‌డిఆర్ పెర్ల్ ప్యాలెస్‌లో నిర్వహించనున్నారు.

**30న మూడవ రోజు :** ఈ నెల 30న శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గం ప్రాజెక్టు లాటరీని గచ్చిబౌలిలోని నిర్మిత కేంద్ర ప్రాంగణంలో, మలక్‌పేట నియోజకవర్గ లాటరీని చంపాపేటలోని సాదియా ఫంక్షన్ హాల్‌లో, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ లాటరీని బండ్లగూడలోని రాజీవ్ స్వగృహ కమ్యూనిటీ హాల్‌లో, మేడ్చల్ నియోజకవర్గ లాటరీని పోచారం స్వగృహ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్నారు.

**31న 4వ రోజు :** ఈనెల 31న మల్కాజిగిరి కౌకూర్ ప్రాజెక్టు లాటరీని ఆల్వాల్‌లోని వీబీఆర్ గార్డెన్స్‌లో, సనత్‌నగర్ పాటిగడ్డ లాటరీని హెవెన్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో, మహేశ్వరం జల్‌పల్లి ప్రాజెక్టు లాటరీని బడంగ్‌పేట ప్రజాభవన్‌లో, కార్వాన్ కుల్సుంపుర ప్రాజెక్టు లాటరీని నిర్ణయించిన కేంద్రంలో నిర్వహించనున్నట్లు హౌసింగ్ బోర్డు అధికారులు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా ప్రజాభవన్

భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి: విహెచ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గత ప్రభుత్వం ప్రగతి భవన్ నిర్మించి ప్రజలు తమ సమస్యలను చెప్పుకునే అవకాశం లేకుండా చేసిందని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి ప్రజా సమస్యల పరిష్కార కేంద్రంగా తీర్చిదిద్దిందని ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు అన్నారు. గాంధీ భవన్‌లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తన దృష్టికి ప్రధానంగా భూ సమస్యలే ఎక్కువగా వచ్చాయని చెప్పారు. గతంలో పటేల్‌పట్వారి వ్యవస్థ ఉన్న సమయంలో భూ సమస్యలు తక్కువగా ఉండేవని హనుమంతరావు పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థతో పాటు అనేక కొత్త సమస్యలు తలెత్తాయని ఆరోపించారు. ఇందిరాగాంధీ హయాంలో పేదలకు పంపిణీ చేసిన భూములను సైతం కొందరు భూస్వాములు తిరిగి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనూ పలు తప్పిదాలు జరుగుతున్నాయని, వీటిపై రెవెన్యూ శాఖ మంత్రి పటిష్ట చర్యలు తీసుకోవాలని హనుమంతరావు కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

## పేదల ఇళ్లకు కేంద్రం నిధులు ఇవ్వకపోయినా వెనక్కి తగ్గం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా తెలంగాణ ప్రజా ప్రభుత్వం వెనక్కి తగ్గేది లేదని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేంద్రం నుంచి సహాయం అందుతుందనే ఆశతో ఏడాది కాలంగా ఎదురుచూడడమే కాకుండా పలు మార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్రం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత 20142023 వరకు ఈ 10ఏళ్ల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదల ఇళ్ల నిర్మాణం జరగలేదని, ప్రజల నుంచి భారీగా ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని తెలంగాణకు ఇళ్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారని, ఇటీవల ఎంపీలతో కలిసి తాను కూడా స్వయంగా కేంద్ర మంత్రిని కలవడం జరిగిందన్నారు. అయినప్పటికీ స్పందన రాకపోవడంతో, కేంద్రం నిధుల కోసం పేద ప్రజలను ఇంకా ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతో చివరి బిల్లుల చెల్లింపు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుందని ఆయన వివరించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నప్పటికీ, మార్చి 31వ తేదీ నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న 15,475 మంది లబ్ధిదారుల కోసం రూ.185 కోట్లను విడుదల చేశామని చెప్పారు. ఈ ఆఖరి బిల్లుల మొత్తం గురువారం నాటికి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అవుతుందని, మిగిలిన వారికి కూడా విడతల వారీగా చెల్లింపులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన సంకల్పమని ఆయన పునరుద్ఘాటించారు.

## ముంబయి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

### 15 రోజుల్లో ముంబయిలో సమావేశం నిర్వహిస్తామని హామీ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ముంబయి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తామని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించి 15 రోజుల్లో ముంబయిలో సమావేశం నిర్వహించి అక్కడి ఉద్యమకారుల వివరాలు, సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం (అమరజ్యోతి) వద్ద తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ప్రతినిధులతో ముంబయి తెలంగాణ ఉద్యమకారుల బృందం బుధవారం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ సభావత్ రాములు నాయక్, కమిటీ సభ్యులు మోతె శోభన్ రెడ్డి సమావూవేశమైయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముంబైలో నిర్వహించిన ఉద్యమాలు, ఆందోళనలు, ర్యాలీలు తదితర కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు, పత్రికా కథనాలు, ఇతర ఆధారాలను కమిటీకి సమర్పించింది. తెలంగాణలోని ఉద్యమకారులకు అందుతున్నట్లుగానే ముంబయిలో ఉద్యమించిన అర్హులైన వారికి కూడా తగిన గుర్తింపు, న్యాయం కల్పించాలని ప్రతినిధులు కోరారు. దీంతో కమిటీ సభ్యులు సమస్యలను సానుకూలంగా పరిశీలించిన కమిటీ సభ్యులు ముంబయి ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 15 రోజుల్లో ముంబయిలో సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ సంఘీభావ వేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులు అక్కనపెల్లి దుర్గేష్, ఏలిజాల శ్రీనివాస్, బత్తుల లింగం, పొట్ట వెంకటేష్, గుండారపు శ్రీనివాస్‌తోపాటు మొత్తం 25 మంది ప్రతినిధుల బృందం సమావేశంలో పాల్గొన్నారు. ముంబైలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి అర్హుడికి గుర్తింపు కల్పించే వరకు తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని ప్రతినిధులు తెలిపారు.

## తెలంగాణను 'స్కిల్ క్యాపిటల్'గా తీర్చిదిద్దుతాం




**ప్రజాపక్షం/హైదరాబాద్:** మారుతున్న సాంకేతికత, కృత్రిమ మేధ (ఎఐ)కు అనుగుణంగా తెలంగాణ యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించి రాష్ట్రాన్ని దేశంలోనే 'స్కిల్ క్యాపిటల్'గా తీర్చిదిద్దుతామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ కార్యక్రమాల్లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణాలో బోయింగ్, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ (ఎల్‌ఎల్‌ఎఫ్), సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సిఐటి డి) సంయుక్తంగా నిర్వహించిన 'బోయింగ్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్' ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన యువత, దివ్యాంగులు, వెటరన్స్‌కు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 'రెడీ టూ వర్క్ ఫోర్స్'ను తయారు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థలు, నిపుణులు సమన్వయంతో పనిచేసినప్పుడే నైపుణ్య అంతరం తగ్గుతుందని పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నామని, ప్రభుత్వ ఐటిఐలను ఆధునిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అకడమిక్ కరిక్యులమ్‌లో మార్పులు చేస్తూ కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువత కూడా ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకుని భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో బోయింగ్, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్, సిఐటిడి ప్రతినిధులు ప్రవీణ, యశోద, రష్మీ ప్రభ మిశ్రా, బితుపాన్ బోరా, రత్న శేఖర్ రెడ్డి, ఓం దేవ్, డా. విజయ్ కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ పరిశ్రమలకు రాష్ట్ర నైపుణ్య నిపుణులు

### తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు జపాన్ ప్రతినిధులకు మంత్రి వివేక్ ఆహ్వానం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, జపాన్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను రాష్ట్రం నుంచి అందించేలా తెలంగాణ, హిరోషిమా మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నిర్మించనున్నట్లు శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. జపాన్ పర్యటనలో ఉన్న మంత్రి నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధి బృందం బుధవారం హిరోషిమా ప్రిఫెక్చర్ వైస్ గవర్నర్ టోరు యోషిమత్సుతో సమావేశమైంది. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక శిక్షణ, ఉద్యోగాల కల్పన, అంతర్జాతీయ వర్క్‌ఫోర్స్ మొబిలిటీపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణలో యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇచ్చేందుకు 119 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఎటిసిలు) ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి యువతను అంతర్జాతీయ ఉద్యోగాలకు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. జపాన్‌లో ఉద్యోగాల కోసం యువతకు జపనీస్ భాషతో పాటు సాంకేతిక నైపుణ్యాల్లో శిక్షణ, ఎంపిక, నియామకం వంటి అంశాల్లో ఇరు ప్రాంతాలు కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, పెట్టుబడుల రంగాల్లోనూ హిరోషిమాతో భాగస్వామ్యాన్ని పెంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందన్నారు. హిరోషిమా ప్రిఫెక్చ ర్ ప్రతినిధులు అక్టోబర్‌లో హైదరాబాద్‌లో పర్యటించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఇరు ప్రాంతాల మధ్య సహకారానికి సంబంధించిన నిర్దిష్ట రంగాలను గుర్తించి తదుపరి కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. డిసెంబర్ 9 నుంచి 11 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026కు హిరోషిమా ప్రభుత్వ, జపాన్ పరిశ్రమల ప్రతినిధులు హాజరుకావాలని మంత్రి వివేక్ వెంకటస్వామి ఆహ్వానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, శక్తి శాఖ కార్యదర్శి హరిచందనతో పాటు హిరోషిమా ప్రిఫెక్చర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 28న విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ

### జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల పిలుపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రపంచ బ్యాంకు విధానాలకు, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో నాటి టిడిపి ప్రభుత్వం చేపట్టిన నిర్ణయాలపై కాంగ్రెస్, వామపక్షాలు, రైతులు, కార్మికులు సాగించిన చారిత్రక విద్యుత్ ఉద్యమానికి ఈనెల 28వ తేదీతో 26 ఏళ్లు పూర్తవుతున్నాయని రాష్ట్ర వామపక్ష పార్టీల నాయకులు గుర్తు చేశారు. ఆనాడు ఉద్యమకారులపై పోలీసు బలగాలు జరిపిన కాల్పుల్లో సత్తెనపల్లి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌లు అమరులయ్యారని, వారి దివ్యస్మృతికి నివాళులర్పించేందుకు ఈ నెల 28న విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, పోటు రంగారావు (సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్), పి.సూర్యం (సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ), సిహెచ్. మురహరి (ఎస్‌యుసిఐ(సి), గాదగోని రవి (ఎంసిపిఐ (యు), ఎ.జానకి రాములు (ఆర్‌ఎస్‌పి), మామిండ్ల రమేష్ రాజా (సిపిఐ (ఎంఎల్– లిబరేషన్), ప్రసాదన్న (సిపిఐ (ఎంఎల్), ఫార్వర్డ్ బ్లాక్ ప్రతినిధులు తెలిపారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుండి బషీర్‌బాగ్‌లోని విద్యుత్ అమరవీరుల స్థూపం వరకు భారీ ప్రదర్శన, అనంతరం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, సంస్మరణ సభ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ప్రజలు, కార్మికులు, రైతాంగం పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నేతలు విజ్ఞప్తి చేశారు.

## భూభారతి పేరుతో రియల్ ఎస్టేట్ దందా

### 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి : రాంచందర్‌రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** భూభారతి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భూములను ఇబ్బందులకు గురిచేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు విమర్శించారు. 22ఎ నిషేధిత భూముల వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన భూ బాధితులు, కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావును కలిసి తమ సమస్యలను వివరించారు. కూకట్‌పల్లి వసంత్‌నగర్, ఆరుట్ల తదితర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తయిన భూములను 22ఎ జాబితాలో చేర్చడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ధరణికి ముందు ఉన్న భూ రికార్డులను పునరుద్ధరించి, ప్రైవేట్ భూములను 22ఎ జాబితా నుంచి తొలగించి ఫ్రీహోల్ చేయాలని కోరారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా రెవెన్యూ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూ సమస్యలపై బిజెపి రాజీలేని పోరాటం చేస్తుందని రాంచందర్‌రావు స్పష్టం చేశారు.

## కౌలు రైతుల కష్టాలు.. తీరేదెప్పుడు?

● పథకాలన్నీ పట్టాదారులకే ● పంటలపై ఎల్ నినో ఎఫెక్ట్ ● ప్రభుత్వం ఆదుకోవాలని పేద కౌలు రైతుల ఆవేదన

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏదైనా రైతుకు వ్యవసాయమే జీవనాధారం. అందులో లాభం వచ్చినా నష్టం వచ్చినా వాటిని పట్టించుకోకుండా సుదీర్ఘంగా తన వ్యవసాయ ప్రయాణంలో అలా సాగిపోతూ ఉంటాడు. అతనికి పంట చేలే ప్రపంచం, పశువులు, పక్షులే స్నేహితులు, నేలకొండపల్లి మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో ఈ ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ అధికారుల నివేదికల ప్రకారం మండలంలో 4200 ఎకరాలలో పత్తి, 18300 ఎకరాల్లో వరి, 900 ఎకరాల్లో పెసర, కంది,1000 ఎకరాల్లో చెరుకు సాగు చేశారు. అయితే ఇందులో దాదాపు 60 శాతం రైతులు ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాలకు చెందిన కౌలు రైతులే ఉన్నా రు.



#### శాపంగా మారిన అగ్రికల్చర్ యాప్‌లు

గతంలో పంట సాగుకు యూరియా అవసరం కోసం రైతులైన ఆధార్ ప్రాతిపదికన యూరియాను తెచ్చుకునే వారు. కానీ ప్రస్తుతం అగ్రికల్చర్ యాప్‌ల ద్వారా కౌలు రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. యూరియా, ఇతర మందులను అగ్రికల్చర్ యాప్ ఒటిపిల ద్వారా బుక్ చేసుకోవడం, దానికి కూడా భూమి పాస్‌బుక్ తప్పనిసరి కావడంతో కౌలు రైతులు చేసేదేమీ లేక ఎక్కువ ధరలకు షాపుల వద్ద కొనుగోలు చేస్తున్నారు. ఇక పండిన పంటలు అమ్ముకోవాలన్నా భూముల వివరాలు తప్పనిసరి కావడంతో కౌలు రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరలకు పంటలను అమ్ముకొని అప్పుల పాలవుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయం కూడా కత్తి మీద సాములా మారింది. లేబర్ ఖర్చులు, పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగాయి. పంట పండాలంటే పెట్టుబడి పెట్టాలి. బ్యాంకులు కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. చేసేదేమీ లేక పంట పెట్టుబడులకు ప్రైవేట్ వ్యక్తుల వద్ద డిమాండ్ కొద్ది అధిక వడ్డీతో రుణాలు తెచ్చుకుంటుండగా, మరి కొంతమంది బ్యాంకుల్లో తమ బంగారు ఆభరణాలను తాకట్టుపెట్టి డబ్బులు తెచ్చుకుంటున్నారు. అటు చేనుకి కౌలు కట్టలేక, తెచ్చిన రుణాలు తీర్చలేక కౌలు రైతు రోజురోజుకు అప్పుల కొలిమిలో మునిగిపోతున్నాడు. యాప్‌లతో తలలు పట్టుకున్న రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ మరింత శాపంగా మారింది. వాతావరణంలో ఎల్‌నినో ప్రభావంతో పంట వేసిన నాటి నుంచి సరైన స్థాయిలో వర్షాలు కురవక మండలంలోని అన్ని గ్రామాలలో పంటలు 90 శాతం ఎండిపోతున్నాయి. పంటలు వేసి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు మండలంలో ఒక్క వాన గట్టిగా పడలేదు. మబ్బు పట్టడం ఆ క్షణమే మాయమైపోవడం, విపరీతమైన ఎండలకు కళ్లముందే పంటలు మాడిపోతుంటే రైతులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు.

#### అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే

మండలంలో అధిక శాతం రైతులు నిరక్షరాస్యులే ఉన్నారు. వారికి క్షుణ్ణంగా వివరిస్తే తప్ప ఒక అంశం పూర్తిస్థాయిలో అర్థం కాదు. అలాంటిది ఎల్‌నినో ప్రభావం వ్యవసాయంపై ఏ విధంగా ఉంటుంది, దానికి ప్రత్యామ్నాయంగా ఎలాంటి పంటలను సాగు చేసుకోవాలని పేపర్లలో, టీవీలలో చెప్పడమే తప్ప మండల వ్యవసాయ అధికారి క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో తిరిగి రైతులకు అవగాహన కల్పించడం లేదని కొన్ని గ్రామాల ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతులకు ప్రభుత్వం ఎలాంటి పథకాలను తీసుకువస్తుంది. పంటలు అధిక దిగుబడులు సాధించాలంటే ఎలాంటి పద్ధతులను పాటించాలని అంశాలను అధికారులు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం లేదని రైతులు వాపోతున్నారు. వ్యవసాయపరంగా ఎలాంటి ప్రభుత్వ ప్రయోజనాలు పొందని కౌలు రైతులను ప్రభుత్వాలు వారి ఆవేదనను తెలుసుకుని, వారి సమస్యలను పరిష్కరించి వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ప్రభుత్వాలే ఆదుకోవాలని నేలకొండపల్లి మండలంలోని కౌలు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కౌలు రైతులకు కూడా ప్రభుత్వం కౌలు రైతుల ఆర్థిక బలోపేతానికి కొన్ని ప్రత్యేక స్కీములు కేటాయించి వ్యవసాయం చేసుకోవడానికి ధీమా కల్పించాలని వేడుకుంటున్నారు.

#### సమస్యపై అధికారులకు తెలియజేస్తా




మండలంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పై అధికారులకు తెలియజేస్తా. ప్రస్తుతం కౌలు రైతులకు ప్రభుత్వపరంగా ఎలాంటి స్కీములు లేవు. రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించేందుకు ఇంకా మెరుగ్గా క్షేత్రస్థాయిలో చర్యలు చేపడుతాం.

**– మండల వ్యవసాయ అధికారి ఎం.రాధ**

# విలువలతో కూడిన విద్యను అందించాలి

### అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామి నారాయణ్ పాఠశాల
### నిరుపేద విద్యార్థులకు పది శాతం ఉచిత సీట్లు
### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
### స్వామి నారాయణ్ పాఠశాలకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని జింకలతండా వద్ద 13.10 ఎకరాల విస్తీర్ణంలో స్వామి నారాయణ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ దివాకర టిఎస్, స్వామి నారాయణ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ గురు మహంత్ స్వామితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. స్వామి నారాయణ్ గురుకుల ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలలో ఒకటి నుంచి 12 వరకు విద్యా బోధన అందించనున్నారన్నారు.లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు, విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ రూపుదిద్దుకోనుందన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారన్నారు. గిరిజన ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ విద్యా సంస్థ ఏర్పాటు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయలనాగేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్‌బాబా, ఎఎంసి చైర్మన్ యరగర్ల హన్మంతరావు, సర్పంచ్ గాజుల కృష్ణారావు, సొసైటీ చైర్మన్‌లు తాతా రఘురాం, సైదుబాబు, ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, ఆర్అండ్ బి ఎస్ఈ యుగంధర్‌రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఆర్‌డిఒ శ్రీనివాస్, స్వామి నారాయణ్ గురుకుల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### ఆధార్ సేవలు మరింత సులభతరం

**ఖమ్మం అర్బన్ :** ఖమ్మం జిల్లా ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభతరం కానున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని మమత ఆసుపత్రి రోడ్డు (కవి రాజ్ నగర్)లో ఏర్పాటు చేసిన ఖమ్మం ఆధార్ సేవ కేంద్రంను బుధవారం మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఖమ్మం ఆధార్ సేవ కేంద్రంలో ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని వయస్సుల వారికి కొత్త ఆధార్ నమోదు, డెమో గ్రాఫిక్ అప్‌డేట్‌లు, బయోమెట్రిక్ అప్‌డేట్‌లు ఇతర సేవలను యుఐడిఏఐ మార్గదర్శకాల ప్రకారం అందించనున్నారన్నారు. కొత్త ఆధార్ నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ కేంద్రంలో ఆదివారాల్లో కూడా సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో యుఐడిఏఐ హైదరాబాద్ డైరెక్టర్ కెఎం భారతి, అసిస్టెంట్ మేనేజర్ పి. రత్నాకర్, ఆధార్ సేవ కేంద్రం ప్రతినిధులు, రీజినల్ మేనేజర్ కె. శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, ఆపరేషన్స్ మేనేజర్ పి. సురేష్‌కుమార్, ఇడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం

### సర్పంచ్ తమ్మినేని ప్రియాంక



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** చింతగుర్తి గ్రామం నుండి కొర్లబోడు తండా వెళ్లే రహదారిలో వాగుపై నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని చింతగుర్తి సర్పంచ్ తమ్మినేని ప్రియాంక తెలిపారు. రూ. 3.30 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు బుధవారం సర్పంచ్ తమ్మినేని ప్రియాంక శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా కృషి చేసి బ్రిడ్జి నిర్మాణానికి రూ. 3.30 కోట్లు మంజూరు చేశారన్నారు.వర్షాకాలంలో వాగు ఉధృతి వల్ల ఈ మార్గంలో ప్రజలు, రైతులు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడే వారని ఆమె తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రవాణా మెరుగుపడటంతో పాటు రాకపోకలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.ఈ ప్రాంతంలోని గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. దశాబ్దాల కల నెరవేర్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, సర్పంచ్ ప్రియాంకకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మినేని నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పేరపాక భరత్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సూదగాని గోపయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ: కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ తెలిపారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కాల్వొడ్డు, మున్నేరు, ప్రకాష్‌నగర్, తీర్థాల వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ప్రాంతాలను బుధవారం కలెక్టర్ దివాకర టిఏస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, స్థంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. నిమజ్జనానికి అనువైన ప్రదేశం,నీటి మట్టం, రహదారి మార్గాలు, వాహనాల రాకపోకలకు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద గజఈతగాళ్లను, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన రక్షణ పరికరాలు, సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా వాహన రాకపోకలను క్రమబద్ధీకరించాలని పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి రామాంజనేయులు, ఇరిగేషన్ సిఇ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఎసిపిలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, అర్బన్ తహసీల్దార్ జయచందర్, అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్‌కార్డుల్లో తప్పులు

### లబ్ధిదారుల్లో ఆందోళన

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియ లబ్ధిదారుల్లో ఆందోళన కలిగించే విధంగా ఉంది.స్మార్ట్ రేషన్‌కార్డుల గురించి పలు రకాలుగా చెప్పిన ప్రభుత్వ పెద్దలు కార్డుల్లో తప్పులు దొర్లకుండా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు. రేషన్ కార్డులో లబ్ధిదారుల స్వగ్రామానికి బదులు రెడిమిల్ల గ్రామం మాత్రమే నమోదైంది. ఎక్కువ శాతం కార్డుల్లో పిన్‌కోడ్ నెంబర్‌ను తప్పుగా ముద్రించారు. లబ్ధిదారుల పేర్లు చాలా మందివి తప్పుగా నమోదయ్యాయని దీనికి తోడు ఇంటి పేరులోనూ తప్పులు దొర్లాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్మార్ట్‌కార్డుల్లో తప్పులు దొర్లినందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రెడిమిల్ల గ్రామం స్థానే గ్రామ పంచాయతీ పేరు ముద్రించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. ఖమ్మం జిల్లాలో 4,73,271 రేషన్‌కార్డులు ఉండగా అంత్యోదయ కార్డులు 27,165 ఉన్నాయి. వీటి ద్వారా 13,36,121 మంది లబ్ధి పొందుతున్నారు. 708 రేషన్ దుకాణాల ద్వారా బియ్యాన్ని అందిస్తున్నారు.

## బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి: అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలు సాధించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. జూన్ 2026తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి బ్యాంకర్ల పనితీరుపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ (డిఎల్‌ఆర్‌సి) సమావేశాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు (కెసిసి) రుణాలు , ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలు,ప్రాధాన్యత రంగాలు, ఎంఎస్‌ఎంఈ గృహ నిర్మాణ రుణాలు, విద్యా రుణాలు, పునరుత్పాదక ఇంధన రుణాలు, ప్రభుత్వ రాయితీ పథకాలు, పిఎంఈజిపి, పిఎంఎఫ్‌ఎంఈ, పిఎం విశ్వకర్మ రుణాల లక్ష్యాల సాధింపు ప్రగతిని బ్యాంకుల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కిసాన్ క్రెడిట్‌కార్డు రుణ దరఖాస్తులను వెంటనే అర్హులైన రైతులకు అందజేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మహిళా సంఘాల రుణాలకు సంబంధించి ఎన్‌పిఎ తగ్గించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఎస్‌హెచ్‌జి రుణాలను తక్షణమే పంపిణీ చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎస్సి కార్పొరేషన్ ఈడి ముజాహిద్, మెప్మా పిడి నళిని, డిసిఓ అంజయ్యులు, ఆర్‌బిఐఎల్‌డిఓ శ్రీనివాస్, నాబార్డ్ డిడిఎం సుజిత్, ఎల్‌డిఎం రవి ప్రసాద్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

## డీప్‌సైడ్ బ్లాక్ కోసం కృషి చేసిన భట్టికి కృతజ్ఞతలు

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు సింగరేణి ఓసీ2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణి సంస్థకు వచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకుని, ఎంతో కృషి చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డీప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణి పరిధిలోకి తీసుకురావడంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చూపిన ప్రత్యేక శ్రద్ధ, చొరవకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ని శాలువాతో ఘనంగా సత్కరించి, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పవిత్ర ప్రసాదాన్ని అందజేశారు. మణుగూరు ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత కలిగిన సింగరేణి ఓసీ2 డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణి సంస్థ పరిధిలోకి రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మరింత పెరగడంతో పాటు, కార్మికులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు. అదే విధంగా మణుగూరు, పినపాక నియోజకవర్గంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పారిశ్రామిక, ఆర్థిక మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిర్ణయం మరింత ఊతమిస్తుందని తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మణుగూరు ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత లభించేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. పినపాక నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ సహకారంతో మణుగూరు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## జైత్రామ్ కుటుంబాన్ని ఆదుకుంటాం

### కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** విధి నిర్వహణలో మృతి చెందిన మున్సిపల్ కార్మికుడు జైత్రామ్ కుటుంబానికి కొత్తగూడెం కార్పొరేషన్ అన్ని విధాలా అండగా ఉంటుందని మేయర్ మూడ్ గణేష్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని 23వ డివిజన్ మంగపేట గ్రామంలో నిర్వహించిన జైత్రామ్ సంతాపసభలో ఆయన పాల్గొన్నారు. ఇటీవల గ్రామంలో విద్యుత్ దీపాలు అమర్చుతుండగా ప్రమాదశాత్తు కాలి జారిపడి తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని మమత ఆస్పత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషాతో కలిసి జైత్రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జైత్రామ్ ఆకస్మిక మృతి కార్పొరేషన్‌కు తీరనిలోటని చెప్పారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని నిబంధనల ప్రకారం వారసత్వ ఉద్యోగం, ఆర్థిక పరిహారం రావాల్సిన ఇతర ప్రయోజనాలు త్వరిత గతిన అందేలా ఇప్పటికే అధికారులు చర్యలు ప్రారంభించారని చెప్పారు. నివాళులర్పించిన వారిలో మండల నాయకులు భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు జక్కుల రాములు దారా శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఉద్యోగోన్నతి బాధ్యతలను పెంచుతుంది: సిపి సునిల్‌దత్



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఉద్యోగోన్నతులు బాధ్యతలు పెంచుతాయని నిబద్ధతతో విధులు సమర్థవంతంగా నిర్వహించి అందరి మన్ననలు పొందాలని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ అన్నారు. కమిషనరేట్ పరిధిలోని సిటి ఆర్మ్‌డ్ రిజర్వ్‌ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహిస్తూ ఎఎస్‌ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన ముగ్గురు హెడ్‌కానిస్టేబుళ్లకు తన కార్యాలయంలో బుధవారం స్టార్ గుర్తును అలంకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన హోదాకు అనుగుణంగా క్రమశిక్షణ, అంకితబావంతో విధులు నిర్వహించి ప్రజలు, అధికారుల మన్నన్నలు పొందాలని ఆకాంక్షించారు. ఉద్యోగోన్నతి పొందిన వారిలో కె.ఆదినారాయణ,షేక్ ఖాసీంసాహెబ్, ఎ. రామస్వామి ఉన్నారు.

## ఎఐటియుసి నూతన కమిటీలో మధిరకు కీలక బాధ్యతలు

### సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు




**ప్రజాపక్షం/మధిర:** సత్తుపల్లి పట్టణంలో ఇటీవల నిర్వహించిన ఎఐటియుసి ఖమ్మం జిల్లా 17వ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభల్లో కార్మికుల సమస్యలు, హక్కుల పరిరక్షణ, రాబోయే రోజుల్లో కార్మిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అంశాలపై విస్తృతంగా చర్చించి నూతన ఖమ్మం జిల్లా సమితిని ఎన్నుకున్నారు. ఈ నూతన జిల్లా సమితిలో మధిర ప్రాంతానికి చెందిన చెరుకూరి వెంకటేశ్వరరావు, ఎఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అదే విధంగా ముదిశెట్టి రామచంద్రరావు(ఆర్‌టిసి), షేక్ నాగుల్‌మీరా(ఆర్‌టిసి), గద్దం రత్నరాజులు జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులను సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు, ఎం.ఎ.రహీం, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఊట్ల కొండలరావు, సిపిఐ మధిర మండల కార్యదర్శి పెరుమాళ్లపల్లి ప్రకాష్‌రావు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు తమ్మినేని రామారావు, ఉపాధ్యక్షుడు అరుణకుమారి, మధిర డిపో అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లుతో పాటు పలువురు సిపిఐ, ఎఐటియుసి నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బెజవాడ రవిబాబు మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణలో ఎఐటియుసిది సుదీర్ఘ పోరాట చరిత్ర అని, ప్రస్తుతం పరిస్థితుల్లో కార్మికులపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు సంఘటిత పోరాటాలను మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడేందుకు నూతనంగా ఎన్నికైన నాయకులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. మధిర ప్రాంతం నుండి ఏఐటియుసి జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మధిర ప్రాంత కార్మిక ఉద్యమానికి మరింత ఉత్సాహాన్ని, బలాన్ని అందిస్తాయని బెజవాడ రవిబాబు అన్నారు. కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య పోరాటాలను నిర్మించి హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## రక్తదానంతో తలసేమియా బాధితులకు పునర్జన్మ

### మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత



**ప్రజాపక్షం/మధిర:** ప్రాణాపాయంలో ఉన్న తలసేమియా చిన్నారులకు రక్తదానం ద్వారా పునర్జన్మ అందించడమే నిజమైన మానవత్వమని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ఉద్ఘాటించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని(మిలాద్ ఉన్ నబీ) పురస్కరించుకొని బుధవారం తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తలసేమియా బాధితుల ఉచిత రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పవిత్రమైన పర్వదినాన ఇలాంటి ఉన్నతమైన సేవా కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని ఆత్మీయ తృప్తిని ఇచ్చిందని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని, ఆయన దివ్య సందేశం ప్రతీఒక్కరికి మార్గదర్శకమని తెలిపారు. హజ్రత్ మహమ్మద్ జీవితం నుండి అందరూ స్ఫూర్తి పొందుతూ పరస్పర సామరస్యంతో జీవిస్తూ దేశ పురోగతి కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రవక్త బోధించిన మానవతా విలువలను ఆచరణలో చూపిస్తూ ఈ మిలాద్ ఉన్ నబీ పర్వదినాన ఐక్య సంఘం నాయకులు ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనందదాయకమని ప్రశంసించారు. ప్రాణాపాయంలో ఉన్న పిల్లల కోసం ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేసిన ప్రతిఒక్క రక్తదాతను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

## కంటి చూపుతోనే జీవితానికి వెలుగు

### 'ఫినిక్స్' సంస్థ సేవా దృక్పథం అందరికీ ఆదర్శం
### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కంటి చూపుతునే మానవ జీవితానికి నిజమైన వెలుగు చేకూరుతుందని, దృష్టి లోపాలను నిర్లక్ష్యం చేసుకుని జగత్‌ను అంధకారం చేసుకోవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన శంకర్ కంటి ఆస్పత్రి వారి సహకారంలో లక్ష్మీదేవిపల్లి మండలం పునుకుడుచెలక గ్రామపంచాయితీ పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో బుధవారం ఉచితకంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన పాషా మాట్లాడుతూ మానవ శరీరంలో కళ్లు అత్యంత కీలకమని, కంటి చూపు మందగిస్తే నిత్య జీవితంలో అనేక సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఆహార నియమాలు పాటిస్తూ కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. మారుమూలు గిరిజన పల్లెలను ఎంచుకుని పేదల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతోపాటు అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, సిపిఐ నాయకులు ధీటి లక్ష్మీపతి, జలీల్ పాషా, శ్రీను, సర్పంచ్‌లు రాంబాబు, తాటి లక్ష్మణ్, ఉమ, మౌనిక, రాము, ఈశ్వరి, నర్సింహారావు, శ్రీను, గోపాల్, వైద్యులు మరియా, జివేరియా పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం.. రైతులకు శాపం!


### విద్యుత్ మోటార్, ట్రాన్స్‌ఫారం దొంగల పాలు
### వృథాగా పోతున్న నీరు.. బీళ్లుగా భూములు





**ప్రజాపక్షం/ ఖమ్మం :** అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారింది. నిరంతర పర్యవేక్షణ జరపాల్సిన అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో దొంగలు పడ్డ ఆరు నెలలుగా కుక్కలు మొరిగిందన్న సామెతగా ఎత్తిపోతల పథకంలోని విద్యుత్ మోటార్‌ను, ట్రాన్స్‌ఫారంను, ప్యానెల్ బోర్డును దొంగలు ఎత్తికెళ్లిన మూడు నెలలకు రైతులు చూసి చెబితే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇది జరిగి కూడా మూడు నెలలు గడిచినా నేటికీ విద్యుత్ మోటార్, ట్రాన్స్‌ఫారం, ఇతర సామగ్రి ఏర్పాటు చేయకపోవడంతో 1100 ఎకరాలు సమీపంలోనే సాగునీరు ఉండి బీడు భూములుగా మారాయి. ఖమ్మంజిల్లా బోనకల్ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి సమీపంలో వైరా నది ప్రవహిస్తుంది. అనావృష్టి సమయంలోనూ ఇక్కడ నీటి కొరత ఉండదు. దీనిని దృష్టిలో ఉంచుకుని 2014లో ఉమ్మడి రాష్ట్రంలోనే వైరా నదిపై ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చొరవతో రూ. 9కోట్ల వ్యయంతో 1100 ఎకరాలకు సాగునీరు అందించేవిధంగా ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉన్న ఇక్కడ వైరా నదిలో లిఫ్ట్ అవసరాలకు మించి నీరు ప్రవహిస్తుంది. మూడు నెలల కిందటే ట్రాన్స్‌ఫారం, ప్యానెల్ బోర్డు, ఒక మోటార్ చోరీ జరిగిన విషయం అధికారులకు తెలిసినా ఇంత వరకు వాటిని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయలేదు. రైతులు పలుమార్లు అధికారులను కలిసి లిఫ్ట్‌ను పునరుద్ధరించి సాగునీటిని అందించాలని విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రాతినిథ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గం వ్యవసాయమే ప్రధానంగా కలిగిన నియోజకవర్గం. ఇక్కడ సాగునీరు ఉండి ఎత్తిపోతల పథకం పనిచేయక పొలాలు బీళ్లుగా మారడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1100 ఎకరాల్లో దళితులకు సంబంధించి సుమారు 200 ఎకరాల వరకు ఉందని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన లిఫ్ట్ మరమ్మతులు చేపట్టి మోటార్, ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేసి సాగునీటిని అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**వృథాగా పోతున్న నీరు : తూము రోషన్‌కుమార్**



వైరా నది ద్వారా నీరు వృథాగా పోతుందని రాయన్నపేట ఎత్తిపోతల పథకం పనిచేస్తే 1100 ఎకరాలలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఖరీఫ్‌లో వరి పంట పండేదని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు తూము రోషన్‌కుమార్ తెలిపారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది ఖరీఫ్‌లో పంటను కోల్పోవాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చొరవ చూపి లిఫ్ట్‌కు తక్షణం మరమ్మతులు చేపట్టి సాగునీటిని అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన సిపి

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో క్యాటరింగ్ కాంట్రాక్ట్ పేరు హాస్టల్ యజమానులను మోసం చేస్తూ లక్షల్లో సొమ్మును కాజేసిన నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఏఎస్ఐ సల్మాన్ పాషాతో పాటు కానిస్టేబుళ్ళు కిరణ్ కుమార్, రమణకుమార్, రవి, మహిళా కానిస్టేబుల్ కారున్య, హోంగార్డ్ రవిని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత సిపి కార్యాలయంలో బుధవారం అభినందించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, హన్మకొండ ఏసిపి నర్సింహారావు పాల్గొన్నారు.

## 35 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పక్కదారి!


ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ సమీపంలోని జాతీయ రహదారిపై పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను భూపాలపల్లి సిసిఎస్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుండి సుమారు 35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు టిఎస్ 02 యుసి 2103 నంబర్ గల టాటా ఏసి పికప్ (టాటా ఏసి) స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు పావనపు రాజు (26)సిఆర్ నగర్ భూపాలపల్లి, నీల గొండ రమేష్ (21) సిఆర్ నగర్ భూపాలపల్లి, ఇద్దరి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకి అప్పగించారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించడం, నిల్వ చేయడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిసిఎస్ పోలీసులు హెచ్చరించారు.

## నిండు ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్

ఏపూర్ గ్రామంలో పోలీస్ కానిస్టేబుల్ ధైర్యసాహసాలు



**ప్రజాపక్షం/గూడూరు :** ఆపదలో ఉన్న ఓ దివ్యాంగ యువతిని తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బావిలోకి దిగి రక్షించి కానిస్టేబుల్ దిలీప్ మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. గూడూరు మండలం ఏపూర్ గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఏపూర్ గ్రామానికి చెందిన ఓ దివ్యాంగ యువతి ప్రమాదవశాత్తు బావిలో పడిపోయింది. ఈ విషయం అదే సమయంలో అటుగా వెళ్తున్న కానిస్టేబుల్ దిలీప్‌కు తెలియడంతో ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బావిలో పడిపోయిన యువతిని గమనించిన దిలీప్ పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ తన ప్రాణాలను సైతం తెగించి బావిలోకి దిగారు. అనంతరం యువతి వద్దకు చేరుకుని ఆమెకు ధైర్యం చెప్పి స్థానికుల సహకారంతో తాళ్లను ఉపయోగించి సురక్షితంగా బావి నుంచి బయటకు తీసుకొచ్చారు. కానిస్టేబుల్ దిలీప్ సకాలంలో స్పందించడం ధైర్యంగా వ్యవహరించడం వల్ల ఓ నిండు ప్రాణం కాపాడారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ దిలీప్ చూపిన ధైర్య సాహసం సమయస్ఫూర్తి సేవాభావం మానవత్వాన్ని ఏపూర్ గ్రామస్తులు అభినందించారు.

## సిపి, డిసిపిని కలిసిన వడుప్సా బృందం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వడుప్సా వరంగల్ జిల్లా, వరంగల్ డివిజన్ ప్రతినిధుల బృందం పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత, అడిషనల్ డిసిపి శ్రీనివాస్‌ను కలిసి ప్రయివేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించింది. రూపారెడ్డి హత్య ఘటనతో పాటు విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలను పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, తల్లిదండ్రుల బాధ్యతారాహిత్య వైఖరి, విద్యార్థుల్లో సెల్‌ఫోన్ వినియోగం పెరగడం తదితర అంశాలను వివరించారు. పాఠశాలల భద్రతకు సంబంధించి పోలీస్‌శాఖ నుండి అవసరమైన సహకారం అందించాలని కోరారు. వడుప్సా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత, అడిషనల్ డిసిపి శ్రీనివాస్ ఓపికగా విని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రయివేట్ పాఠశాలల కరస్పాండెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారి సమస్యలను మరింత వివరంగా చర్చిస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వడుప్సా వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఏ శ్యామ్, జిల్లా కార్యదర్శి టి జ్ఞానేశ్వర్ సింగ్, ముఖ్య సలహాదారు కోడం శ్రీధర్, గౌరవ అధ్యక్షుడు బిల్లా రవి, వరంగల్ డివిజన్ అధ్యక్షుడు దాసి సతీష్ మూర్తి, అకాడమిక్ అడ్వైజర్ రిషి రాజు, ఆర్గనైజర్ వదిచ్చి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనతోనే ఇందిరమ్మ రాజ్యం

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజాపాలనతోనే ఇందిరమ్మరాజ్యం సాధ్యమవుతుందని వరంగల్ జిల్లా నల్లబెల్లి పిఎసిఎస్ చైర్మన్ ఎర్రబెల్లి రఘునాథరావు అన్నారు. బుధవారం నల్లబెల్లి మండలంలోని లెంకాలపల్లి, నల్లబెల్లి, కన్నారావుపేట, గోవిందాపూరం గ్రామాలలో స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీతో పాటు రేకంపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డితో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల సర్పంచులు నాగెల్లి జ్యోతి ప్రకాష్, భూక్యా భద్రమ్మభుక్కిలాల్, పల్నాటి మూర్తి, వాంకుడోతు హేమలత శ్రీధర్, ఎరుకల స్వప్న సురేష్, పిఎసిఎస్ డైరెక్టర్ల చార్ల శివారెడ్డి, ఐత్రిని మల్లయ్య, జిల్లా మున్సిగౌడ్, కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి గద్దల సురేష్, రేవణ్ణ ఆరోగ్య స్వామి, ఎం.సంపత్, జిపిఎల ఆరోగ్యం, నర్సింహాస్వామి పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

రూ.83 లక్షలతో అభివృద్ధి పనులకు
మంత్రి సీతక్క శంకుస్థాపన



**ప్రజాపక్షం/తాడ్వాయి/ములుగు/మల్లంపల్లి :** రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. బుధవారం ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి అధ్యక్షతన తాడ్వాయి మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ. 83 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో ములుగు నియోజకవర్గంలోని మార్కెట్ యార్డుల ఆధునీకరణకు రూ.3 కోట్లు మంజూరయ్యాయని, అందులో భాగంగా తాడ్వాయి యార్డు అభివృద్ధికి రూ.83 లక్షలు కేటాయించి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుందన్నారు. త్వరలోనే తాడ్వాయి మండలంలో మరో మార్కెట్ యార్డును కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు మంకిడి నరసింహ స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సారంగపాణి, సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంత రెడ్డి, కార్యదర్శి ఇర్ప సునీల్ దొర, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గడ్డం నాగ భూషణం పాల్గొన్నారు. అలాగే సర్పంచులు మొగుళ్ళ పల్లి రవీందర్, కోర్నబెల్లి సావిత్రి, యాప కళామోహన్ రావు, ఆలయ డైరెక్టర్ పల్నాటి సత్యం, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తి రామస్వామి, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చర్ప రవీందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొంది సరిత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోడి సతీష్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడు భూషబోయిన రవి కుమార్, ప్రజాప్రతినిధులు, సింగిల్ విండో డైరెక్టర్లు మరియు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**రామచంద్రపూర్‌లో ఘనంగా తీజ్ పండగ వేడుకలు**

మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ గ్రామంలో బంజారా సమాజం ఆధ్వర్యంలో తీజ్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని బంజారా సోదర సోదరీమణులకు తీజ్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క బంజారా మహిళలు, యువత, సంఘం నాయకులతో ఆత్మీయంగా ముచ్చటించారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాల్లో తీజ్ పండగకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సాంస్కృతిక విలువలను భవిష్యత్‌తరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచిచారు. సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, పిఏసిఎస్ చైర్మన్ బొక్కా సత్తిరెడ్డి, ఆత్మ కమిటీ ములుగు చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, బంజారా సంఘం నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండచిలువను పట్టుకున్న అధికారులు

**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామ శివారులో కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పల్లె కరుణాకర్ రెడ్డి రైతు పొలంలో ఐదు అడుగుల కొండచిలువను రెస్క్యూ టీం పట్టుకున్నారు. అటవీ శాఖ అధికారులకు గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు బీట్ ఆఫీసర్ అశోక్ హన్మకొండ జూపార్క్ సిబ్బంది ద్వారా దానిని సురక్షితంగా పట్టుకోని హన్మకొండలోని జూపార్క్ కు తరలించారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ అశోక్ మాట్లాడుతూ... ఎక్కడైనా జంతువులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని, వన్యప్రాణులకు హాని తలపెట్టవద్దని కోరారు.



# తిమ్మాపురం సర్పంచ్‌ని సస్పెండ్ చేయాలి

డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
మారుపాక అనిల్ కుమార్ డిమాండ్



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలం తిమ్మాపురం గ్రామంలో కొలుగూరి రమేష్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం తిమ్మాపురం గ్రామంలో దళితుడైన కొలుగూరి రమేష్‌పై దాడి చేసిన ఘటనను దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారూపాక అనిల్ కుమార్ తీవ్రంగా ఖండించారు. బుధవారం తిమ్మాపురం గ్రామానికి వెళ్లి కొలుగురు రమేష్‌ను కలసి దాడికి గల పూర్తి వివరాలను తెలుసుకొని అనంతరం విలేకరులతో మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన గ్రామ సర్పంచి ముపు మానస, ముప్పు మహేందర్, ముప్పు అభిరామ్‌ను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. దాడి జరిగి ఆరు రోజుల గడుస్తున్నా నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళనకరం అని, గ్రామంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం వర్తించే అంశాలను పరిశీలించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కొలుగూరి రమేష్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, గ్రామ సర్పంచ్‌ని వెంటనే సస్పెండ్ చేసి, ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక, వైద్య సహాయం అందించాలని, దళితులపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించి, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని మారుపాక అనిల్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మల మనోహర్, రాష్ట్ర సమితి సభ్యులు రొంటాల దేవా, మర్రి శ్రీనివాస్, శనిగరపు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో దమ్మన్నపేట, దుంపుల్లపల్లి, రేగొండ గ్రామాల రైతు వేదికలలో మడతపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాల్లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హామీలు ఇచ్చాం.. నెరవేరుస్తున్నాం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నిర్వహిస్తున్నామని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలో పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించి, రాష్ట్ర ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, డిజిటల్ రేషన్ కార్డు అందజేసిన మా ప్రభుత్వమని వారు అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, నాగారం గ్రామానికి చెందిన గడిపే సుజాత, దాసరి అంజమ్మ, మిద్దెపాక ఎలేంద్ర, కే మెడీ నర్సమ్మ , పెద్దగాళ్ల సుశీల లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అండాలు సర్పంచులు ఎడ్ల లావణ్య రాజు, చీటకోరు సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు, బెజ్జం ఆంజనేయులు, దండు ఉపేందర్, గిరి గణేష్, ఉప సర్పంచ్ నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో చేయూత పింఛన్ పత్రాలు పంపిణీ

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద బుధవారం ఎంపిడిఓ బి.బద్రు నాయక్ అధ్యక్షతన చేయూత పింఛన్‌లను మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు తదితర వర్గాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ములుగు జిల్లాకు ప్రజా ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, చెక్ డ్యామ్‌లు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఏటూరునాగారం నుంచి దుగనిపల్లి వరకు జాతీయ రహదారి అభివృద్ధికి రూ.43 కోట్ల నిధులు కాటాపూర్ నుంచి మంగపేట వరకు రహదారి అభివృద్ధికి రూ.16 కోట్ల నిధులు మంజూరు చేసి టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇటీవల ములుగులోని మల్లూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధి గురించి ప్రస్తావించిన సందర్భంలో మంగపేటలోని శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో భద్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్, మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల, జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్, మండల యూత్ అధ్యక్షులు బాడిషా, ఆదినారాయణ, ఎర్రంగారి సురేష్, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మీడియా ఇంచార్జి బసరికారి నాగార్జున పాల్గొన్నారు.



## పురవీధుల్లో బైక్ ర్యాలీ



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మహబూబాబాద్ పట్టణంలో అహ్లే సున్నత్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మతగురువు మౌలానా సయ్యద్ రిజ్వి అహ్మద్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితం మానవాళికి సత్యం, న్యాయం, శాంతి, సోదరభావం, కరుణ వంటి విలువలను బోధించిందని అన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవిత సారాంశం జననం, బాల్యం వివరించారు. మహమ్మద్ ప్రవక్త ముస్లింల దృష్టిలో ఒక గొప్ప ప్రవక్తగానే కాకుండా, న్యాయం, శాంతి, మానవత్వం, సోదరభావం కోసం మార్గనిర్దేశం చేసిన గొప్ప నాయకుడిగా నిలిచారని మతగురువులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, అన్వర్, మహ్మద్ ఫరిద్, అసద్ అలీ ఖాన్, ఖలిద్, ఖలీల్, అసిఫ్ అలీ, వహేద్, ఖజా పాషా, ఇస్మాయిల్, మహెబూబ్ పాషా, హరూన్, అమీర్, జాకిర్, నయీం, జమిల్, యాకుబ్, అల్తాఫ్, మతీన్, యూసఫ్, ఇమ్రాన్, రియాజ్, జమీరుద్దీన్, మేస్త్రి పాషా, సమీర్, గయాజ్, నవాజ్, సోనూ, అనిస్, ముబీన్, ఇర్ఫాన్, రిజ్వాన్ తదితరులతో పాటు ముస్లిం మతగురువులు, మతపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు



కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం/రాయపర్తి :** ప్రభుత్వ వైద్య సిబ్బంది విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని మందుల నిల్వలను తనిఖీ చేసి, గడువు తీరిన మందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మందులను సురక్షితంగా భద్రపరిచే తీరును పరిశీలించారు. ల్యాబొరేటరీలో మందుల నిలువ, ఇతర వైద్య సామాగ్రి గురించి ల్యాబ్ ఇన్‌చార్జిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్యసేవలు, అందుబాటులో ఉన్న మందులు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సిబ్బంది కొరతను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఆరోగ్య కేంద్రానికి సమస్యలతో వచ్చిన పెషేంట్‌లతో నేరుగా మాట్లాడి వారి మాటల్లో ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి వారి మాటల్లో తెలుసుకున్నారు. అనంతరం పల్లె దవాఖానను సందర్శించి చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ చంద్ర, ఆయుష్ మండల వైద్యాధికారిణి ఉషారాణి, గ్రామ సర్పంచ్ సహేంద్ర బిక్షపతి, తదితరులు, జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## కాంచీపురం సిబిఆర్ సిల్క్స్ ప్రారంభం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ చౌరస్తా సమీపంలోని స్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంచీపురం సిబిఆర్ సిల్క్స్ షాపింగ్ మాల్‌ను వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ప్రారంభించారు. సిబిఆర్ సిల్క్స్ సంస్థ యజమాని సి.భాస్కర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు మాట్లాడుతూ కాంచీపురం చీరలను అందుబాటు ధరల్లో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. సిబిఆర్ సిల్క్స్ సంస్థ యజమాని సి.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబంలోని ప్రతి ఒక్కరి అవసరాలకు అనుగుణంగా కొత్త డిజైన్లు, ప్రత్యేక కలెక్షన్లు, ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ 5వేల షాపింగ్‌పై ఐదు చీరలు, రూ.1 వెయ్యి షాపింగ్‌పై మూడు చీరలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్రైడల్ కలెక్షన్‌పై 30 శాతం వరకు రాయితీతో పాటు ప్రతి రూ.15వేల షాపింగ్‌పై ఐదు గ్రాముల వెండి నాణెం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి రూ.1500 షాపింగ్‌పై హ్యాండ్‌బ్యాగ్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. వినియోగదారులు స్టేషన్ రోడ్డు, చౌరస్తా, వరంగల్‌లోని కాంచీపురం సిబిఆర్ సిల్క్స్‌ను సందర్శించి ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిబిఆర్ సిల్క్స్ సంస్థ యజమాని సి.భాస్కర్‌రెడ్డి దంపతులు, వారి బంధువుల, స్నేహితులు, షాపింగ్‌మాల్ సిబ్బంది, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# యశోదలో అధునాతన ఆర్థోస్కోపీ వైద్యం : డాక్టర్ సురేష్ రావు



**ప్రజాపక్షం /కరీంనగర్ టౌన్:** కరీంనగర్ లోని రోగులకు మరింత మెరుగై న వైద్యం అందించేందుకు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో అధునాతన జాయింట్ కేర్ విభాగంలో భుజం, మోకాలి నొప్పులకు ఆర్థోస్కోపీ చికిత్సలను విస్తరించి నట్లు ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ సురేష్ రావు తెలిపారు. బుధవారం నగరంలోని యశోద మెడికల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చినన కోత శస్త్ర చికిత్సల ద్వారా కీళ్ల సమస్యలను ఖచ్చితంగా గుర్తించి చికిత్స చేయవచ్చునని తెలిపారు. పెన్సిల్ పరిమా ణంలో ఉండే ఆర్థోస్కోప్ పరికరంలోని హైడెఫినిషన్ కెమెరా సహాయంతో షర్ట్ గుండీ కంటే చిన్న రంధ్రం ద్వారా లోపలి క ణజాలాలను పరిశీలించి ఆపరేషన్ చేస్తారని పేర్కొన్నారు. దీనివల్ల నొప్పి చాలా తక్కువగా ఉండడం తోపాటు ఇన్‌ఫెక్షన్ ప్రమాదం తగ్గి రోగులు వేగ ంగా కోలుకుంటారని వివ రించారు. మిల్లీలీటర్ పరిమాణంలో ఉండే రం ధ్రాలతో కండరా లకుఎలాంటి గాయం కాదు. ఆపరేషన్ జరిగిన రోజే డి శ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లవచ్చని అన్నారు. కణజాలాలకు తక్కువ నష్టం జ రగడం వల్ల పెయిన్ కిల్లర్స్ అవసరం ఉండదని లైవ్ స్క్రీనింగ్ ద్వారా సాధారణ స్కాన్ లలో కానీ సమస్యలను గుర్తించవచ్చని తెలిపారు. రోటేటర్ కఫ్ టియర్స్, ల్యాబ్రల్ టియర్స్, ఇంపింజ్‌మెంట్, భుజం కీలు జారడం, ఫ్రోజె న్ షోల్డర్, మెనిస్కస్ టియర్, ఎసిఎల్, పిసిఎల్ పునర్మిర్మాణం విరిగిపోయి న చిన్న ఎముక ముక్కలు, కార్టిలేట్‌ను తొలగించడం, ప్రారంభ దశ ఆర్థరైటిస్ కోసం జాయింట్ డీబ్రైడ్‌మెంట్ యశోద హాస్పిటల్‌లో అత్యాధునిక సర్జికల్ టెక్నాలజీ మైక్రో, ఇన్స్ట్రుమెంట్స్‌తోపాటు అనుభవజ్ఞులైన స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు, ఫిజియోథెరపిస్టుల బృందం అందుబాటులో ఉందని వివరి ంచారు. మార్కెటింగ్ సిబ్బంది శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే స్థాయిలో ఎస్‌ఎన్‌ఆర్ స్పోర్ట్స్ అకాడమీ



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** విద్యార్థులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే స్థాయిలో ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయడం స్థానిక విద్యార్థుల అదృష్టమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో కోచ్ బొల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎన్ఆర్ టెన్నిస్, చెస్ స్పోర్ట్స్ అకాడమీని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ తో కలిసి అకాడమీని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ,ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చిన్న నాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచి, ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ అందిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. సుల్తానాబాద్ లో టే టెన్నిస్, చెస్ క్రీడకు ప్రత్యేకంగా అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీ ద్వారా స్థానిక విద్యార్థులు, యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ లభించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్న య్యగౌడ్ మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతి భను వెలికితీసేందుకు అకాడమీలు ఎంతో దోహదపడ తాయని అన్నారు. క్రీడలతోపాటు విద్యలోనూ రాణిం చేలా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. అకాడ మీని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, ఇండియన్ పబ్లిక్ పాఠ శాల చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోడం అజయ్, మున్సిపల్ కౌన్సిలర్లు వర ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్బాయి గౌడ్,గరిగె శ్రీనివాస్ నీరుకుళ్ల సర్పంచ్ సతీష్,ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్‌శెట్టి తిరుపతి, పీఈటీ కార్యదర్శి దాసరి రమేష్, కుమార్, కిషోర్, జగిత్యాల టెన్నిస్ కోచ్ శ్రీకాంత్, కరీంనగర్ టెన్నిస్ కోచ్ గౌతమ్‌రెడ్డి,పెద్దపల్లి జిల్లాటెన్నిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఇక్బాల్, కోశాధికారి గోపీకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్, వెంకటేష్, శేఖర్, విద్యార్థులు,క్రీడాకారులు,తల్లి దండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

### ఆగో మోర్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో బుర్ర సంతోష్ ఆధ్వ ర్యంలో నూతనంగా నెలకొల్పిన ఆగో మోర్ సూపర్ మార్కెట్‌ను ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యుడు చింత కుంట విజయ రమణారావు గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత గౌడ్లతో కలిసి ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచిం చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు తది తరులు పాల్గొన్నారు.

# నగరంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :**మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా నగ రంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను బుధవారం ముస్లింలు ఘనంగా నిర్వ హించారు. ఉదయం బొంబాయి స్కూల్లో ఆసారే ముబారక్ దర్శనం అనం తరం హుస్సేనీపుర బొంబాయి స్కూల్ నుంచి ఉదయం 10 గంటలకు మొదలైన ర్యాలీని మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు షరీదా బాబా, ప్రధాన కార్యదర్శి గులాం రబ్బానీ ఖాద్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం హిందూ ముస్లింల ఐక్యతను చాటుతూ గంగా జమున తెహజీబ్ను కాపాడటంలో ఎప్పుడు ముందుంటుందని అన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల :** దేవాలయాల అభివృ ద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకు ంటున్నదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కు మార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ని 12వ వార్డు ధరూర్ క్యాంప్‌లోని శ్రీ కోదండ రామాలయంలో టిటిడి నిధులు 10 లక్షలతో నిర్మించిన భజన మందిరాన్ని జగిత్యాల ఎ మ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగింద ని,ప్రజా సేవే భగవంతుని సేవగా భావిస్తాన్నా రు.పట్టణంలో అన్ని ఆలయాల అభివృద్ధికి ని ధులు మంజూరు చేయటం జరిగిందని,మన ధ ర్మాన్ని,సంస్కృతిని మనం కాపాడుకుని ఇతర మతాలను గౌరవించాలన్నారు.ఆలయాల్లో వి ఐపిలకే సేవలు కాకుండా సాధారణ భక్తులకు ఆలయాల్లో ప్రాధాన్యత కల్పించడం కమిటీబా ధ్యత అన్నారు.సర్వేజన సుఖినోభవంతు అనేది హిందూ ధర్మం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మెన్ వాణి శ్రీనివాస్,కమిషన ర్ సత్య ప్రణవ్,డిసిసిఅధ్యక్షులు గజంగి నంద య్య, కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచ ందర్ రావు,కౌన్సిలర్ ప్రశాంత్ రావు,కో ఆ ప్షన్ సభ్యులు గట్టు సతీష్ ,మాజీ మున్సిపల్ ర్మన్ గోలి శ్రీనివాస్,ఆలయ చైర్మెన్ హరీష్, క మిటి సభ్యులు ,మాజీ ఆలయ చైర్మెన్ నరేష్, మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు, నాయకులు,భక్తులు,అధికారులుపాల్గొన్నారు.

# బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు

* ఎండకు ఎండి.. వానకు తడుస్తూ గంటల తరబడి నిరీక్షణ* నాగేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ప్రయాణికుల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు* 'ప్రజాపక్షం'తో ప్రయాణికుల ఆవేదన



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం మంథని పెద్దపల్లి ప్రధాన రహదారిలోని నాగేపల్లి ఎక్స్ రోడ్ వద్ద బస్టాండ్ (బస్ షెల్టర్) లేకపోవ డంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు.బస్సులు వచ్చే వరకు గంటల తరబడి ఎండకు ఎండుతూ,వానకు తడుస్తూ రోడ్డు పక్కనే నిల్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.రవాణా సౌకర్యం కోసం చుట్టుపక్కల ఉన్న రాజాపూర్,ఆది వారంపేట,లద్నాపూర్, బేగంపేట, మచ్చు పేట,లక్కారం, సర్వారం, మైదంబండ తదితర గ్రామాల నుంచి నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు నాగే పల్లి ఎక్స్ రోడ్డుకు వస్తుంటారు. ఇక్కడి నుంచి హైదరాబాద్,కరీం నగర్, పెద్దపల్లి, మంథని, గోదావరిఖని, ఓడేడు, ముత్తారం వంటి ప్రాంతాలకు బస్సుల్లో రాకపోకలు సాగిస్తుంటారు. చుట్టు పక్కల గ్రామాలకు ఇది ప్రధాన కూడలి అయినప్పటికీ,ఇక్కడ ఏ ఒక్క వైపు కూడా కనీసం ప్రయాణికుల బస్సు షెల్టర్ లేదు.

**వృద్ధులు, మహిళల ఇబ్బందులు :** బస్టాండ్ లేకపోవడంతో ముఖ్యంగా మహిళలు,వృద్ధులు, చిన్న పిల్లలు గంటల తరబడి నిలబడలేక రోడ్డు పక్కనే నేలపై కూర్చుంటున్నారు.వర్షాకా లంలో తలదాచుకోవడానికి చోటు లేక చెట్ల కింద,దుకాణాల అరుగుల కింద ఆశ్రయం పొందుతున్నారు.ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందించి నాగేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద తక్షణమే బస్టాండ్ నిర్మించాలని ప్రయాణికులు,విద్యార్థులు ప్రజాపక్షం పత్రిక ద్వారా కోరుతున్నారు.

# గంటకు పదివేల ఇడ్లీలు,3000 దోసెలు సరే

మరి మధ్యాహ్న భోజన కార్మికుల పరిస్థితి ??



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఆధునిక టెక్నాల జీ అధునాతన పరికరాలు పేరుతో గం టకు పదివేల ఇడ్లీలు మూడువేల దోశలు అంటూ పెద్దపెల్లి జిల్లా మంథని మార్కె ట్ యార్డులో నెలకొల్పిన అధునాతన కిచెన్ టెక్నాలజీని ఎఐటియుసి స్వాగతి స్తుందని, టెక్నాలజీ వచ్చిందని మధ్యా హ్న భోజన కార్మికుల ఉపాధి భద్రతకు భంగం కలిగితే ఎఐటియుసి సమరసిల పోరాటాలకు వెళ్లాల్సి వస్తుందని ఎ ఐటియుసి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ స్పష్టం చేశా రు.మధ్యాహ్న భోజన కార్మికులను ఇంటికి పంపియ్యడానికి ప్రభుత్వం అ క్షయ ఫౌండేషన్ వారితో సీక్రెట్ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. యంత్రాలు వస్తే తప్పులేదు కానీ కార్మికుల కడుపు కొడితే ఉద్యమాలు త ప్పవని హెచ్చరించారు. మధ్యాహ్నం భోజనం కార్మికుల ఉపాధి భద్రతపై ప్రభుత్వం క్లారిటీ భరోసాఇవ్వాలని ప్రభుత్వాని కడారి సునీల్ డిమాండ్ చేశారు.

# రహదారులపై మురుగునీటి ప్రవాహం!



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం నగరపాల క 30వ డివిజన్ రామగుండం పట్టణంలోని టెంపుల్ రోడ్ సమీప గిర్నిగల్లీ దారికి ఇరువైపుల మురుగు కా లువ నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేశారు. దీం తో కాలువ నుంచి మురుగు నీరంతా రహదారులపైన పారుతోంది. రాకపోకలకు మురుగునీటిలోనే నడిచి వెళ్లాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. పాద చారులతోపాటు స్థానిక వ్యాపార, వ్యాణిజ్య దుకాణ దారులు, కాలనీవాసులు మురుగునీటి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమలు, ఈగ లతోపాటు పందులు సంచరించడంతో ఆనారోగ్యాల బారినపడ్తున్నామని అంటున్నారు. వార్డు బాటలో నగర మేయర్, కార్పొరేటర్, పారిశుద్ధ్య అధికారులు పరిశీలించిన సమస్య పరిష్కారం కావడంలేదంటు న్నారు. ప్రధాన రహదారికి మరొవైపున చికెన్ సెంటర్ వ్యర్థాలు, జలాలతో దుర్వాసన వస్తోందని భరించలే కుండా ఉందని వాపోతున్నారు. రహదారికి రెండువై పుల మురుగుకాలువలను అనుసంధానం చేసి నిర్మాణ పనులు తక్షణం పూర్తి చేయాలని ప్రజల పక్షాన స్థానిక నాయకుడు మాడిశెట్టి రవీందర్ నగర పాలక అధికారులను కోరుతున్నారు.

# ప్రేమ, దయ, కరుణ, సోదరభావమే ప్రవక్త మహమ్మద్ బోధనలు

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

* మిలాద్–ఉన్–నబీ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.సిపి



**ప్రజాపక్షం/ కరీంనగర్:** ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే పవిత్రమైన మిలాద్–ఉన్–నబీ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమి షనర్ గౌష్ ఆలం ముస్లిం సోదర సోదరీమణులకు శుభా కాంక్షలు తెలిపారు. కరీంనగర్‌లో నిర్వహించిన మిలాద్– ఉన్–నబీ ర్యాలీలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, సహనం, సోదరభావం వంటి గొప్ప విలువలను బోధించారని తెలిపారు. ఆయన అందించిన సందేశం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. హజ్రత్ మహమ్మద్ ప్రవక్త జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొందుతూ పరస్పర సామరస్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రేమ, కరుణ, సహనం, మానవతా విలువలను మరింతగా పెంపొందించుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. మిలాద్–ఉన్–నబీ పర్వ దినం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభా గ్యాన్ని నింపాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమి షనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకో వాలని వారు కోరారు.

# అర్హుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండాలి!




**ప్రజాపక్షం/గోదావరిఖని :** 'సర్' ఫేజ్2లో భాగంగా గోదావరిఖనిలో బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, నాయకులు దీపక్ రాథోడ్, ప్రభాకర్‌రెడ్డి, ఫహీంలు పాల్గొన్నారు. మన బూతులో మన ఓట్లను కాపాడుకుందామని, అర్హులదరి పేర్లు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హుల వివరాలు తొలగించి పారదర్శకంగా సర్ ప్రక్రియ పూర్తి చేయా లని, ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణు లకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటి మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కాంగ్రెస్ నగర అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు ఆవిష్కరణ




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహా సభలు సెప్టెంబర్ 6 నుంచి 8 వరకు కరీంనగర్ లో జరుగు తాయని సిద్దిపేట జిల్లాలోని విభాగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఎఐటియుసిజిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మ ణ్ పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో కార్మికులతో కలిసి వాల్ పోస్టర్లు విడుదల విడుదల చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..అధికారంలో ఉన్న ప్రభు త్వం 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటీకరణ ఎత్తివేయా లని, కనీస వేతనం 26000, సమాన పనికి సమాన వేత నం, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఇఎస్ఐ, గ్రా ట్యుటీలపై సీలింగును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చే శారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చే యాలని, హమాలి, భవన నిర్మాణ రంగం, ఆటో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకుఎఐటియుసి జాతీయ నాయకులు పాల్గొంటా రని జిల్లాలోని కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పి లుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు అందె అశోక్, పిట్ల మ ల్లేశం, కర్నాల చంద్రం, సహాయ కార్యదర్శి తపాస్ పల్లి బిక్ష పతి, గంగి రాజు, పట్టణ అధ్యక్షులు చెక్క ఐలయ్య, జిల్లా కోశాధికారి గోవిందారం బాలయ్య, జిల్లా నాయకులు కొరి మి మురళి, చింతమడక రాజు, భూమయ్య, బాలయ్య, సు దర్శన్, రమేష్, పర్షయ్య, బాబు, పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** రాష్ట్ర అభి వృద్ధి, పేదల సంక్షేమానికి కాం గ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుం డగా, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్న ట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్షా రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. అహ్మదీ పూర్‌లో బుధవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయించడంతో పాటు గజ్వేల్‌లో స్మార్ట్ రేషన్ కార్డు లను కౌన్సిలర్లు శ్రీనివాస్ గుప్త, గుంటుకు లక్ష్మి శ్రీని వాస్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, నేతలు అంజా గౌడ్, ప్రభాకర్, కరుణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, శివారెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, అజహర్, చెప్యాల శేఖర్ పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు అవస్థలు



**ప్రజాపక్షం /ముస్తాబాద్:** ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించరు. ఈ సందర్బంగా నాఫ్కోబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ యాప్ ద్వారా యూరియా అందుతుంది అని చెబుతున్న అధికారులు, రైతులు మాత్రం గంటల తరబడి ఫోన్‌లతో ప్రయత్నాలు చేస్తున్నప్పటికి యూరియా బ్యాగు లు అందుబాటులోకి రావడం లేదని తెలిపారు. స్మార్ట్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఫోన్ ఎలా వాడాలో రైతులకు అర్థం కావటం లేదు. రైతులు పంట నష్ట పోయి ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్ప డుతుంది అని తెలిపారు. సమస్య పై వెంటనే రైతులను ఇబ్బంది పెడుతున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించిలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏద్దండి నర్సింహా రెడ్డి, జిల్లా మాజీ కో అప్షన్ సభ్యులు సర్వర్ పాషా, రాచ మడుగు సంతోష్ రావు, గూడూరి భరత్, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, యూత్ అధ్యక్షులు మండల శీలం స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కోడె శ్రీనివాస్, సుంచ గణేష్, బి ఆర్ ఎస్ వి యూత్ ప్రశాంత్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలు ప్రపంచశాంతికి మార్గదర్శకాలు

సిద్దిపేటలో ముస్లింల భారీ శాంతి ర్యాలీ



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మహ మ్మద్ ప్రవక్త ప్రవచనాలు ప్రపంచ శాంతికి మార్గదర్శక లని సిద్దిపేట ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. మొహ మ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పుర స్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్ర ంలో బుధవారం హరికే తహఫుజె సున్నియత్ ఆధ్వర్యంలో ముస్లిం సోద రుల ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ నిర్వ హించారు. సిద్దిపేట పాత బస్ స్టాండ్ వద్ద ఉన్న మస్జీద్ నుండి ప్రారంభం అయినా ర్యాలీ మెదక్ రోడ్డు గుండా విక్టరీ టాకీస్ చౌరస్తా మీదుగా ఈద్గాహ మైదానం వద్ద ఉన్న ఇక్బాల్ మీనార్ వరకు కొనసాగింది. ఈద్గాహ మైదానం వద్ద ఉన్న జనుల్లా షా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థలతో ర్యాలీ ముగి సింది. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, వక్తలు మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త చేసిన ప్రవచనాలు ప్రపంచ శాంతికి మార్గదర్శకాలని తెలిపారు. మద్యం, డ్రగ్స్ లాంటి నిషేధిత పదార్థాలకు, వడ్డీలకు దూరంగా ఉండాలని సూచించారాన్నారు. మీ పక్కన ఉన్నవారు సంతోషంగా ఉంటేనే మీరు సంతోషంగా ఉన్నట్టు అని బోదించా రాన్నారు. నేటి యువత ఆయన చూపిన బాటలో నడవాలని అన్నారు. కార్యక్రమం లోముఫ్టీ వాహబ్ ఖాన్,ముఫ్టీ కరీంద్దీన్ పటేల్, అసిఫ్ మత పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజావాణితో మార్గం సుగమం

పొలానికి దారి సమస్యపై ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు ఈ నెల 3న ఫిర్యాదు

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సమస్యకు పరిష్కారం* దాదాపు 25 ఏండ్ల తరువాత పొలంలో నాట్లు

* పల్లి మండలం జిల్లెల్ల రైతు హర్షం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్న దా రి సమస్యకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహి ంచిన ప్రజావాణి మార్గం చూపింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తును వెంటనే సంబంధిత రెవెన్యూ అ ధి కారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించగా, ఎన్నో ఏండ్లుగా చూస్తున్న సమస్యకు మార్గం సుగమం అయ్యింది. ఏండ్ల తరబడిగా బీడుగా ఉన్న భూమిలో వరినాట్లు పడి పచ్చదనం.. ఆ కుటు ంబంలో సంతోషం నింపుతున్నది. ప్రజావాణిలో తమ సమస్యకు పరిష్కారం లభించడంతో ఆ రైతు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

**దశాబ్దాలుగా ఇబ్బందులు..**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సందిరి రాజుకు సర్వే నెంబర్ 173లో 2 ఎకరాల 20 గుంటల భూమి ఉంది. దాని వ ద్దకు వెళ్లేందుకు సరైన దారి లేక దాదాపు 25 ఏండ్లుగా ఇబ్బంది పడు తున్నారు. తన భూమిని బీడుగానే పెడుతున్నారు. తన ఇబ్బందిపై ఈ నెల 03వ తేదీన సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో నిర్వహించిన ప్రజావాణిలో రాజు కుటుంబ సభ్యులు వచ్చి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌కు విన్నవించారు. దీంతో వెంటనే స్ప ందించిన సమస్యను పరిష్కరించాలని తంగళ్ళపల్లి రెవెన్యూ అధికారు లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**నెరవేరిన కల.. నాట్లు**

జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా తంగళ్ళపల్లి మండల రెవె న్యూ అధికారులు జిల్లెల్ల గ్రామానికి చేరుకొని సందిరి రాజు తన పొలం వద్దకు చేరుకునేందుకు దారిని ఇప్పించారు. తన దారి సమస్య కు పరిష్కారం దొరకడంతో రాజు తన పొలాన్ని దున్ని సంతోషంగా వ రి నాట్లు వేశారు. దాదాపు 25 ఏండ్లుగా పడుతున్న ఇబ్బందిని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిష్కరించారని హర్షం వ్యక్తం చేశారు. జి ల్లా కలెక్టర్‌కు ఆ రైతు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోలీసులను ఆయుధంగా ఉపయోగిస్తున్న బిహార్ సర్కార్

**కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శ**



**న్యూఢిల్లీ:** బిహార్‌లో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళనలకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బుధవారం మద్దతు ప్రకటించారు. బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థులకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, జవాబుదారీతనం నుంచి తప్పించుకునేందుకు పోలీసులను ఆయుధంగా ఉపయోగిస్తోందని ఆయన ఆరోపించారు. పట్నాలో జరిగిన విద్యార్థుల ఆందోళనలో ఓ ఆరేళ్ల మురికివాడ బాలుడు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో రాహుల్ స్పందించారు. పట్నాలోని పునైచక్ ప్రాంతానికి చెందిన ఆదిత్య అనే బాలుడు ఆందోళనలో ధైర్యంగా, ఘాటుగా మాట్లాడుతున్న దృశ్యాలు వీడియోలో కనిపించాయి. అనంతరం పోలీసులు అతడిని అక్కడి నుంచి తీసుకెళ్లి తల్లిదండ్రులకు అప్పగించారు. విద్యార్థుల ఆందోళనలో పాల్గొన్నందుకు బాలుడిని పోలీసులు అరెస్టు చేశారంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. అయితే పోలీసులు ఆ ఆరోపణను ఖండించారు. బాలుడి భద్రత కోసమే కొంతసేపు పోలీస్ స్టేషన్‌లో ఉంచామని, అనంతరం ఇంటిపనులు చేసే అతడి తల్లికి అప్పగించామని తెలిపారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ హిందీలో చేసిన 'ఎక్స్' పోస్టులో బిహార్ విద్యార్థులు చాలా సూటిగా కొన్ని ప్రశ్నలు అడుగుతున్నారని పేర్కొన్నారు. నియామక పరీక్షల్లో అక్రమాలు ఎందుకు జరుగుతున్నాయని, ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. యువత భవిష్యత్తుతో చెలగాటం ఇంకా ఎంతకాలం కొనసాగుతుందని నిలదీశారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్సి) పరీక్షల వివాదం ఇప్పుడే మొదలైనది కాదని రాహుల్ అన్నారు. నియామక ప్రక్రియ, పరీక్ష విధానం, జాప్యం, పారదర్శకతపై విద్యార్థులు చాలాకాలంగా రోడ్డెక్కుతున్నారని చెప్పారు. వారికి సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం లాఠీలు, వాటర్ కెనాన్లను ప్రయోగిస్తోందని, విద్యార్థులను అదుపులోకి తీసుకుంటోందని విమర్శించారు. సివాన్‌లో ఆందోళనకారులపై ఎకె47తో కాల్పులు కూడా జరిగాయని ఆయన ఆరోపించారు. ఇది కేవలం పోలీసుల చర్యలకు సంబంధించిన విషయం కాదని, బిజెపి ప్రభుత్వ వైఖరికి సంబంధించిన అంశమని అన్నారు. సమాధానాలు చెప్పలేని ప్రభుత్వం జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి పోలీసులను ఆయుధంగా మార్చుకుంటోందని ఆరోపించారు. లాఠీలతో విద్యార్థుల గొంతుకలను అణలేరనే విషయాన్ని బిజెపి ప్రభుత్వం అర్థం చేసుకోవాలని రాహుల్ అన్నారు. భయపెట్టి యువత భవిష్యత్తును హరించలేరని పేర్కొన్నారు. బిహార్ విద్యార్థులు ప్రశ్నలు అడుగుతూనే ఉంటారని, ఇప్పుడు వారు సమాధానాలతో పాటు జవాబుదారీతనాన్ని కూడా కోరుతున్నారని చెప్పారు. కాగా, మంగళవారం పట్నాలో వేలాది మంది విద్యార్థులు బిహార్ పోలీసులతో తీవ్రంగా ఘర్షణ విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి నివాసానికి తమ సమస్యలను వివరించేందుకు ర్యాలీగా వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళనకారులు రాళ్లు రువ్వగా, పోలీసులు వాటర్ కెనాన్లు, లాఠీచార్జ్ ప్రయోగించారు. వచ్చే నెల బిపిఎస్‌సి నిర్వహించనున్న ఉపాధ్యాయ నియామక పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థుల్లో ఎక్కువ మంది ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్ విధానంలో కాకుండా రాత పరీక్షను ఒకే దశలో నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

## సుప్రీంకోర్టు ప్రత్యేక లోక్ అదాలత్

# దశాబ్దాలనాటి పలు కేసులకు పరిష్కారం




**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పలు వివాదాలకు పరిష్కారం లభించింది. ఇందులో 47 ఏళ్ల కౌలు వివాదం, 1978లో ప్రారంభమైన వాణిజ్య వివాదం, అయోధ్యలోని ఆస్తి వివాదం ఉన్నాయి. దుబాయ్‌లో ఉన్న ప్రతివాది డిజిటల్‌గా సంతకం చేసిన ఒప్పందాన్ని పంపడంతో అయోధ్య కేసు పరిష్కారమైంది. అధికారిక గణాంకాల ప్రకారం సుప్రీంకోర్టులో 96,000కు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 10,000కు పైగా కేసులు పదేళ్లకు పైగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయి. 'సమాధాన్ సమారోహ్ 2026'లో భాగంగా ఆగస్టు 21 నుంచి 23 వరకు మూడు రోజులపాటు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. మొత్తం 3,285 కేసులను విచారణకు జాబితా చేయగా, 1,664 కేసులకు పరిష్కారం లభించింది. మధ్యవర్తిత్వం ద్వారా మరో 48 కేసులు పరిష్కారమయ్యాయి. మొత్తంగా 1,712 కేసులను పరిష్కరించగా, రూ.240.94 కోట్లను సంబంధిత పక్షాలకు చెల్లించారు. 1978 నాటి వాణిజ్య వివాదం ఈ కార్యక్రమంలో ముఖ్యమైన పరిష్కారాల్లో ఒకటి. సౌదీ అరేబియాకు చెందిన ఎఎల్ ముస్తానీర్ ఎస్టాబ్లిష్మెంట్ ఫర్ ట్రేడ్, సిండికేట్ బ్యాంక్ మధ్య ఈ వివాదం ఏర్పడింది. 2,000 మెట్రిక్ టన్నుల ఎంఎస్ రౌండ్ బార్లను సుమారు 6.8 లక్షల అమెరికన్ డాలర్లకు సరఫరా చేయాలన్న ఆర్డర్‌కు సంబంధించిన వ్యవహారం ఇది. ఢిల్లీ హైకోర్టు మీదుగా కేసు సుప్రీంకోర్టుకు చేరింది. 2017లో సుప్రీంకోర్టులోకి వచ్చిన ఈ వివాదాన్ని 'సమాధాన్ సమారోహ్'లో పరిష్కారానికి ఎంపిక చేశారు. ఈ ఏడాది జూలైలో మధ్యవర్తిత్వం ప్రారంభించి, సుదీర్ఘ చర్చల అనంతరం ఇరు పక్షాలు అంగీకారానికి వచ్చాయి. నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించడంతో దాదాపు ఐదు దశాబ్దాల వివాదానికి ముగింపు పలికారు. అయోధ్య వ్యవసాయ భూమికి సంబంధించిన మరో పాత వివాదాన్ని సాంకేతికత సాయంతో పరిష్కరించారు. ఆస్తి విభజనపై భారతదేశంలో ఉన్న పక్షాలు జిల్లా న్యాయ సేవల సంస్థ ద్వారా చర్చలు జరిపాయి. దుబాయ్‌లో నివసిస్తున్న ప్రతివాది మహ్మద్ తౌసిఫ్ నేరుగా హాజరు కాలేకపోయారు. దీంతో ఆయన దుబాయ్‌లో హిందీలో రూపొందించిన పరిష్కార ఒప్పందాన్ని ప్రింట్ తీసుకుని సంతకం చేసి, స్కాన్ చేసిన ప్రతిని వాట్సాప్ ద్వారా భారత్‌లోని తన న్యాయ ప్రతినిధులకు పంపించారు. ఒప్పందం ప్రకారం ఉత్తర భాగంలోని ఆస్తిలో అప్పీలుదారులకు 53 శాతం, దక్షిణ భాగంలో ప్రతివాదులకు 47 శాతం వాటా లభిస్తుంది. పశ్చిమ భాగంలోని మార్గాన్ని ఇరు పక్షాలు ఉమ్మడిగా ఉపయోగించుకోవాలని కూడా అంగీకరించాయి. జైపూర్‌లోని ఓ దుకాణానికి సంబంధించిన 47 ఏళ్ల కౌలు వివాదానికి కూడా తెరపడింది. ఈ వివాదం 1952 నాటి కౌలు వ్యవహారంతో మొదలైంది. 1979లో యజమాని ఖాళీ చేయించేందుకు న్యాయపరమైన చర్యలు ప్రారంభించగా, 2017లో కేసు సుప్రీంకోర్టుకు చేరింది. 2003లో దుకాణాన్ని అప్పీలుదారుకు విక్రయించేందుకు యజమాని అంగీకరించి, కొంత మొత్తాన్ని తీసుకున్నప్పటికీ మరో రెండు దశాబ్దాలకు పైగా వివాదం కొనసాగింది. చివరకు డీఎల్ఎస్ఏ జైపూర్ మధ్యవర్తిత్వంతో ఇరు పక్షాలు అంగీకారానికి వచ్చాయి. నిర్ణయించిన మొత్తానికి దుకాణాన్ని విక్రయించేందుకు ప్రతివాది అంగీకరించారు. ఇరు వర్గాల సమ్మతిమీద ఆధారపడిన వివాద పరిష్కారం వల్ల న్యాయవ్యాజ్యాల సమయం, ఖర్చు తగ్గడంతో పాటు పక్షాలకు స్పష్టత, తుది పరిష్కారం లభిస్తాయని సుప్రీంకోర్టు పేర్కొంది. తద్వారా పెండింగ్ కేసుల సంఖ్య తగ్గి, న్యాయస్థాన సమయం కూడా ఆదా అవుతుందని తెలిపింది.

## డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నియామక పరీక్ష

# ప్రశ్నాపత్రం రూ.40 లక్షలకు విక్రయం!

**విపక్ష పార్టీ ఆరోపణ.. పరీక్ష రద్దు**



**ముంబై :** మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపిఎస్సి) మార్చిలో నిర్వహించిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ (గ్రూప్ 'బి' నియామక పరీక్ష ప్రశ్నపత్రాన్ని అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.40 లక్షలకు విక్రయించారని ఎన్‌సిపి (ఎస్‌పి) ఎమ్మెల్యే రోహిత్ పవార్ బుధవారం ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, పరీక్షలో అక్రమాలు జరిగాయన్న ప్రాథమిక విచారణ అనంతరం ఆహార, ఔషధ పరిపాలన శాఖలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గ్రూప్‌బీ పోస్టుల నియామక ప్రక్రియను ఎంపిఎస్సి రద్దు చేసింది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఒక అభ్యర్థికి పరీక్షకు ముందే ప్రశ్నపత్రం అందినట్లు, దాని ద్వారా అతడు ప్రయోజనం పొందినట్లు తేలిందని కమిషన్ తెలిపింది. ఈ అంశం తీవ్రతను పరిగణనలోకి తీసుకుని మొత్తం నియామక ప్రక్రియను రద్దు చేసినట్లు పేర్కొంది. ఇలావుంటే, తనకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఏజెంట్ల నెట్‌వర్క్ ద్వారా ప్రశ్నపత్రాన్ని ఒక్కొక్కరికి రూ.40 లక్షలకు విక్రయించారని రోహిత్ పవార్ ఆరోపించారు. ఈ విషయంపై కమిషన్‌కు కూడా సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రశ్నపత్రం లీకైనట్లు దర్యాప్తులో నిర్ధారణ అయినప్పుడు, అది ఒక్క విద్యార్థి వద్ద మాత్రమే ఎలా ఉందన్న కమిషన్ వివరణను ఆయన ప్రశ్నించారు. ఈ లీకేజీ కమిషన్ విశ్వసనీయతకు సంబంధించిన తీవ్రమైన అంశమని పేర్కొన్న పవార్, ఎంపిఎస్‌సి చైర్మన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విశ్వసనీయత కలిగిన వ్యక్తిని కొత్త చైర్మన్‌గా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాధారణ పరిపాలనా శాఖ మంత్రి ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేసి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇలావుంటే, బిజెపి ఎమ్మెల్యే అభిమన్యు పవార్ మాట్లాడుతూ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ 2025 పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీపై తాను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిశానని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించి, సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై త్వరగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు

## ఎపి ప్రభుత్వం చతుర్విధ వ్యూహం

**అమరావతి:** ఈ ఏడాది ఖరీఫ్ పంటలపై ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చతుర్విధ వ్యూహాన్ని అమలు చేస్తోందని వ్యవసాయ శాఖ బుధవారం తెలిపింది. నీటి నిర్వహణ, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయం, అనుబంధ రంగాల రక్షణ, పంటల బీమాపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. రాష్ట్ర జనాభాలో 62 శాతం మంది వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారని శాఖ తెలిపింది. 2025–26లో రాష్ట్ర ఆహారధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో 237 లక్షల టన్నులకు చేరినట్లు అంచనా వేసింది. ఈ రంగాన్ని ఎల్‌నినో ప్రభావం నుంచి రక్షించడం అత్యంత ప్రాధాన్యమని పేర్కొంది. ఎల్‌నినో కారణంగా రుతుపవనాలు బలహీనపడటం, ఆలస్యం కావడం లేదా అస్థిరంగా సాగడం వల్ల వర్షాధార ఖరీఫ్ పంటలపై ప్రభావం పడే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ వివరించింది. ఈ ఏడాది జూన్ 1 నుంచి ఆగస్టు 25 వరకు ఏపీలో సాధారణం కంటే 51 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా లోటు 13 శాతంగా ఉంది. రాష్ట్రంలోని మొత్తం 28 జిల్లాల్లోనూ వర్షపాతం లోటు నమోదైంది. రాష్ట్రంలోని 8,489 రైతు సేవా కేంద్రాలను ప్రమాద స్థాయి ఆధారంగా వర్గీకరించగా, ప్రస్తుతం 1,357 కేంద్రాలు అధిక ప్రమాదం, 2,077 కేంద్రాలు మధ్యస్థ ప్రమాదం కింద ఉన్నాయి. నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో ముందుగానే రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేసి సాగును ప్రోత్సహిస్తున్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహిస్తున్నారు. ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్, విత్తన పెల్లెటింగ్ కార్యక్రమాల ద్వారా 23 లక్షల మంది రైతులను, 25 లక్షల ఎకరాలను కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు 16.3 లక్షల మంది రైతులు, 18.2 లక్షల ఎకరాలు ఈ కార్యక్రమం పరిధిలోకి వచ్చాయి. ఆగస్టు 7న ప్రభుత్వం 'రైతన్న మీకోసం–ఎల్‌నినో ప్రభావ నివారణ కార్యాచరణ ప్రణాళిక–ఖరీఫ్ 2026'ను ప్రారంభించింది. 18,513 గ్రామాల్లోని ప్రతి రైతు, ప్రతి వ్యవసాయ భూమికి చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. లక్ష్యంగా పెట్టుకున్న 2.7 కోట్ల వ్యవసాయ క్షేత్రాల్లో 2.6 కోట్ల క్షేత్రాలను ఇప్పటికే సర్వే చేశారు. పంటల ఆరోగ్య పరిశీలనలో 14.3 లక్షల ఎకరాల్లో వివరాలను నవీకరించగా, 1.1 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం నమోదైంది. ఇందులో 87,686 ఎకరాల్లో తేమ ఒత్తిడి, 15,250 ఎకరాల్లో పంట వాడిపోవడం, 3,731 ఎకరాల్లో పంట ఎండిపోవడాలను గుర్తించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. పంటలకు ప్రాణదాయక నీటిపారుదల, రక్షణాత్మక మందుల పిచికారీ, మల్చింగ్, పోషకాలు, సస్యరక్షణ చర్యలు, స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలు, అవసరమైన చోట తిరిగి విత్తడం వంటి చర్యలను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఉపగ్రహ ఆధారిత పంట ఆరోగ్య అంచనాలతో పాటు వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ ద్వారా సాంకేతికతను వినియోగిస్తోంది. ఈ సీజన్‌లో రైతులకు 189 లక్షల ఎస్ఎంఎస్ సలహాలు పంపినట్లు శాఖ తెలిపింది. తోటలు, పశుసంవర్ధక, మత్స్య, పట్టు పరిశ్రమలకు కూడా సూక్ష్మ నీటిపారుదల, వ్యవసాయ చెరువులు, కరువు నిర్వహణ, వాతావరణ అనుకూల సాంకేతికత, వ్యాధుల పర్యవేక్షణ, కరువును తట్టుకునే వంగడాల వంటి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## యుడిఎఫ్ నేతల నిరాహార దీక్ష

**మంగళూరు ప్రాంతాన్ని పాలక్కాడ్ రైల్వే డివిజన్ నుంచి బదిలీ చేయడంపై ఆందోళన**




**పాలక్కాడ్:** మంగళూరు ప్రాంతాన్ని, ఉల్లాల్ సహా, దక్షిణ రైల్వేలోని పలక్కాడ్ డివిజన్ నుంచి నైరుతి రైల్వేలోని మైసూరు డివిజన్‌కు బదిలీ చేయాలన్న రైల్వే బోర్డు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ యుడిఎఫ్ నేతలు బుధవారం పాలక్కాడ్‌లో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. అక్టోబర్ 1 నుంచి ఈ బదిలీ అమల్లోకి రానుంది. యుడిఎఫ్ ఎంపీలు కె. సుధాకరన్, వి.కె. శ్రీకందన్, ఎం.కె. రాఘవన్, ఇటి మహ్మద్ బషీర్, బెన్నీ బెహనాన్, డీన్ కురియాకోస్, షాఫీ పరంబిల్, రాజ్‌మోహన్ ఉన్నితాన్ దీక్షలో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు సన్నీ జోసెఫ్, కేప తులసి, పాలక్కాడ్ ఎమ్మెల్యే రమేశ్ పిషారోడి, స్థానిక సంస్థల యుడిఎఫ్ ప్రతినిధులు కూడా పలక్కాడ్ డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం ఎదుట జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు. మంగళూరు ప్రాంతాన్ని పలక్కాడ్ డివిజన్ నుంచి బదిలీ చేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. సత్యాగ్రహాన్ని ప్రారంభించిన కెపిసిసి అధ్యక్షుడు, మంత్రి సన్నీ జోసెఫ్ మాట్లాడుతూ, పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే కేంద్రం రహస్యంగా ఈ నిర్ణయం తీసుకుందని, ఇది కేరళం ప్రజలకు తీవ్ర ద్రోహమని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా అర్ధరాత్రి నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదన్నారు. కేంద్రం కేరళ అభివృద్ధిని దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఐయుఎంఎల్ నేత, పార్లమెంటు సభ్యుడు ఇటి మహ్మద్ బషీర్ మాట్లాడుతూ కేంద్రం కేరళపై కక్ష సాధిస్తోందని విమర్శించారు. ఎంపి శ్రీకందన్ కూడా కేరళను కేంద్రం నిరంతరం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి విడి సతీశన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసి రైల్వే బోర్డు నిర్ణయాన్ని నిలిపివేసి, రాష్ట్ర ప్రభుత్వం, ఇతర భాగస్వాములతో చర్చించిన తర్వాత పునఃపరిశీలించాలని కోరారు. ఈ నిర్ణయం ఉత్తర కేరళ రైల్వే మౌలిక సదుపాయాలు, అభివృద్ధిపై దీర్ఘకాల ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. మంగళూరు దశాబ్దాలుగా పలక్కాడ్ డివిజన్‌లో అంతర్భాగంగా ఉందని సతీశన్ తెలిపారు.

# చండీగఢ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'చక్కెర లంగర్'

**ద్రవ్యోల్బణంపై కేంద్రాన్ని విమర్శిస్తూ నిరసన**

**చండీగఢ్:** నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ చండీగఢ్ కాంగ్రెస్ బుధవారం ఆందోళన నిర్వహించింది. పేదలు, అవసరమైన వారికి చక్కెర ప్యాకెట్లను పంపిణీ చేస్తూ 'చక్కెర లంగర్' ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ భవన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి చండీగఢ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హెచ్ఎస్ లక్కీ నాయకత్వం వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెరుగుతున్న ద్రవ్యోల్బణం భారాన్ని సామాన్య ప్రజలపై మోపుతోందని లక్కీ ఆరోపించారు. ఆందోళనలో భాగంగా 500 చక్కెర ప్యాకెట్లను పేదలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో కిలో చక్కెర సుమారు రూ.45కు లభించేదని, ప్రస్తుతం రూ.70 నుంచి రూ. 75లకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఆవాల నూనె, రిఫైన్డ్ నూనె, పప్పులు, ఇతర నిత్యావసర ఆహార పదార్థాల ధరలు కూడా నిరంతరం పెరుగుతున్నాయని లక్కీ అన్నారు. దీంతో కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై అదనపు భారం పడుతోందని చెప్పారు. ద్రవ్యోల్బణం సామాన్యుల జీవనాన్ని తీవ్రంగా దెబ్బతీసిందని, పేద, మధ్యతరగతి కుటుంబాలు రోజువారీ వంటింటి ఖర్చులను నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నాయని ఆయన అన్నారు. నిత్యావసరమైన చక్కెర ధర భారీగా పెరగడం ద్రవ్యోల్బణంపై ప్రభుత్వానికి నియంత్రణ లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నదని విమర్శించారు. రాబోయే రోజుల్లో చండీగఢ్‌లోని వివిధ ప్రాంతాల్లో ఇలాంటి 'లంగర్' కార్యక్రమాలను నిర్వహిస్తామని లక్కీ తెలిపారు. ఉల్లిపాయలు, టమాటాలు, ఆవాల నూనె, రిఫైన్డ్ నూనె, పప్పులను కూడా పంపిణీ చేస్తూ ధరల పెరుగుదలపై ప్రజల దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ప్రజల వంటింటి ఖర్చులపై భారం పెంచడాన్ని సహించబోమని ప్రభుత్వానికి ఈ కార్యక్రమం ద్వారా సందేశం పంపామని లక్కీ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని వెంటనే అదుపులోకి తీసుకుని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ఏకపక్ష విధానాల వల్ల ఏర్పడుతున్న ఆర్థిక భారం క్రమంగా సామాన్య ప్రజలపై పడుతోందని ఆయన ఆరోపించారు. ఆదాయాలు పెద్దగా పెరగకపోయినా ఆహారం, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో ప్రజల ఆర్థిక పరిస్థితి మరింత కష్టతరమవుతోందని పేర్కొన్నారు.

# కోటాలో నీట్ అభ్యర్థిని ఆత్మహత్య!

**ఈ ఏడాది ఎనిమిదో ఘటన**

**కోటా (రాజస్థాన్):** రాజస్థాన్‌లోని కోటాలో 20 ఏళ్ల నీట్ అభ్యర్థిని ఖుష్బూ పటేల్ మంగళవారం రాత్రి తన అద్దె గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మధ్యప్రదేశ్‌కు చెందినఆమె వైద్య ప్రవేశ పరీక్షకు రెండోసారి సిద్ధమవుతున్నది. కున్హాడీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ల్యాండ్‌మార్క్ సిటీలో ఈ ఘటన జరిగింది. ఖుష్బూ చెల్లెలు ఖుషి పటేల్ కూడా కోటాలో జెఇఇ పరీక్షకు సిద్ధమవుతున్నారు. మంగళవారం రాత్రి తరగతులు ముగించుకుని ఇంటికి వచ్చిన ఆమెకు తలుపు లోపలి నుంచి తాళం వేసి కనిపించింది. పలుమార్లు తలుపు తట్టినా స్పందన రాకపోవడంతో స్నేహితులు, సెక్యూరిటీ సిబ్బంది, పొరుగువారి సహాయం తీసుకున్నారు. తాళాలు తెరిచిన తర్వాత ఖుష్బూ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించారు. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనాస్థలంలో ఎలాంటి సూసైడ్ నోట్ లభించలేదని పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదన్నారు. అయితే గతంలో నీట్ యుజి పరీక్షలో సుమారు 450 మార్కులు రావడంతో ఖుష్బూ తీవ్ర ఒత్తిడికి గురైనట్లు పోలీసులు తెలిపారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవేశ్ భరద్వాజ్ ఆమె రెండోసారి నీట్‌కు సిద్ధమవుతున్నదిని, గత పరీక్ష ఫలితంపై ఒత్తిడిలో ఉన్నట్లు సమాచారం ఉందని చెప్పారు. ఖుష్బూ తాత దేశ్‌రాజ్ పటేల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# మాచేంద్రనాథన్ కమిటీ నివేదికను విడుదల చేయాలి

**సిపిఐ (ఎం) డిమాండ్**

**చెన్నై:** పరందూర్‌లో ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్ విమానాశ్రయ సాధ్యాసాధ్యాలు, ప్రజల అభ్యంతరాలను పరిశీలించేందుకు గత డిఎంకె ప్రభుత్వం ఏర్పాటు చేసిన మాచేంద్రనాథన్ కమిటీ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కె. షణ్ముగం డిమాండ్ చేశారు. ఈనెల 26 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ప్రజా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన బుధవారం చెన్నైలో విలేకరులతో మాట్లాడారు. కమిటీ నివేదిక సమర్పించి చాలాకాలమైనప్పటికీ దాన్ని ఎందుకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని ప్రశ్నించారు. నివేదికను దాచిపెట్టడం వెనుక ఉద్దేశం ఏమిటని నిలదీశారు. నివేదికలో కమిటీ చేసిన సిఫారసులు తమిళనాడు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. చెన్నైలో పెరుగుతున్న ప్రయాణికులు, సరకు రవాణా అవసరాలను తీర్చేందుకు రెండో విమానాశ్రయం అవసరమని పార్టీ భావిస్తోందని షణ్ముగం చెప్పారు. అయితే పరందూర్‌లో విమానాశ్రయం నిర్మాణాన్ని మాత్రం వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. దీనివల్ల కీలకమైన జలవనరులు, బహుళ పంటలు పండించే సారవంతమైన వ్యవసాయ భూములు నష్టపోతాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు సేకరించిన భూములను రైతులకు తిరిగి అప్పగించాలని కోరారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం సేకరించిన భూమిని నిర్ణీత సమయంలో నిర్దేశిత ప్రయోజనానికి వినియోగించకపోయినా, ప్రాజెక్టును విరమించుకున్నా భూమిని రైతులకు తిరిగి ఇవ్వాలని అన్నారు. పరందూర్ గ్రీన్‌ఫీల్ విమానాశ్రయ ప్రాజెక్టును విరమించి, ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని గుర్తిస్తామని ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ సోమవారం ప్రకటించిన విషయం తెలిసిందే. బెంగళూరు–చెన్నై జాతీయ రహదారికి సమీపంలో ఉన్న పరందూర్ శ్రీపెరంబుదూర్‌కు సుమారు 28 కిలోమీటర్ల దూరంలో ఉంది.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 702/2025 in
O.S. No.200/2018
Between:
Mandavilli Satyanarayana Murthy and two others
...Petitioners/ Plaintiffs
AND
Mandavilli Krishna and Others
...Respondents/ Defendants
20: Drakshavarapu Posi Ratnam @ Beby, W/o. D.Ranganadham, Hindu, aged 50 years, resident of Kamalapuram, Warangal Dist.,
...20 Respondent/ Defendant
పై నెంబరు పిటిషన్‌లో20 రెస్పాండెంటు/ డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 31-8-2026 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
సలాది శ్రీనివాసరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
26-8-2026 సెల్:9849197731

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 194 OF 2026
Between:-
M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its Foreman cum Legal Managar,
.....Disputant
VERSUS
P.PRASHANTH KUMAR & OTHERS
......Opponents
2. Vengal Shyamkumar S/O Shankar Lingam Aged About 49 Years Occ: Teacher MPP Venkateshwarapily. R/O. H.No. 4-19. Rangaiahpally, Regonda.
4. Ellanki Sandeep S/O Ravinder Aged About 39 Years Occ:Business.R/O.H.No.6-479,Near Fire Station,Parkal.
5. Chepyala Rajireddy S/O Ila Reddy Aged About 45 Years Occ: Doctor. R/O. H.No. 3-53/7, Laxmajipally, Jammikunta.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. 11.09.2026 for your appearance. On that day you have you appear in person at 11-00 a.m before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/
DEPUTY REGISTRAR OF CHITS
WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 187 OF 2026
Between:-
M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its Foreman cum Legal Managar,
.....Disputant
VERSUS
J.MALLAIAH & OTHERS
......Opponents
1. Janga Mallaiah S/O Shankaraiah Aged About 49 Years Occ: Driver TSRTC. R/O. H.No. 1-200, Duggondi, Nachinapally, Warangal.
3. Boora Nagarjuna S/O Nageshwar Rao Aged About 37 Years Occ: Lineman. R/O. H.No. 1-189, Muthojipet, Narsampet, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. 11.09.2026 for your appearance. On that day you have you appear in person at 11-00 a.m before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/
DEPUTY REGISTRAR OF CHITS
WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 188 OF 2026
Between:-
M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its Foreman cum Legal Managar,
.....Disputant
VERSUS
A.NITHIN & OTHERS
......Opponents
3. Darna Arunkumar S/O Rajesham Aged About 38 Years Occ: Docter (Vajra Hospital). R/O. H.No. 7-53, Mulkanoor, Karimnagar.
4. Veeramalla Srikanth Reddy S/O Raji Reddy Aged About 36 Years Occ: Police Constable. R/O. H.No. 2-145, Jadalpet, Mdl: Chityala, Warangal.
1. Adepu Lalitha W/O Manohar Aged About 58 Years Occ: Business. R/O. H.No. 3-5-96/2, Tailor Street, Hanamkonda.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. 11.09.2026 for your appearance. On that day you have you appear in person at 11-00 a.m before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/
DEPUTY REGISTRAR OF CHITS
WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 189 OF 2026
Between:-
M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its Foreman cum Legal Managar,
.....Disputant
VERSUS
P.RAKESH & OTHERS
......Opponents
1. Putta Rakesh S/O Bikshapathi Aged About 33 Years Occ:Pvt Employee. R/O. H.No. 2-37/1, Mukundumpuram, Chennaraopet.
2. Kona Venkataramana D/O Venkanna Aged About 57 Years Occ: Sr.Tech at ICMR NIN. R/O. P.No.25, Swaroopnagar, Uppal, Rangareddy.
3. Pogula Deveraj S/O Jacob Aged About 48 Years Occ:PT.(BPO) at Ex.Eng Mission Bhagiratha. R/O. H.No. 22-1-322, Deshaipet, Warangal.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. 11.09.2026 for your appearance. On that day you have you appear in person at 11-00 a.m before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/
DEPUTY REGISTRAR OF CHITS
WARANGAL.

BEFORE THE HON'BLE CHIT ARBITRATOR
THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL
ABR. NO. 193 OF 2026
Between:-
M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its Foreman cum Legal Managar,
.....Disputant
VERSUS
G.SHIVA & OTHERS
......Opponents
3. Elugu Srinivas S/O Sriramulu Aged About 49 Years Occ: Chainman MPSU KUDA Hanmkonda. R/O. H.No. 16-8-652, Labour Colony, Warangal.
1. Kandibanda Ratnakumari D/O Parsi Venkateshwarlu Aged About 42 Years Occ: DTCPO-Director & Towen country Planinng. R/O. H.No. 5-11/25/S/304, Royal Enclave, Naimnagar, Near Tejaswini School, Hanamkonda.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. 11.09.2026 for your appearance. On that day you have you appear in person at 11-00 a.m before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
CHIT ARBITRATOR/
DEPUTY REGISTRAR OF CHITS
WARANGAL.

# పాకిస్థాన్ 'పిమ్స్' ప్రసూతి వార్డులో అగ్ని ప్రమాదం

- 14 మంది శిశువులు ఆహుతి
- సహాయం కోసం అనేక గంటలు ఎదురుచూపులు



**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ ఆసుపత్రి ప్రసూతి వార్డులో బుధవారం భారీ అగ్నిప్రమాదం చెలరేగింది. ఈ ప్రమాదంలో 14 మంది శిశువులు అగ్నికి ఆహుతయ్యారు.ఇస్లామాబాద్‌లోని ప్రభుత్వ అధీనంలో ఉన్న అతి పెద్ద పాకిస్థాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(పిమ్స్) ఆసుపత్రిలోని ఒక గైనకాలజీ విభాగం ప్రసూతి వార్డులో బుధవారం ఉదయం ఏడు గంటలకు ఈ విషాద ఘటన సంభవించింది. అప్పుడే ప్రసవం జరిగిన తల్లులు కూడా ఈ వార్డులో ఉన్నారు. ఈ ప్రమాదం జరిగిన తర్వాత సహాయంకోసం ఆర్తనాదాలు చేస్తూ తల్లిదండ్రులు అనేక గంటలసేపు ఎదురుచూశారు. వారు నిరాశానిసస్పృహలకు గురయ్యారు. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఆ తర్వాత ప్రభుత్వం కదిలింది. ఒక ఎయిర్ కండిషనర్ యూనిట్ నుండి మంటలు చెలరేగినట్లు ప్రత్యక్ష సాక్ష్యులు చెప్పారు. నాలుగు గంటల తర్వాత గానీ పోలీసులు ఘటనా స్థలం వద్దకు చేరుకోలేదని బాధిత బంధువులు రోదిస్తూ చెప్పారు.

ఈ విభాగంలో 15 మంది శిశువులు ఉండగా వైద్యులు కేవలం ఒక్క శిశువును మాత్రమే కాపాడగలిగారని పిమ్స్ ప్రతినిధి డాక్టర్ అనీజా జలీల్ డాన్ చెప్పారు.ఈ ఘటనపై విచారణ చేసేందుకు డిప్యూటీ కమీషనర్ జనరల్ నేతృత్వంలో ఒక అధికారిని నియమించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. విద్యుదాఘాతం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని, వార్డులో ఆక్సిజన్ లైన్లు ఉండటం వల్ల మంటలు శరవేగంగా వ్యాపించాయని పాకిస్థాన్ పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి తారిఖ్ ఫజల్ చౌధురి మీడియాకు చెప్పారు. విచారణ కొనసాగుతోందని, ఈ ఘటనకు బాధ్యులైనవారిని వదిలిపెట్టబోమని, కఠినంగా శిక్షిస్తామని ఆయన చెప్పారు. 14 గంటల్లో విచారణ జరిపి నివేదికను ప్రధానమంత్రి సమర్పిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా, ఈ ఘటనపై చర్చించేందుకు పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేస్తూ, తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై క్షుణ్ణంగా విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటించింది. అదేవిధంగా దేశాధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ఒక ప్రకటన విడుదల చేస్తూ నవజాత శిశువుల మరణాలు భర్తీచేయలేమని, తల్లితండ్రులకు తీవ్రమైన కడుపుకోత కలుగుతుందని విచారం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# అమెరికా ఏకపక్ష చర్యలు తిరస్కరించండి


## ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ పిలుపు



**న్యూయార్క్:** అమెరికా అనుసరిస్తున్న ఏకపక్ష బలవంతపు చర్యలను అన్ని దేశాలు తిరస్కరించాలని ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ ప్రతినిధి పిలుపు ఇచ్చారు. ప్రపంచస్థానిక ఆహార సంక్షోభాలను తగ్గించడంలో భద్రతామండలి పాత్ర అనే అంశంపై ఇరాన్ రాయబారి ఘోలమ్ హొస్సేన్ దర్జీ మాట్లాడుతూ, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి సార్వభౌమాధికారాలను ధిక్కరించేవిధంగా అమెరికా విధిస్తున్న బలవంతపు,ఏకపక్ష విధానాలను ప్రపంచ దేశాలు తిరస్కరించాలని కోరారు. 2018 లో భద్రతామండలి చేసిన 2417 తీర్మానం ప్రకారం ఆకలితో ఏ దేశం ఉండకూడదని, కానీ ఆకలితో అలమటించేట్టు చేయడం ఒక యుద్ధవ్యూహంగా మారిందని,కానీ గాజాలో అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి దురాక్రమణ దేశాలు ప్రజల హక్కులను తిరస్కరించి వారిని ఆకలితో మాడిపోయేట్టు చేస్తూదానికి ఒక యుద్ధ వ్యూహంగా అమలు చేస్తున్నాయన్నారు. గాజాలో జరుగుతున్న మారణహోమానికి అమెరికా రాజకీయ రక్షణ, కల్పిస్తున్న అడ్డంకుల కారణంగా భద్రతామండలి తన ఛార్టర్‌ను అమలు చేయడంలో,జవాబుదారీ వహించడంలో పదే పదే విఫలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి వైఫల్యానికి కారణం అమెరికా—ఇజ్రాయెల్ సాగిస్తున్న దురాక్రమణ యుద్ధమేనని, ఈ యుద్ధానికి ముందు హోర్ముజ్ జలసంధిలో నౌకలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేవని గుర్తుచేశారు. ఈ దురాక్రమణ యుద్ధంవల్ల అయెతొల్లా అలీ ఖమేనీ సహా అనేకమంది నాయకులు అమరవీరులయ్యారని, 4,500 మంది ప్రజలు హతులయ్యారని గుర్తుచేశారు. అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బెస్సెంట్ ఆగస్టు 24వ తేదీన ప్రకటించిన ''ఆపరేషన్ ఎకనామిక్ ఔట్‌కాస్ట్'' ద్వారా ఇరాన్‌పై ఆహార, ఇంధన, వాణిజ్య, నిత్యావసర వస్తువుల లభ్యత లేకుండా ఒత్తిచేస్తూ ఇరాన్ ప్రజల ఐక్యతకు పరీక్ష పెడుతున్నారని, దీనిని ఒక యుద్ధ సాధనంగా వాడుకుంటున్నారని, తద్వారా అంతర్జాతీయ చట్టాలు తీవ్ర ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. సార్వభౌమాధికార దేశాలనుపై బలవంతంగా ఒత్తిడిచేసి వాటి విదేశాంగ విధానాలను మార్చుకోవాలని హెచ్చరికలు చేయడం ఐక్యరాజ్యసమితి ఛార్టర్‌ను ఉల్లంఘించినట్టే కాగలదన్నారు. యుద్ధ పరిష్కారానికి మూల కారణమైన హోర్ముజ్ జలసంధి దిగ్బంధనం సమస్యను, ఆ మూల కారణాన్ని ముందుగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఘోల్ హొస్సేన్ దర్జీ భద్రతామండలి ద్వారా ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రాంతీయ భద్రత—స్థిరత్వానికి ముస్లిం దేశాల కూటమి

## ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ పిలుపు



**టెహ్రాన్:** ప్రాంతీయ భద్రత, స్థిరత్వాన్ని సాధించేందుకు ముస్లిం దేశాల కూటమి ఏర్పాటు చేయాలని ఇరాన్ దేశాధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ పిలుపు ఇచ్చారు. పశ్చిమాసియాలో విస్తారంగా ఉన్న ప్రకృతి వనరులు,సంపదను దోచుకోవడానికి కొన్ని శక్తులు కన్నువేశాయని, వారిని తిప్పికొట్టాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లిం దేశాలమధ్య ఐక్యత అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ముస్లిం దేశాలమధ్య మరింత ఐక్యత పెంపొందించడం ద్వారా మాత్రమే పశ్చిమాసియా ప్రాంతం నుండి అమెరికా సైనిక బలగాలను సత్వరం తరిమికొట్టడం సాధ్యపడుతుందని ఆయన అన్నారు. ఇరాకీ సుప్రీం జ్యుడీషియల్ కౌన్సిల్ అధ్యక్షుడు ఫైక్ జిదాన్, ఆయన వెంట వచ్చిన ప్రతినిధిబృందంతో టెహ్రాన్‌లో బుధవారం సమావేశమైన సందర్భంగా పెజెష్కియన్ మాట్లాడుతూ, ముస్లిం దేశాలమధ్య ప్రపంచవ్యాప్తంగా రాజకీయ,ఆర్థిక,సాంస్కృతిక,సామాజిక సంబంధాలు విస్తృతం కావాల్సిన అవసరం ఉందని,విస్తారమైన ప్రాంతీయ భద్రతను అభివృద్ధి చేసుకునేందుకు పటిష్టమైన పునాదులు సృష్టించుకోవాల్సిన అవసరం ఉందని,ఈ ప్రాంతంలో ముస్లిం దేశాలు తమ మధ్య ఉన్న అపార్థాలను తొలగించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఇరాకీ జ్యుడీషియల్ కౌన్సిల్ అధ్యక్షుడు జిదాన్ స్పందిస్తూ, ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఇరాక్ దేశం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాన్ని ఆయన ప్రశంసించారు. ఆర్థిక,సాంస్కృతిక,సామాజిక రంగాలలో ఉమ్మడి చొరవలు,ఆచరణాత్మక చర్యల ద్వారా ప్రాంతీయంగా బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించగలుగుతామన్నారు. తశాంతి,సుస్థిరత,భద్రత సాధనకు మన మధ్య ఐక్యత పెంపొందాల్సిన అవసరం ఉందని, అపార్థాలు పోవాలని, ఈ ప్రాంతంలో ఉన్న సంపదను దోచుకోవడానికి విభజనలు సృష్టించి,విభేదాలు,ఘర్షణలు విస్తరించి లాభం పొందాలని ప్రయత్నించే శక్తులను ఓడించేందుకు ఈ ఐక్యత అవసరమని మసూద్ పెజెష్కియన్ పునరుద్ఘాటించారు. ఇస్లామిక్ దేశాలమధ్య ఐక్యత,సహకారం,సమన్వయ దృక్పథం పెంపొందాల్సిన అవసరం ఉందని అన్నారు.

# నేపాల్‌లో సహాయ చర్యలకు జిన్‌పింగ్ పిలుపు

**బీజింగ్:** నైరుతీ చైనాలో బుధవారం ఉదయం కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో ఈ శిథిలాలకింద పడి అనేక మంది సమాధి అయ్యారు. వారిని వెలికితీసేందుకు, సజీవులను వెతికేందుకు భారీస్థాయిలో సహాయ చర్యలు చేపట్టారు.అదేవిధంగా టిబెట్—నేపాల్ సరిహద్దుల్లో చెలరేగిన జలవిలయంపై చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ వెంటనే స్పందించారు. గాలింపు చర్యలు చేపట్టాలని, తగిన తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పీపుల్స్ ఆర్మీకి చెందిన షిగాజే దలశానికి చెరందిన 145 మంది బలగాలను ఆ ప్రాంతంలో సహాయ కార్యక్రమాలు కొనసాగించడానికి వెళ్ళాలని ఆదేశించారు. జియాంగ్ అటానమస్ రీజియన్ గిరాంగ్ పోర్టు సమీపంలో ఈ ఘటన జరిగింది. జిగాజే నగరంలోని గిరాంగ్ కౌంటీ అత్యవసర విభాగం అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం, పోర్టుకు వెళ్ళే దారులన్నీ మూసుకుపోవడంతోపాటు కమ్యూనికేషన్ విభాగంలు,విద్యుత్ సరఫరా మార్గాలు కూడా దెబ్బతిన్నాయి.ఉత్తర నేపాల్‌లోని చైనా—నేపాల్ సరిహద్దుల్లో గిరాంగ్—రసువా పోర్టును ఆకస్మిక వరదలు ముంచెత్తాయని అధికారులు చెప్పారు.నేపాల్‌లో జరిగిన జలవిలయాన్ని ప్రస్తావిస్తూ, చైనా జాతీయులు జలవనరులకు,కొండలు,పర్వత ప్రాంతాలకు దూరంగా ఉండాలని చైనా రాయబారి ఆదేశాలు జారీ చేశారు.

# హోర్ముజ్ సుంకాలపై ఇరాన్—ఒమన్ అంగీకారం



**టెహ్రాన్:** హోర్ముజ్ జలసంధి ద్వారా వసూలు చేసే సుంకాలను సమానంగా పంచుకునే విషయంపై ఇరాన్—ఒమన్ మధ్య ఒక ఒప్పందం కుదిరిందని ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రివల్యూషనరీగార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) చెప్పింది. ఇరాన్ పాక్షిక అధికారిక వార్తాసంస్థ తస్నిమ్ ఈ విషయం వెల్లడించిందని జిన్హువా వార్తాసంస్థ బుధవారం రాత్రి ప్రకటించింది.హోర్ముజ్ జలసంధి నియంత్రణపై ఈ రెండు దేశాలమధ్య కొద్ది వారాలుగా చర్చలు జరుగుతున్నా యి. అదేవిధంగా ఒక కొత్త జలమార్గాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా రెండు దేశాలు ఒక పటాన్ని,ప్రణాళికను ఏర్పాటు చేస్తున్నాయి. జలసంధిలోకి నౌకలు ఏ మార్గంలో ప్రవేశించాలో, ఏ మార్గం నుండి బయటకు వెళ్ళాలో కూడా ఇప్పటికే నిర్దేశించుకున్నాయి. జలసంధిలోంచి బయటకు వచ్చే నౌకలన్నీ ఒమన్ సమీపం నుండి వస్తాయి. ఐతే ఈ విషయంలో ఇరాన్‌తో చేతులు కలిపితే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికా ఇప్పటికే ఒమన్‌కు హెచ్చరిక చేసింది. హోర్ముజ్ జలసంధిలో జలాలను, వాటి ద్వారా వచ్చే ఫీజులను పంచుకోవడంపై రెండు దేశాలమధ్యా ఒక అంగీకారం కుదిరిందని ఐఆర్‌జిసి చెప్పింది.ఇరాన్‌పై అమెరికా ''ఆపరేషన్ ఎకనామిక్ ఔట్‌కాస్ట్'ను అమలు చేయడం ప్రారంభించిన తర్వాత పశ్చిమ ఆసియాలో తోటి దేశాలను తనవైపు తిప్పుకునేందుకు ఇరాన్ పాలకులు తమ చర్యలను ముమ్మరం చేశారు. ఇరాక్‌తో కూడా ఇరాన్ సన్నిహిత సంబంధాలు పెంచుకోవడానికి ఆదానప్రదానాలను పెంచింది. ముస్లిం దేశాల ఐక్యతకు పిలుపు ఇచ్చింది.

# మహా జలప్రళయం

(మొదటి పేజీ తరువాయి)

133 మంది భారతీయులుసహా అమెరికా, బ్రిటన్,ఫ్రాన్స్,దక్షిణాఫ్రికా, మలేసియా, దక్షిణకొరియా, ఆస్ట్రేలియా, డచ్ దేశాలకు చెందిన 391 మంది పర్యాటకులున్నారు. జాడ తెలియనివారిలో 93 మంది నేపాలీ పర్యాటకులు ఉన్నారు. ఐతే ఇప్పటివరకూ గాలింపు చర్యల్లో 95 మృతదేహాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిల్లో 18 మృతదేహాలను చితవాన్‌జిల్లా నుండి, 16 మృతదేహాలను ధాడింగ్‌జిల్లా నుండి, 11 మృతదేహాలను నువాకోట్ నుండి స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో 12 మంది బ్రిటన్ వాసులున్నారని, 93 మంది గాయపడ్డారని ప్రాథమిక నివేదిక వెల్లడించింది. మంచుకొండల్లో భూకంపం కారణంగా హిమపాతం సంభవించి మెరుపు వరదకు కారణమై ఉండవచ్చునని నేపాల్ విదేశాంగమంత్రి షిసిర్ ఖానల్ చెప్పారు. టిబెట్‌లో కూడా మరణాలు సంభవించాయని చైనా మీడియా ప్రకటించింది.

రాజధాని కాఠ్మండుకు ఈశాన్యంగా 125 కి.మీ దూరంలో టిబెట్ సరిహద్దు సమీప జిల్లాలపై జల విస్ఫోటనం తాండవం చేసింది. జల ప్రళయం జనావాసాలపై విరుచుకుపడిన వీడియోలు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అవుతున్నాయి. లెండే నది ఉప్పొంగిందని, శిలలు విరిగిపడి నీటితో కలిసి దూసుకువచ్చాయని ఈ కారణంగా తిమూరే వద్ద భారీ వరద భోష్‌కోటే మీదుగా త్రిశూలీ నదిలోకి ప్రవేశించిందని నేపాల్ ప్రకృతి వైపరీత్యాల నియంత్రణ, నిర్వహణా సంస్థ (ఎన్‌డిఆర్‌ఆర్ ఎంఎ) రాత్రి పొద్దుపోయాక ఒక ప్రకటనలో తెలియజేసింది.కాఠ్మండు యూనివర్సిటీ ప్రొఫెసర్,వాతావరణ పరిశోధకుడు రిజాన్ భక్త కాయస్థను ఉటంకిస్తూ 'కాఠ్మండు పోస్ట్' ప్రకటించిన కథనం ప్రకారం, నేపాల్‌పై జలవిలయం సంభవించిన సమయంలోనే టిబెట్‌వైపు సుమారు 4.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. అమెరికా భూగర్భసర్వే సమాచారం ప్రకారం బుధవారం ఉదయం 8.30 గంటలకు ఉత్తర గోసైన్‌కుండకు 45 కి.మీ దూరంలో టిబెట్ భూభాగంలో భూకంపం సంభవించింది.

ఈ ఆకస్మిక విషాద ఘటనపట్ల నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణ సహాయ చర్యలు జాగ్రత్తగా కొనసాగించాలని,ప్రాణనష్టం తగ్గించాలని అన్ని రంగాలూ సమన్వయంతో పనిచేయాలని అధికారులకు మార్గదర్శనం చేశారు.దేశాధ్యక్షుడు చంద్రపౌడెల్ కూడా ఒక విజ్ఞప్తి చేస్తూ ఈ సమయంలో రాజకీయపార్టీలు,అధికార యంత్రాంగం,సాంఘిక సంస్థలను తగిన బాధ్యతతో తమ వంతు పాత్ర సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. భారీ వర్షాలవల్ల ఈ ఆకస్మిక వరదలు సంభవించలేదనీ, గడచిన 24 గంటల్లో రసువాలో ఏడు మిల్లీ మీటర్ల కంటే తక్కువ వర్షపాతం నమోఒదైందని హైడ్రాలజీ,మెటీరియాలజీ విభాగాలు చెప్పాయి.బహుశా హిమనీ నదాలవల్ల నీ వరదలు వచ్చాయనే విషయంపై నిపుణులు దృష్టిపెట్టి అధ్యయనం చేస్తున్నారు. కాగా నేపాల్ ఘోర విలయంలో బాధితులకు సహాయం చేసేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ సన్నద్ధమైంది.ప్రాథమికంగా 1000 మందికి సరిపడ మందులు,సామాగ్రి,టెంట్లు సరఫరా చేస్తోంది. కాఠ్మండు బి.ఆర్.ఆసుపత్రి,ట్రామా సెంటర్‌లో 100 అదనపు పడకలను,అదనపు వైద్యులు,అదనపు నర్సులను సిద్ధం చేశారు. అదేవిధంగా భారత అధికారులు సహాయ చర్యల్లో నిమగ్నమయ్యారు. ప్రత్యేకంగా హాట్‌లైన్లు ఏర్పాటు చేశారు. 1234, 1144, 9851289445, 977 985 131 6807 టెలిఫోన్ నెంబర్లను సంప్రదింపులకోసం ఏర్పాటు చేశారు.

ఈ వరదలవల్ల తిమురేలోని రసువా కస్టమ్స్ కార్యాలయంలోని ముగ్గురు తాత్కాలిక ఉద్యోగులు సహా 14 మంది కస్టమ్స్ సిబ్బంది వరద తీవ్రతలో కొట్టుకుపోయారు. హెలికాప్టర్ ద్వారా సైనికబలగాలు 88 మందిని రక్షించాయన్నది ప్రాథమిక సమాచారం. గాలింపు చర్యల నిమిత్తం నాలుగు సైనిక హెలికాప్టర్లను,ఎనిమిది ప్రైవేటు హెలికాప్టర్లను రంగంలోకి దించారు. సైనిక బలగాలు సహాయ చర్యలను ముమ్మరం చేశాయి. బిదుర్ మున్సిపాలిటీ—4 లో వరదనీటిలో చిక్కుకుని అస్వస్థతకు గురైన ఐదుగురిని రక్షించి చక్రదేవ్ ఆసుపత్రికి తరలించారు. ఈ వరదలవల్ల ప్రధానంగా ఇళ్ళు,మౌలిక సదుపాయాలకు అపారనష్టం వాటిల్లింది. దేవీఘాట్ జలవిద్యుత్ ప్రాజెక్టుకు నష్టం వాటిల్లింది. 25 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంటులోని మూడు బ్లాకులు,ఒక సబ్‌స్టేషన్ కొట్టుకుపోయింది. ఆర్థికమంత్రిత్వశాఖ సచివాలయం సమాచారం ప్రకారం చీఫ్ కస్టమ్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేంద్ర ధుంగనాతోసహా 20 మంది సిబ్బంది ఆచూకీ లభించింది. వారు సురక్షితంగా ఉన్నారు.

హిమాలయన్ గ్లేసియర్ నుండి 37 మంది ఎన్‌ఆర్‌ఐలు సహా 291మంది విదేశీ పర్యాటకులు,మరో 93 మంది నేపాలీయులు కూడా జాడతెలియనివారిలో ఉన్నారని నేపాలీ టూరిస్ట్ బోర్డు (ఎన్‌టిబి) ప్రకటించింది.ఈ గణాంకాలలో సజీవంగా,క్షేమంగా ఉన్నవారు ఎంత మంది అనే వివరాలను ఎన్‌టిబి మదింపు వేస్తోంది. భోష్‌కోటి నదిలో భారీ వరద టిబెట్ వైపు నుండి నేపాల్‌లోకి ప్రవేశించింది. దీనివల్ల నువాకోట్‌లోని త్రిశూలీ బజార్ సమీపంలో ఉన్న 60 ఇళ్ళు వరదల్లో కొట్టుకుపోయాయి.వరదలవల్ల మోటారు వాహనాలు ప్రయాణం చేసే రెండు వంతెనలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాకపోకలకు పనికిరాకుండాపోయాయి. దేవీఘాట్ ప్రాంతం కూడా తీవ్రంగా ప్రభావితమైంది. ముందస్తు హెచ్చరికలు అందుకున్న తర్వాత అనేకమంది నదీతీర ప్రాంత ప్రజలు ముదుగానే ఇళ్ళు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళగలిగారు.

గల్లంతైన 291 మంది పర్యాటకుల పేర్ల జాబితాలను ఎన్‌టిబి విడుదల చేసింది.గల్లంతైనవారిలో ఫ్రాన్స్‌దేశీయులు ఉన్నారు.సహాయ చర్యలు కొనసాగుతున్నాయి.వరద ప్రవాహంలో కొట్టుకుపోయినవారిలో సామ్రాట్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా 59 మంది భారతీయులు సహా 71 మంది పర్యాటకులున్నారు.లీఫ్ హాలిడే సంస్థ ద్వారా నేపాల్‌లో పర్యటన చేస్తున్నవారు 55 మంది, హిమాలయన్ గ్లేసియర్ ద్వారా 52 మంది ఉన్నారు. కైలాస పర్వతాలకు ప్రయాణం చేసేవారు 31 మంది ఉన్నారు. ఫిష్ టెయిల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా ముగ్గురు అమెరికన్లు,17 మంది మలేసియావాసులు,దక్షిణ కొరియాకు చెందిన ఎనిమిది మంది, ఆల్ఫిన్ ఎకోట్రెక్ ద్వారా నేపాల్‌లో పర్యటిస్తున్నవారిలో బ్రిటన్‌కు చెందిన 12 మంది,దక్షిణాఫ్రికాకు చెందిన నలుగురు ఉన్నారు. పర్యాటక,ప్రయాణ ఏజన్సీల నుండి అందినవ సమాచారం ఆధారంగా ఈ గణాంకాలను సంకలనం చేశామని,ప్రయాణ ఏజన్సీలు,గైడ్‌లు,స్థానిక అధికారులు,భద్రతాసంస్థల సమన్వయంతో ఈ వివనాలను ధృవీకరిస్తున్నట్లు పేర్కొంది.

# ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

గమనించని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వెనుక నుండి కంటైనర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద దాటికి కంటైనర్‌లో ఉన్న ఇనుపరాడ్లు బస్సులోకి దూసుకెళ్లడంతో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు కావడంతో కొందరు అందులోనే చిక్కుకుపోయారు. ఆ సమయంలో బస్సులోని ప్రయాణికులు నిద్రలో ఉండటంతో ఒక్కసారిగా జరిగిన ప్రమాదాన్ని ఎదుర్కొనే అవకాశం లేకుండా పోయింది. క్షణాల్లోనే బస్సులో భయానక పరిస్థితి నెలకొంది. అద్దాలు పగిలి, ఇనుపరాడ్లు చొచ్చుకురావడంతో ప్రయాణికులు ప్రాణభయంతో కేకలు పెట్టారు. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి.

### అసలేంజరిగింది ?

హైద్రాబాద్ నుంచి ఏలూరు వైపు 42 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ టావెల్స్ బస్సు గమ్యస్థానానికి మరికొంత దూరంలో ఉండగానే ప్రమాదానికి గురైంది. అప్పటివరకు ప్రశాంతంగా సాగుతున్న ప్రయాణం ఒక్కసారిగా విషాదంగా మారింది. తోటి ప్రయాణికులు నిద్రలో ఉండగానే ప్రమాదం సంభవించడంతో పలువురు ఏం జరిగిందో తెలుసుకునేలోపే తీవ్రంగా గాయపడ్డారు. మృత్యువు తమ పక్కన ఉందని ఊహించని ప్రయాణికుల జీవితాల్లో ఒక్కక్షణం పెను విషాదాన్ని మిగిల్చింది. చిమ్మ చీకటిలో క్షత్రగాత్రుల హహకారాలు ప్రమాదం జరిగిన సమయంలో ఇంకా పూర్తిగా తెల్లవారులేదు. చుట్టు చిమ్మ చీకటిలో అలుముకుని ఉండగా బస్సులో చిక్కుకున్న క్షతగాత్రుల ఆర్తనాదాలు మారుమ్రోగాయి. సహాయం కోసం వారు చేసిన కేకలు స్థానికులకు కలిచివేశాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు కూడా హుటాహుటిన ఘటనస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన వారిని అంబులెన్స్‌లో కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన ఆరుగురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. ఎన్టీఆర్ జిల్లా పడమటి లంకపల్లికి చెందిన చెన్నకేశవులు నాగేంద్రబాబు, ఊట్కురు మండలం తెల్లప్రోలు గ్రామానికి చెందిన యాసరపు చిన్ని, విజయవాడకు చెందిన బేలిపొగు మేరికృష్ణ, కొండూరు భావన వర్ష, సురవరపు షకినా, పిడికిటి లక్ష్మి తేజ మృతుల్లో ఉన్నారు.

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 14 మందిని వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తీవ్రగాయాలైన కొందరిని మెరుగైన వైద్య కోసం వారి కుటుంబ సభ్యులు ఇతర ఆసుపత్రులకు తరలించారు. మరోవైపు మృతదేహాలను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి మార్చురికి తరలించి పోస్టుమార్టం ప్రక్రీయ చేపట్టారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించేందుకు వైద్య సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టారు.

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, జిల్లా ఎస్‌పి కె. నర్సింహా సంఘటన స్థలానికి చేరుకుని ప్రమా దం జరిగిన తీరును పరిశీలించారు. పోలీస్ అధికారులను అడిగి ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను అదేశించారు. అనంతరం వారు కోదాడ ప్రభుత్వాసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

### ఆర్తనాదాలు..

ప్రమాదంలో తమవారు ఉన్నరన్న సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. తమ ఆత్మీయులను వెతుక్కుంటూ వచ్చిన కుటుంబ సభ్యులు విషాదకర దృశ్యాలు ఎదురయ్యాయి. మృతదేహాలను చూసిన బంధువుల రోధనలు, ఆర్తనాదాలతో ఆసుపత్రి ప్రాంగణం కన్నీటి పర్యంతమైంది. కాసేపటి క్రితం వరకు తమతో మాట్లాడిన వారు విగతజీవులుగా మారడంతో కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతంగా మారింది.

# సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ తీవ్ర దిగ్భ్రాంతి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సూర్యాపేట జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోదాడ మండలం ద్వారకుంట సమీపంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కంటైనర్‌ను ఢీకొన్న ఘటనలో పలువురు మృతి చెందడం పట్ల సిఎం విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్)ను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. క్షతగాత్రులకు వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సిఎం సూచించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో ప్రాణనష్టం సంభవించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు.ప్రమాదంలో గాయపడిన ప్రతి ఒక్కరికీ సకాలంలో అత్యుత్తమ వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, చికిత్స విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చూడాలని సూచించారు. గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన ప్రయాణికుల జీవితాలు మార్గమధ్యంలోనే విషాదాంతం కావడం హృదయవిదారకమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ఈ అపార విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి, వైఎ స్ఆర్‌సిపి చీఫ్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి తదితరులు కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

# హైదరాబాద్ నుంచే...156 మంది

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నేపాల్ వరద ఘటనలో హైదరాబాద్‌కు చెందిన 133 మంది గల్లంతయ్యారు. వీరంతా ఓ ప్రైవేటు టూర్ ఏజెన్సీ ద్వారా 156 మంది తెలుగు యాత్రికులు నేపాల్ పర్యటనకు వెళ్లారు. యాత్రికుల బృందం అక్కడి హోటల్లో బస చేసింది. అయితే, వీరు స్థల సందర్శన కోసం హోటల్ నుంచి బయటకు వెళ్లగా, అనారోగ్య కారణాల వల్ల 23 మంది గదులకే పరిమితమయ్యారు. సరిగ్గా అదే సమయంలో భోకోశీ నదికి భారీ వరదలు సంభవించాయి. దీంతో బయటకు వెళ్లిన వారితో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. వారి ఫోన్లు స్విచ్‌ఆఫ్ వస్తుండటంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. హోటల్లోనే ఉండిపోయిన 23 మంది మాత్రం సురక్షితంగా ఉన్నారని తెలిసింది. గదిలోనే ఉండిపోయిన వారిలో నలుగురు ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన వారని గుర్తించారు.

నేపాల్ వరద విపత్తు, అందులో తెలుగు యాత్రికులు గల్లంతైన వార్త తెలియడంతో తెలుగు రాష్ట్రాల్లోని వారి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. తమ వారి ఆచూకీ కోసం వారు టూర్ ఏజెన్సీని, అధికారులను సంప్రదిస్తున్నారు. గల్లంతైన వారిని సురక్షితంగా గుర్తించేందుకు సహాయక చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాలను వేడుకుంటున్నారు.

# రైతుల ట్రాక్టర్ ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

ర్యాలీ జంక్షన్, టౌన్ ప్రాంతాల మీదుగా సాగి భారత్ మాతా చౌక్ వద్ద ముగిసింది. ర్యాలీ పట్టణంలో కొనసాగుతున్న సమయంలో పోలీసులు పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించారు. అటల్ భూజల్ యోజన కింద వ్యవసాయ చెరువులు నిర్మించేందుకు తాము రుణాలు తీసుకున్నామని రైతులు తెలిపారు. ఈ పథకం కింద ప్రభుత్వం హామీ ఇచ్చిన సబ్సిడీ చాలా కాలంగా తమకు అందలేదని వారు చెప్పారు. దీంతో రుణాల వాయిదాలతో పాటు వడ్డీ భారం కూడా తమపై పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు నాయకులు రాయ్‌సాహబ్ పచార్, రేషమ్ సింగ్ మానుకా మాట్లాడుతూ, తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పరిపాలనా అధికారులకు పలు మార్లు వినతిపత్రాలు సమర్పించామని చెప్పారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో ఆందోళనను మరింత ఉధృతం చేయడం తప్ప తమకు మరో మార్గం లేదని పేర్కొన్నారు. పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలకు ముందు ఆందోళన చేపట్టడం తమకు తప్పనిసరి పరిస్థితిగా మారిందని రైతులు తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్‌ను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిరుపేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రధాన ధ్యేయంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో, దామరచర్ల మండలం రాళ్లవాగు తండా గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్లను ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఆయన ఘనంగా ప్రారంభించారు. గృహప్రవేశ కార్యక్రమం అనంతరం నూతనంగా నిర్మించిన ఇళ్లలోని ప్రతీ గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి, వారికి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇన్నాళ్లకు సొంత ఇల్లు ఏర్పడిందనే ఆనందంలో ఉన్న లబ్ధిదారుల సంతోషాన్ని పంచుకుంటూ వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల నాయకులు, మండల అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధ వారసత్వానికి ప్రతీక బుద్ధవనం



**ప్రజాపక్షం/నందికొండ:** అంతర్జాతీయ పర్యాటక బౌద్ధ కేంద్రం బుద్ధవనాన్ని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బుధవారం సందర్శించారు.కమిషన్ ఛైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి నేతృత్వంలో సభ్యులు బండి అపర్ణ,గొగుల సరిత,కంచర్ల వందన గౌడ్, మర్రిపల్లి చందన,ప్రేమలత అగర్వాల్,వచన కుమార్ బుద్ధవనంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి అక్కడి విశేషాలను తెలుసుకున్నారు.కమిషన్ సభ్యులు ముందుగా నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనంలోని బుద్ధచరితవనం, ధ్యానవనం, స్థూపవనాలను పరిశీలించారు. తరువాత మహాస్తూపంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించారు.ఈ సందర్భంగా బుద్ధవనం కార్యనిర్వహణ అధికారి శాసన, ఎస్టేట్ అధికారి రవిచంద్ర కమిషన్ సభ్యులను బుద్ధవనం కండువాలతో సత్కరించి, బుద్ధవనం సమాచార కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ బుద్ధవనం ప్రశాంత వాతావరణం తమకు ఎంతో ఆహ్లాదాన్ని,మానసిక ప్రశాంతతను కలిగించిందని తెలిపారు. బౌద్ధ వారసత్వాన్ని ప్రతిబింబించేలా బుద్ధవనం రూపుదిద్దుకోవడం అభినందనీయమన్నారు.స్థానిక పర్యాటక మార్గదర్శి సత్యనారాయణ నాగార్జున సాగర్ ఆనకట్ట,నాగార్జున కొండ,బుద్ధవనానికి సంబంధించిన చారిత్రక, పర్యాటక విశేషాలను కమిషన్ సభ్యులకు వివరించారు.

## పేదల మోహంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/సూర్యాపేట (ఆత్మకూర్(ఎస్)) :** పేదల మోహంలో చిరునవ్వు చూడటమే ప్రజాప్రభుత్వ ధ్యేయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూర్(ఎస్) మండలంలోని కోటి నాయక్ తండలో గ్రామ ఉపసర్పంచ్ బానోత్ సుశీల పూల్‌సింగ్, బోడ గీత జగ్గు ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇళ్లలో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవనం అందుతోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇళ్ళు అందజేస్తూ సొంతింటి కలలను నిజం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్(ఎస్), చివ్వెంల, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షులు ముస్కు రామచంద్రారెడ్డి, ధరావత్ వీరన్న నాయక్, కోతి గోపాల్ రెడ్డి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## అమరుల ఆశయాల బాటలో పయనిద్దాం

**ప్రజాపక్షం/డిండి:** అమరుల ఆశయాల బాటలో నేటి కమ్యూనిస్ట్ నాయకులు పయనించి వారి ఆశయ సాధనకై పునరంకింతమవుదామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం కమ్యూనిస్టు పార్టీ సినియర్ నాయకులు,మాజీ ఎంపిటిసి వడ్డెమాను నారయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన స్మారక స్థూపాన్ని నారయ్య కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరుల ఆశయాలను కొనసాగించడం కొరకు వారి పోరాట స్ఫూర్తిని అలవర్చుకొని ముందుకు సాగాలని అన్నారు. కామ్రేడ్ నారయ్య నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా కడవరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగి మరణించడం గర్వించదగ్గ విషయం అని ఆయన మరణం పార్టీకి, కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, మండల సహాయ కార్యదర్శులు శైలేష్, విజేందర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, లచ్చయ్య, సినియర్ నాయకులు రాంరెడ్డి, శాఖ కార్యదర్శి జంగయ్య, నాయకులు చక్రి, జయంత్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బుల్లెట్ ట్రైన్‌పై పెదవివిప్పని

బుల్లెట్ ట్రైన్ ఉద్యమానికి దూరం ఎందుకు?

ప్రజల మదిని తొలుస్తున్న ప్రశ్నలు

# 'ఉత్తమ్-సర్వోత్తమ్'లు!



**ప్రజాపక్షం/సూర్యాపేట :** హైదరాబాద్ నుండి వయా 65 జాతీయ రహదారి సూర్యాపేట మీదుగా నందిగామ, అమరావతి, చెన్నై వరకు కేంద్ర ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్‌కు ప్రతిపాదించగా దీనిని శంషాబాద్ నుండి చింతపల్లి, హలియా, వాడపల్లి, దామరచెర్ల, గుంటూరు మీదుగా అమరావతి, చెన్నై వరకు మార్పు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపడంపై జిల్లా ప్రజలు భగ్గుమంటున్నారు. దీని వెనుక కొంతమంది అధికార పార్టీ ప్రజాప్రతినిధుల కుట్ర ఉందని మేధావులు ఆరోపిస్తూ ఉద్యమానికి తెర లేపారు. ఇది గత నెల రోజుల నుండి వివిధ రూపాలలో సాగుతుండగా దీనికి సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ, బిఆర్ఎస్, బిజెపి, టిఆర్‌పి, టిజెఎస్, కాంగ్రెస్ పార్టీలోని కొంత మంది నాయకులు వీరి ఉద్యమానికి మద్ధతు తెలుపడంతో పాటు ఉద్యమంలో పాల్గొనడంతో మరింత ఊపునిచ్చినట్లు అయింది. దీనిలో భాగంగా సూర్యాపేట, కోదాడ నియోజక వర్గ కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

బుల్లెట్ ట్రైన్ కోసం సాగుతున్న ఉద్యమంలో అన్ని వర్గాలు కలిసి వస్తున్నా అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు దీనిపై పల్లెత్తు మాట ఎత్తకపోవడం, ఉద్యమానికి మద్ధతు ఇవ్వకుండా కినుకు వహిస్తున్నారు. వీరి కినుకు వెనుక మతలబు ఏంటన్న దానిపై ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ సాగుతుంది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సాగుతున్న ఉద్యమానికి అధికార పార్టీకి చెందిన మాజీ మంత్రి, దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి దూరంగా ఉంటున్నారు. ఇదిలా ఉంటే కోదాడ నియోజక కేంద్రంలో సాగుతున్న ఉద్యమానికి స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా నుండి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్‌నగర్ శాసన సభ్యులు, రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కూడా దూరంగా ఉంటూ తమ అభిప్రాయాన్ని నేటికి ప్రకటించకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే ఈ ఉద్యమం మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఉద్యమకారులు ఛలో ఢిల్లీ కార్యక్రమం కూడా చేపట్టనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ తాజా మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాత్రం బుల్లెట్ ట్రైన్ ఉద్యమకారులను సిఎం రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్లి ప్రజల గొంతుకను వినిపిస్తామని ప్రకటించడం జరిగింది.

ప్రజల మదిని తొలుస్తున్న ప్రశ్నలు

బుల్లెట్ ట్రైన్ ఉద్యమానికి అధికార పార్టీకి చెందిన జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభా స్థానం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సూర్యాపేట నియోజక వర్గంలో పార్టీకి పెద్ద దిక్కుగా చెప్పుకుంటున్న ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి దూరంగా ఉండడంపై ప్రజల మదిలో అనేక ప్రశ్నలు తొలుస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి, నల్లగొండ ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న తన తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డిలు కావాలనే సిఎం రేవంత్ రెడ్డితో చెప్పి సూర్యాపేట నుండి వెళ్లాల్సిన బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదనను తమ ప్రాంతానికి మల్లించినట్లు ప్రజలు ఆరోపించడం, కొంతమంది ముఖ్యమైన కాంగ్రెస్ కీలక ప్రజాప్రతినిధుల కుటుంబాలకు, వారి బంధువర్గానికి రాచకొండ గుట్టల వెంట వేలాది ఎకరాల భూములు ఉండడంతోనే శంషాబాద్ రూట్ మార్పు చేయాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు చెబుతూ ఉద్యమకారులు దుమ్మెత్తిపోస్తున్నారు. దీంతోనే వీరు దూరంగా ఉంటున్నారని దీనిపై ప్రజలు పెద్దఎత్తున చర్చించుకుంటున్నారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రతిరోజు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే ఈ నేతలు బుల్లెట్ ట్రైన్ ఉద్యమం తమది కాదన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరును జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటికైన వీరు బుల్లెట్ ట్రైన్ పై జరుగుతున్న ఉద్యమంపై తమ వైఖరి ఏంటో తెలుపాలని డిమాండ్ చేస్తున్నారు.



## ఎఐవైఎఫ్ తెలంగాణ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/అనంతగిరి:** నేటి నిరుద్యోగులకు, యువతకు కావాల్సింది మాటలు కాదు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అని ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి పాలకవర్గాలను డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 8, 9, 10వ తేదీలలో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో జరగనున్న రాష్ట్ర మూడవ మహాసభల సంభంధించిన గోడపత్రికను మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ యువత యువశక్తి అంటూ ప్రసంగాల్లో యువతను యువశక్తి అంటూ ప్రసంగాల్లో పొగడటం కాకుండా, వారికి శాశ్వత ఉపాధి, నాణ్యమైన విద్య, సామాజిక భద్రత, ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు కల్పించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర మహాసభలకు యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వీరన్న, ఇంద్ర కరుణాకర్‌రెడ్డి, జానిపాషా, అఖిల్‌రెడ్డి, గోపియాదవ్, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. షాపు యజమానికి రూ.83 వేల బిల్లు

నెలకు రూ.20 వేల లోపే వచ్చే బిల్లు..ఒక్కసారిగా రూ.83,131

బిల్లు చెల్లించలేదని కనెక్షన్ కట్..అప్పు చేసి రూ.50 వేలు చెల్లించిన యజమాని




**ప్రజాపక్షం/మునుగోడు:** విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం ఓ షాపు యజమానికి తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ప్రతినెలా రూ.20 వేల లోపే వచ్చే విద్యుత్ బిల్లు ఒక్కసారిగా రూ.83,131 రావడంతో షాపు యజమాని కంగుతిన్నాడు.ఇంత భారీగా బిల్లు రావడంపై ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ,బిల్లు చెల్లించలేదనే కారణంతో విద్యుత్ అధికారులు షాపు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.మునుగోడు మండల కేంద్రంలోని ఓ షాపునకు సాధారణంగా ప్రతినెలా రూ.20 వేల లోపే విద్యుత్ బిల్లు వస్తుందని యజమాని తెలిపారు.అయితే గత నెలలో ఏకంగా రూ.83,131 బిల్లు రావడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాడు.తనకు వచ్చే సాధారణ బిల్లుతో పోలిస్తే నాలుగు రెట్లకు పైగా అధికంగా బిల్లు రావడంతో అంత మొత్తం చెల్లించే స్థోమత లేక బిల్లు చెల్లించలేకపోయాడు.దీంతో విద్యుత్ అధికారులు బిల్లు బకాయి ఉందంటూ షాపు విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారు.బిల్లు పూర్తిగా చెల్లించిన తర్వాతే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు స్పష్టం చేయడంతో యజమాని తీవ్ర ఇబ్బందులకు గురయ్యాడు.చివరకు షాపు కార్యకలాపాలు నిలిచిపోకుండా ఉండేందుకు బుధవారం అప్పు చేసి రూ.50 వేల బిల్లును చెల్లించడంతో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.అయితే సిబ్బంది చేసిన తప్పిదానికి తాను అప్పు చేసి వేలాది రూపాయలు చెల్లించాల్సి వచ్చిందని షాపు యజమాని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారుల తప్పిదానికి వినియోగదారుడే మూల్యం చెల్లించాల్సి రావడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బిల్లు జారీకి ముందే విద్యుత్ వినియోగాన్ని, మీటర్ రీడింగ్‌ను సిబ్బంది సరిగా పరిశీలిస్తే ఇలాంటి ఇబ్బందులు తలెత్తేవి కాదని వారు పేర్కొంటున్నారు.

**సిబ్బంది తప్పిదమే.. ఇద్దరికి మెమోలు :విద్యుత్ ఏఈ నరేందర్‌రెడ్డి**

ఈ ఘటనపై ఇస్తూ.. బిల్లు కొట్టే విషయంలో సిబ్బంది చేసిన తప్పిదం వల్లే షాపునకు రూ.83,131 బిల్లు వచ్చినట్లు తెలిపారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధ్యులైన ఇద్దరు ఉద్యోగులకు మెమోలు జారీ చేసినట్లు విద్యుత్ ఏఈ నరేందర్‌రెడ్డి వివరణ ఇచ్చారు




## జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నాణ్యమైన విద్య ద్వారానే వికసిత్ భారత్ కు పునాది పడుతుందని,తరగతి గదిలో జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుడు కీలక భూమిక పోషిస్తారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని రత్న ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురువందన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వం ఉపాధ్యాయ గౌరవాన్ని పెంచేలా చూడాలని, దరఖాస్తుల ద్వారా ఉపాధ్యాయులను సన్మానించే విధానానికి స్వస్తి పలకాలని కోరారు.బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థాయి ఉద్యోగ పరీక్షలకు పోటీపడే పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్,మెటీరియల్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బత్తిని భాస్కర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్,రాష్ట్ర బాధ్యులు పర్వతం సంధ్యారాణి,ఇరుగు శ్రీరాములు,కట్టెబోయిన శ్రీనివాస్,కొమిరెల్లి భాస్కర్ రెడ్డి, కంచనపల్లి విజయ్ కుమార్,వివిధ మండలాల ఎంఈవోలు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్‌లో మళ్లీ జల వివాదం!

కుడి కాలువకు 2,023 క్యూసెక్కులు.. ఎడమ కాలువకు 408 క్యూసెక్కుల విడుదల



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద మరోసారి జల వివాదం తెరపైకి వచ్చింది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు అనుమతులు, ముందస్తు సమన్వయం లేకుండానే ఇరు రాష్ట్రాల నీటిపారుదల అధికారులు కాలువలకు నీటిని విడుదల చేయడం వివాదానికి దారితీసింది.ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టులోకి సుమారు 20 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం 536.60 అడుగులకు చేరింది. మొత్తం నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా,ప్రస్తుతం 181.3178 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

**కుడి కాలువకు పెరిగిన విడుదల**

మొదట ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అధికారులు కుడి కాలువకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, ప్రస్తుతం 2,023 క్యూసెక్కులకు పెంచారు. అదే సమయంలో తెలంగాణ అధికారులు ఎడమ కాలువ ద్వారా 408 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

**బోర్డు అనుమతులపై ప్రశ్నలు**

ఇరు రాష్ట్రాల అధికారులు ఏకపక్షంగా నీటిని విడుదల చేయడంతో సాగర్ జలాల వినియోగంపై మరోసారి వివాదం నెలకొంది. కృష్ణా బోర్డు అనుమతులు ఉన్నాయా.ఏ ప్రాతిపదికన నీటిని విడుదల చేశారు.అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు ఎడమ కాలువ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో సిమెంట్ లైనింగ్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నీటి విడుదలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాగర్‌లోకి వరద ప్రవాహం పెరుగుతున్న సమయంలోనే కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదల జరగడంతో ఉత్కంఠ నెలకొంది. ఇరు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి,కృష్ణా బోర్డు మార్గదర్శకాలకు అనుగుణంగా నీటిని వినియోగించాల్సిన అవసరం ఉందని నీటి రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం





**ప్రజాపక్షం/మునుగోడు:** వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బోలుగూరి నరసింహ కుమార్తె సౌజన్య, మనోవిఘ్నేశ్వర్‌ల వివాహ వేడుకలు మండల కేంద్రంలోని ఓ పంక్షన్‌హల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు సిపిఐ జాతీయ కార్యదర్శి, పల్లా వెంకట్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం,టి.వెంకటేశ్వర్లు,ఆర్ అంజా చారి,బచ్చనగోని గాలయ్య,మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి ఆదర్శం



నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి



భక్తిశ్రద్ధలతో ఈద్ మిలాద్-ఉన్-నబీ ర్యాలీ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ,శాంతి, సోదరభావం,మానవత్వం వంటి విలువలు సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని డిఎస్‌పి శివరాం రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్‌ఉన్‌నబీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవక్త బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని,మత సామరస్యాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఎం.డి మసీఉద్దీన్,కార్యదర్శి సయ్యద్ హబీబుద్దీన్,వన్ టౌన్ సీఐ టి.రాజశేఖర్ రెడ్డి,సిపిఎం నాయకుడు సయ్యద్ హషం,ఘౌస్ మొహియుద్దీన్,శివకుమార్ పాల్గొన్నారు.

ఈద్ మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా మిలాద్ జూలూస్ కమిటీ అధ్యక్షులు సల్మాన్ ఖాద్రి ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ లో మిలాద్ జూలూస్ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ అమేర్ పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ దర్గా మెట్ల వద్ద ప్రారంభమై గడియారం సెంటర్, ఆర్‌పిరోడ్డు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, ఓల్డ్ సిటీ చౌరస్తా, గంజ్ బజార్ మీదుగా భక్తిశ్రద్ధలతో సాగి తిరిగి దర్గా మెట్ల వద్ద ముగిసింది.అనంతరం దర్గా మెట్ల వద్ద దాదాపు 300 మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మిలాద్ జూలూస్ కమిటీ ప్రెసిడెంట్ సల్మాన్ ఖాద్రి, వైస్ ప్రెసిడెంట్ ఆబేద్, అడ్వైజర్ ఎం.డి. కలీమ్ ఖాన్, మిలాద్ కమిటీ ప్రెసిడెంట్ మసీఉద్దీన్, సెక్రటరీ ఆబిద్, సీపీఎం సీనియర్ లీడర్ హాశం, సలీం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలో జలీల్ పుర మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుక ఈద్ మిలాద్‌ఉన్‌నబీ సందర్భంగా భక్తి గీతాలు శాంతి సందేశాన్ని అందిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జలీల్ పుర మసీదు నుండి ప్రారంభమై సమద్ చౌరస్తా, కుమ్మరి వాడ, నల్గొండ రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా నుండి జలీల్ పుర వరకు కొనసాగింది. ర్యాలీలో చిన్న పిల్లల తో సహా వృద్ధులు పాల్గొని నారే తక్ బీర్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుర్హాన్, బట్టు రామచంద్రయ్య, గౌరవాధ్యక్షుడు ముష్టక్ చౌదరి, ఉపాధ్యక్షుడు ముస్తఫా ఖాద్రి, షకీల్, కార్యదర్శి కాజం అహ్మద్, జాయింట్ సెక్రెటరీ ఇక్బాల్ అహ్మద్, గఫర్ చౌదరి, సాదిక్ అలీ, సలవుద్దీన్, అమీరుద్దీన్, కోశాధికారి రహీముద్దీన్ పాల్గొన్నారు.

## మరో చోటుకి ఎరువుల షాపు

హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు




**ప్రజాపక్షం/చెన్నూరు :** చెన్నూరు పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల భవనంలో నిర్వహిస్తున్న ఎరువుల షాపును మరో ప్రాంతానికి తరలించేందుకు నిర్వాహకులు చర్యలు చేపట్టారు. ఎరువుల దుకాణం నుంచి వచ్చే తీవ్ర దుర్వాసనతో విద్యార్థులు పడుతున్న అవస్థలపై ఇటీవల 'ప్రజాపక్షం' దినపత్రికలో ప్రచురితమైన "మైనార్టీ విద్యార్థులకు మోక్షమెప్పుడో" కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. పాఠశాల భవనంలో ఎరువుల దుకాణ నిర్వహణను తక్షణమే నిలిపివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో, నిర్వాహకులు మంగళవారం షాపును వేరే చోటుకు తరలిస్తున్నట్లు ప్రకటించారు. గత పదేళ్లుగా ఎరువుల ఘాటైన వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతున్నారని, తమ పిల్లల క్షేమం కోరి వరుస కథనాలు ప్రచురించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'ప్రజాపక్షం' దినపత్రిక యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ఆగస్టు 27న జిల్లాలో గ్రామ వార్డు సభలు



**ప్రజాపక్షం/మెదక్ :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఆగస్టు 27న జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సిం గ్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు ఫారం7, వివరాల సవరణకు ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆచూకీ లేని, మరణించిన, ఇతర ప్రాంతాలకు వెళ్లిన, రెం డుచోట్ల నమోదైన ఓటర్ల వివరాలను కూడా సభల్లో పరిశీలనకు ఉంచుతామని తెలిపారు. అసంగత వివరాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని, ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు విచారణలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్లు అవసరమైన ధ్రువపత్రాలతో హాజరై వివరాలను సరిచేసుకోవాలని కోరారు. సందేహాలు ఉంటే 1950 ఉచిత సహాయ నంబర్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## ఈద్-మిలాద్-ఉన్‌నబీతో..

## యువతలో మానవత్వం పెంపొందాలి

జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ఈద్ మిలాద్‌నభి సందేశంతో యువతలో మానవత్వం పెం పొందాలని ఎస్‌పి పరితోష్ పంకజ్ తెలిపారు. ముస్లీం సోదర, సోదరీమణులకు పండుగ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త మహమ్మద్ ప్రపంచానికి అందించిన ప్రేమ, కరుణ, దయ , సహ నం, సోదరభావం, వంటి గొప్ప సందేశాలను ప్రత ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రవక్త మహమ్మద్ (స) జీవితం యావత్ మానవాళిక మార్గదర్శకమని ఎస్‌పి పే ర్కొన్నారు. ప్రజలంతా ఒకరి మత విశ్వాసాలు ,ఆచార సంప్రదాయాలను మరొకరు గౌరవించుకుంటూ పరస్పరం సహకరించుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. యువత మంచి ఆలోచనలతో ముందుకు సాగుతూ సమాజంలో శాంతి,మతసామరస్యం,పోదరభావం, మానవత్వం పెంపొందించేందుకు కృషి చేయాలనిపిలుపు నిచ్చారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంటా ఆనందం , శాంతి ,సుఖసంతోషాలు నింపాలని ప్రజలందరు. ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎస్‌పి ఆకాంక్షించారు.

## గంజాయి సేవిస్తున్న వారి పట్టివేత

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండలంలోని వన్నెల్(బి) శివారు వరద కాలువ గట్టుపై కొంతమంది గంజాయి సేవిస్తున్నారన్న సమాచారంతో బాల్కొండ పోలీసులు దాడి చేసి 18 మంది యువకులను పట్టుకున్నట్లు ఎస్సై శైలేందర్ బుధవారం తెలిపారు. అదే సమయంలో వారికి గంజాయి విక్రయించేందుకు వచ్చిన ఒకరిని అదుపులోకి తీసుకుని 40 గ్రాముల గంజా సీజ్ చేశామన్నారు. గంజాయి విక్రయించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయికి బానిసలైన 18 మందిని డిఅడిక్షన్ సెంటర్లకు పంపారు. అదేవిధంగా బాల్కొండ మల్లన్న గుట్ట ప్రాంతంలో మరికొంత మందికి అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వీరందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## అప్రమత్తంగా శాంతిభద్రతల పరిరక్షణ

మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్



**ప్రజాపక్షం/జైపూర్ :** శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన జైపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ పరిసరాలు, సీజ్ చేసిన వాహనాలు, క్రైమ్ రికార్డులు, సిసిటిఎస్‌ఎన్‌ఎస్ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, పెండింగ్ కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసులు గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, సమాచార వ్యవస్థను పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, ఠాణాకు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులతో కలిసి ఠాణా ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఎసిపి వెంకటేశ్వర్లు, సిఐ నవీన్, ఎస్ఐ భూమేష్ పాల్గొన్నారు.

## ఆహార ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహం

**ప్రజాపక్షం/మెదక్ :** ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం ద్వారా జిల్లాలో ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పథకం ద్వారా ఇప్పటికే ఉన్న యూనిట్ల అభివృద్ధితో పాటు అర్హత కలిగిన కొత్త యూనిట్ల ఏర్పాటుకు ఆర్థిక సహాయం, సాంకేతిక మార్గదర్శకత్వం, బ్యాంకు రుణాలు, డిపిఆర్ తయారీ, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్‌లో సహకారం అందుతుందని పేర్కొన్నారు. పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పులు, మసాలాలు, పాల ఉత్పత్తులు, నూనెగింజలు, పచ్చళ్లు, జమ్‌లు తదితర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు.యువత, ఔత్సాహికులు ఈ అవకాశాలన్ని సద్వినియోగం చేసుకుని స్థానిక వ్యవసాయ ఉత్పత్తులుకు విలువ జోడించడంతో పాటు అదనపు ఆదాయం, గ్రామీణ ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డి ఎస్ అమర్ సింగ్ సూచించారు. వివారలకు 9493438347 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## ఆలయాల అభివృద్ధికి

## సహకారం అభినందనీయం : ఎమ్మెల్యే రోహిత్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని చౌకత్ పల్లి గ్రామంలో గ్రామస్థుల భాగస్వామ్యంతో నిర్మించతల పెట్టిన శ్రీ హనుమాన్ దేవాలయ నిర్మాణ పనులకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు.గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ఆలయాన్ని నిర్మించుకోవడం శుభ పరిణామమని కొనియాడారు. ఆ ఆంజనేయ స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై నిరంతరం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. త్వరలో గుడి ప్రారంభోత్సవానికి వీచే చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత బాబు నాయక్, ఉప సర్పంచ్ సూరా రాములు, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, రామాయంపేట చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు భాను ప్రకాశ్ రెడ్డి, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్,గౌడ్, మాజీ సర్పంచ్ అమర సేనా



రెడ్డి, నసీరుద్దీన్, మాజీ ఎంపిటీసీ చింతల స్వామి, కొమ్మట బాబు, వై వెంకటేశం, లింగంగౌడ్, సర్పంచులు రామచంద్రనాయక్, బాబు నా యక్, నాయకులు రవీందర్ రెడ్డి, ముత్యాల మధుసూదన్ రెడ్డి, రమేష్, దేమే యాదగిరి, సురేష్, సూర్య నాయక్, నరేష్ నాయక్, రాజు నాయక్, నాయక్, రాజేష్, శ్రీనివాస్, సులేమాన్, గరుగుల శ్రీనివాస్, సుధాకర్, పాల్గొన్నారు.

## ఘనంగా 'మిలాద్ ఉన్ నబీ'

ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్,మహేష్‌కుమార్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** పట్టణంలో మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఖిల్లా రోడ్డు నుంచి ప్రారంభమైన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగగా అనంతరం ఖిల్లా రోడ్డు, నెహ్రూ పార్కులో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. మతాల మధ్య ఐక్యతే తెలంగాణ బలమన్నారు. మనిషిని మనిషిగా గౌరవించటం, ప్రేమించటం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవటమే నిజమైన మానవత్వమన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించుకోవదని పిలుపునిచ్చారు. మిలాద్ ఉన్ నబీ ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి, కరుణ, సహనం, సోదరభావం మార్గంలో సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సెక్యులర్ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసే పార్టీ అని షబ్బీర్ అలీ అన్నారు. కులం, మతం, భాష ప్రాంతం అనే తేడాలు లేకుండా ప్రతిఒక్కరిని సమానంగా గౌరవించటం కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు.ఆసిఫ వహీద్, రజా, మహ్మద్ అబ్బురజా, రషీద్‌రాజా, కయ్యూమ్, జాఫర్, పర్వే, ఈసా మత పెద్దలు నాయకులు, పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్




**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. బుధవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆయన విడుదల చేశారు. కార్మికులకు రూ. 26 వేల కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఎనిమిది గంటల పని దినం కల్పించాలని కోరారు.ఎస్పీఎంలో యూనియన్ ఎన్నికలు నిర్వహించి పాత కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 6 నుంచి 8 వరకు కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. షకీర్, జంషద్, శివమ్, సాయి, మీనాక్షి, రాజేష్, పుష్పలత, తిరుమల, శారద పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గత నాలుగు సంవత్సరాలుగా రీయింబర్స్‌మెంట్ నిధులు అందక నిరుపేద బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి 8,000 కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే



ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఈ ఆదివారంలోగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోతే,సోమవారం నాడు నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ నిరసన దీక్ష చేపడతామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోకన్వీనర్లు కత్రోజు అశోక్ చారి, సిరికొండ రమేష్,కొట్టూరి కిషన్, పండరీనాథ్,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు మరకంటి జీవన్,నాయకులు రామకృష్ణ,పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భూమయ్యకు

## మంత్రి రాజనర్సింహ అండ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అందోల్ నియోజకవర్గ సీనియర్ పాత్రికేయులు అల్లాదుర్గం గ్రామానికి చెందిన కనకంటి భూమయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు తో అనారోగ్యానికి గురైన విషయం తెలిసిన వెంటనే మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పందించి, ఆయనకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. విషయం మంత్రి దృష్టికి వెళ్లగానే వెంటనే స్పందించిన మంత్రి ఆస్పత్రికి చేరుకుని వైద్యులతో మాట్లాడి భూమయ్యకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. భూమయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి "నేనున్నాను.. అధైర్యపడవద్దు" అంటూ భరోసా కల్పించారు. మంత్రి ప్రత్యేక చొరవతో మెరుగైన వైద్యం అందడంతో భూమయ్య ప్రస్తుతం కోలుకుంటున్నారు. ఈ విషయం మంత్రి తెలియజేయగా ఆయన ఆనందం వ్యక్తం చేసి, భూమయ్య త్వరగా పూర్తిగా కోలుకుని తిరిగి తన విధుల్లోకి రావాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల పట్ల మంత్రి దామోదర్ రాజనర్సింహ చూపిస్తున్న మానవతా దృక్పథం, ఆప్యాయత, సహాయ సహకారాలు వెలకట్టలేనివని జర్నలిస్ట్ సంఘాల నాయకులు తెలిపారు. భూమయ్య కుటుంబానికి అండగా నిలిచి, అత్యవసర సమయంలో తక్షణమే స్పందించి మెరుగైన వైద్య సహాయం అందించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఆందోల్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ల జాబితా ప్రక్రియలో 'బిఎల్‌ఎలు' అప్రమత్తంగా ఉండాలి

టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్, జగ్గారెడ్డి, డిసిసి ప్రెసిడెంట్ నిర్మలా జగ్గారెడ్డి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా వచ్చే పదిహేను రోజులు బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్‌ఏలు) అప్రమత్తంగా పనిచేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,డిసిసి అధ్యక్షురాలు ,నిర్మలా జగ్గారెడ్డి సూచించారు.జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి నియోజకవర్గంలోని బిఎల్‌ఏలు ,పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్ లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.సాంసృతిక కార్పోరేషన్ సర్ ప్రక్రియ పార్లమెంట్ కోఆర్డినేటర్ వెన్నెల గద్దర్ ,ఎస్సీ కార్పోరేషన్ , చైర్మన్ ప్రీతం ,అసెంబ్లీ కో ఆర్డినేటర్ దయాకర్ మాస్టర్ ట్రైనర్ చైతన్యలు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై బీఎల్‌ఏలకు అవగాహన కల్పించారు. రెండో ధశ ఎస్ఐఆర్ లో భాగంగా నేడు నిర్వహిస్తున్న గ్రామ సభలకు బిఎల్‌ఏలు తప్పని




సరిగా హాజరై ఓటర్లకు సంబంధించిన వివరాలను పరిశీలించాలని దిశ నిర్దేశం చేశారు ఓటర్ల జాబితాలోని ఆబ్సెంట్ షీఫ్టింవ ,డెత్, డూప్లికేట్ ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించి పునః పరిశీలన చేయాలని సూచించారు. అదే విధంగా అనామలిస్ ఓట్లను గుర్తించి వాటిపై పూర్తి స్థాయిలో పరిశీలన జరపాలని పేర్కొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో సుమారు 64 వేల ఓట్లపై స్పష్టత వచ్చే వరకు బిఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో శ్రమించాలని సూచించారు. ఇప్పటికి ఎన్యుమరేషన్ ఫారాలు అందని అర్హులైన ఓటర్లకు తప్పని సరిగా ఫారం 6 అందజేసి వారి ఓటు హక్కును పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డెత్ లేదా అబ్సెంట్‌గా నమోదైన ఓటర్ల ఇళ్లకు బీఎల్‌ఏలు స్వయంగా వెళ్లి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఇదే కీలకమైన చివరి అవకాశామని దీనిని సద్వినియోగం చేసుకుని ప్రతి ఓటు వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని నాయకులు , బిఎల్‌ఏలకు సూచించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు బిఎల్‌ఏలకు పూర్తి సహకారం అందించి ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

## ఇక నోటీసులు అందేనా?

'సర్' లెక్కలపై
నిర్మల్ జిల్లాలో ఉత్కంఠ!
19 మండలాల్లో ఓటర్ల పరిస్థితిపై ఆసక్తి

**ప్రజాపక్షం/నిర్మల్ :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నేపథ్యంలో నిర్మల్ జిల్లాలోని ఓటర్ల పరిస్థితిపై తీవ్ర ఆసక్తి నెలకొంది. నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాల పరిధిలోని మండలాల్లో ఓటర్ల జాబితా పరిశీలన కొనసాగుతుండటంతో తమ పేర్లు తుది జాబితాలో ఉంటాయా? లేక తొలగింపునకు గురవుతాయా? అనే ప్రశ్నలు పలువురిని వెంటాడుతున్నాయి. జిల్లాలో నిర్మల్, నిర్మల్ రూరల్, సారంగాపూర్,దిలావర్‌పూర్, సోన్,లక్ష్మ ణ్‌చాంద,మామడ,పెంబి,కుంటాల,లోకేశ్వరం, దస్తురాబాద్, ముధోల్, తానూర్, కుభీర్ ,భైంసా ,ఖానాపూర్ రూరల్, ఖానాపూర్, బాసర,నర్సాపూర్(జి) మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లోని ఓటర్ల వివరాలు ఎస్ఐఆర్ ప్రక్రియలో పరిశీలనకు వస్తున్న నేపథ్యంలో గ్రామాలు,పట్టణాల్లో ఓటర్ల జాబితాలపై చర్చ జరుగుతోంది.ఇప్పటికే మూడు నియోజకవర్గాలకు సంబంధించిన లెక్కల ప్రకారం మొత్తం 7,55,344 మంది ఓటర్లు ఉండగా, 1,13,170 మంది ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించలేదని లెక్కలు వెల్లడిస్తున్నాయి. నిర్మల్ నియోజకవర్గంలో 44,307 మంది, ఖానాపూర్‌లో 29,997 మంది, ముధోల్‌లో 38,866 మంది ఫారాలు సమర్పించలేదని సమాచారం.

**మండలాల్లో ఆసక్తి :** నిర్మల్ నుంచి ముధోల్ వరకు,ఖానాపూర్ నుంచి బాసర వరకు ప్రతి మండలంలో ఓటర్లు తమ కుటుంబ సభ్యుల పేర్లను పరిశీలించుకోవడంపై దృష్టి సారిస్తున్నారు. అదే సమయంలో మృతుల పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో నమోదైన పేర్లను గుర్తించడం కూడా ఎస్ఐఆర్ ప్రక్రియలో కీలక అంశంగా మా రింది. అయితే ఫారం సమర్పించకపోవడం ఒ క్కటే ఆధారంగా అర్హుడైన ఓటు హక్కును తొలగి ంచకూడదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. నోటీసులు ఎవరికి? ఇప్పుడు జిల్లాలో ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్న "ఫారాలు సమర్పించని వారందరికీ నోటీసులు అందుతా యా?" అన్నదే. ఏ పేర్లను తొలగింపునకు పరిగణించారు? అందుకు కారణాలు ఏమిటి? అర్హత ఉన్న ఓటర్లు తమ హక్కును నిరూపించుకునేందుకు ఎలాంటి అవకాశం కల్పిస్తారు? అనే విషయాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. అందువల్ల అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అనర్హమైన, ద్వంద్వ లేదా మ రణించిన వారి నమోదులను తొలగించడం కూ డా పారదర్శకంగా జరగాలి.19 మండలాల పరిధిలో ఓటర్ల తుది పరిస్థితి ఏమిటి? ఫారాలు సమర్పించని వారికి నోటీసులు వస్తాయా? అర్హులైన ఓటర్ల పేర్లు తుది జాబితాలో కొనసాగుతాయా? అనే ప్రశ్నలకు తుది ఓటరు జాబితా వెలువడే వరకు సమాధానం కోసం ఎదురుచూస్తున్నారు.

## సక్కి గూడా ఆదివాసుల కష్టాలు తీరేది ఎప్పుడో?



**ప్రజాపక్షం/పెంబి :** మండలంలోని పలు గిరిజన గ్రామాలు,గుడాలు పల్లెలు,వర్షాకాలం ప్రారంభం అయ్యిందంటే వారి బాధలు వర్ణనాదితం ఎన్నో గిరిజన గుడాలు సరైన రోడ్డు మార్గం లేక ఇప్పటికి కూడా బురదమైన బండ్ల బాటే దిక్కు ఏ కొద్దీ వర్షం వచ్చిన ఆ గ్రామానికి వెళ్లడం అసాధ్యం అవుతుంది. మొత్తం మట్టి బురద మయమైన బండ్లబాట కాలు తీసి కాలు వేయలేని పరిస్థితి అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో బాధపడే వారి పరిస్థితి మరి ఘోరంగా ఉంటుంది ఎడ్ల బండ్లు కూడా నడవలేని స్థితిలో ఉంటుంది.ఆ దారి కోట బియ్యం కూడా తీసుకురావాలంటే నెత్తి పైన మూట మోయవలసిందే! అలాంటిదే ఓ మారుమూల గిరిజన గూడెం శక్కి గూడ మండలంలోని జంగు కూడా గ్రామపంచాయతీ పరిధిలో ఉంటుంది.ఇక్కడ అందరూ ఆదివాసులే ఉంటారు.దాదాపు 20 కుటుంబాల వరకు ఉంటాయి.

## ప్రశాంతంగా ముగిసిన మిలాద్-ఉన్-నబీ వేడుకలు

ఎస్‌పి జానకి షర్మిల

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా భైంసా, నిర్మల్, ముధోల్, ఖానాపూ ర్, తానూర్ పట్టణాలతో పాటు వివిధ ప్రాంతాల్లో మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా ముగిశాయని నిర్మల్ జిల్లా ఎస్‌పి డా. జి. జానకి షర్మిల తెలిపారు. పండుగ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని పేర్కొన్నారు.

**పోలీసు భద్రత మరియు నిఘా :** పర్యవేక్షణ: ప్రజల రాకపోకలు, ప్రార్థనా మందిరాలు, ప్రధాన కూడళ్లు, సున్నితమైన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు.

**ట్రాఫిక్ నియంత్రణ:** వేడుకల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో రద్దీని నియంత్రించారు.



**సాంకేతిక నిఘా :** సిసి కెమెరాలు, మొబైల్ పెట్రోలింగ్, రూట్ మొబైల్ బృందాల ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించారు.మత సామరస్యాన్ని, శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రజలకు, మత పెద్దలకు, ప్రజాప్రతినిధులకు, యువజన సంఘాలకు నిర్వాహకులకు ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా నిర్మల్ జిల్లా ప్రజలు అన్ని పండుగలను ఇదే సోదరభావంతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

నిజామాబాద్ జిల్లావాసి మృతి



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదంలో జిల్లాకు చెందిన రాహుల్ యువకుడు మృతి చెందాడు. నగరంలోని గూపన్‌పల్లిలో ఉండే రాహుల్ స్వగ్రామం నవీపేట్ మండలం నాడాపూర్ ఉన్నత చదువుల కోసం నగరానికి వచ్చారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన రాహుల్ 3 నెలల క్రితమే అమెరికాకు వెళ్లినట్లు తెలుస్తుంది. ఉద్యోగం కోసం అమెరికా వెళ్లిన కొద్ది కాలానికి రోడ్డు ప్రమాదం చెందటంతో అతని కుటుంబ తీవ్ర విషాదం నెలకొంది.

## ఎఐటియుసి రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి : విలాస్

**ప్రజాపక్షం/ఆదిలాబాద్:** సెప్టెంబర్ 6,7,8 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే ఎఐటియుసి రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ పిలుపునిచ్చారు. బుధవారం భుక్తాపూర్‌లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, నాయకులు గాజంగుల రాజు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## 'దాయ్రా' పోస్టర్ రిలీజ్



బాలీవుడ్ నటి కరీనా కపూర్ ఖాన్, పృథ్వీరాజ్ సుకుమారన్‌తో కాంబినేషన్‌లో వస్తున్న క్రైమ్ థ్రిల్లర్ 'దాయ్రా' చిత్రం పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌తో సినిమా ఎలా ఉండబోతోందనే హింట్ను టీం ఇచ్చింది. ఆగస్టు 31న ట్రైలర్ విడుదల కానున్న తరుణంలో ఈ పోస్టర్ ఇంట్రెస్టింగ్ క్రియేట్ చేసేలా ఉన్నాయి. కథ పట్ల ఆసక్తిని రేకెత్తించేలా కొన్ని అంశాలను రివీల్ చేస్తూనే ఆ పాత్రల మధ్య ఉన్న సంబంధం గురించి అనేక ప్రశ్నలను లేవనెత్తేలా పోస్టర్ ఉంది. పోలీసు హెచ్చరిక మధ్య, ఒకరికొకరు వ్యతిరేకదిశలో నిలబడి ఉన్న కరీనా కపూర్ ఖాన్, పృథ్వీరాజ్ సుకుమారన్‌తో పాటు, బ్యాక్ గ్రౌండ్‌లో అస్పష్టంగా కనిపించే ఒక ముఖం ఈ పోస్టర్‌లో ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ పోస్టర్ ప్రేక్షకులలో కుతూహలాన్ని కలిగించేలా ఉంది. ఇది రెండు భిన్నమైన దృక్పథాలను సూచిస్తూ, ఆ పాత్రల మధ్య ఉన్న సంబంధం ఏంటి? ఏమిటి అనే విషయాలపై ప్రేక్షకులను ఆలోచింపజేసేలా ఉంది.పోస్టర్లో మనం చూస్తున్న దానికి, మనకు కనిపించకుండా దాగి ఉన్నదానికి మధ్య స్పష్టమైన తేడా కనిపిస్తోంది. సమాధానాలు మాత్రం ఇంకా రహస్యంగానే ఉండిపోయేలా పోస్టర్ను చాలా చక్కగా డిజైన్ చేశారు. ట్రైలర్‌లో కొన్ని సమాధానాలు దొరికే అవకాశం ఉన్నా.. మరిన్ని ప్రశ్నలు తలెత్తే ఛాన్స్ కూడా ఉంటుంది. జంగ్లీ పిక్చర్స్, పెన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమా నిర్మిస్తోంది. అదే సమయంలో 'తల్వార్', 'రాజీ' తర్వాత జంగ్లీ పిక్చర్స్‌తో మేఘనా గుల్జార్ మూడో సారి కలిసి పని చేస్తున్నారు. ఇది కరీనా కపూర్ ఖాన్, పృథ్వీరాజ్ సుకుమారన్ కలయికలో వస్తున్న మొదటి చిత్రం. యదార్థ ఘటనల నుండి ప్రేరణ పొందిన 'దాయ్రా' చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత చిత్రనిర్మాత మేఘనా గుల్జార్ దర్శకత్వం వహించారు. ఈ మూవీని యశ్ కేశ్వాని, సీమా అగర్వాల్, మేఘనా గుల్జార్ రచించారు. శక్తి, న్యాయం, జవాబుదారీతనం కలిసే ఒక ఉత్కంఠభరితమైన కథను 'దాయ్రా' అందిస్తుందని టీం వాగ్దానం చేస్తుంది. జంగ్లీ పిక్చర్స్, దక్షర్ జయంతీలాల్ గాడా (పెన్ స్టూడియోస్) నిర్మించగా ఈ మూవీని పెన్ మరుధర్ పంపిణీ చేయనుంది. 'దాయ్రా' సెప్టెంబర్ 18న థియేటర్లలో రిలీజ్ కానుంది.

## మా హీరోయిన్ ప్రమోషన్స్‌కు గైర్హాజరు

'చిరంజీవి' నిర్మాత దీప్తి నడిమింటి ఆవేదన



కికు యనమల, కశిష్ ఖాన్ జంటగా నటిస్తున్న సినిమా 'చిరంజీవి'. ఈ చిత్రంలో ఈశ్వరి రావు, తనికెళ్ల భరణి, శ్రీకాంత్ భరత్, వైవా రాఘవ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను కికు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై దీప్తి నడిమింటి నిర్మిస్తున్నారు. శుభ సాయి వెంకట్ దర్శకత్వం వహిస్తున్నారు. 'చిరంజీవి' సినిమా ఈ నెల 28న థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ లో ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దీప్తి నడిమింటి మాట్లాడుతూ ఒక మంచి సినిమా చేశామనే నమ్మకంతో మేమంతా ఉన్నాం. సినిమా కంటెంట్ మీద నమ్మకంతో ఈ నెల 28న ధైర్యంగా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నాం. మీరు థియేటర్స్ కు రండి ఎక్కడా డిజప్పాయింట్ అవరు. ప్రొడ్యూసర్స్ గా నా గ్యారెంటీ అది. ఈ సినిమాలో హీరోయిన్ రోల్ కు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆమె మా మూవీ ప్రమోషన్స్ కి రాకపోవడం బాధాకరం. ప్రొడ్యూసర్ కౌన్సిల్ నుంచి మాకు సహకారం అందించిన ప్రసన్నకుమార్ కి, సినిమా మేకింగ్ టైమ్ లో సపోర్ట్ చేసిన ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ కు థ్యాంక్స్ చెబుతున్నాం అని అన్నారు. హీరో కికు యనమల మాట్లాడుతూ ఒక కాలేజ్ వాళ్లు మాత్రం ఈవెంట్ కు పర్మిషన్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. దాంతో మాకు సమయం వృథా అయ్యింది. కొన్ని థియేటర్స్ లో మా సినిమా ఫ్లెక్సీలను తీసేసి మరో పెద్ద సినిమా ఫ్లెక్సీలు పెడుతున్నారు. అది డబ్బింగ్ మూవీ. ఆ సినిమాకు ప్రాధాన్యత ఇవ్వండి తప్పు లేదు కానీ మన స్టేట్ తెలుగు సినిమాను ఎందుకు సపోర్ట్ చేయరు అని అడుగుతున్నా. మన సినిమాలకు పక్క రాష్ట్రాల్లో ప్రాధాన్యత ఇవ్వరు, సపోర్ట్ చేయరు. ఇక్కడ తెలుగులో కూడా తెలుగు సినిమాకు సహకరించకుంటే ఎలా. ఎవరు సపోర్ట్ చేయకున్నా మేము భయపడము.ఈ నెల 28న థియేటర్స్ లోకి వస్తున్నామని చెప్పారు. ఈ కార్యిక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ యష్ మిట్టల్ కొరియోగ్రాఫర్ గోవింద్ , డీవోపీ రామకృష్ణ, ఎడిటర్ ఛోటా కె ప్రసాద్ , ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ ,డైరెక్టర్ శుభ సాయి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## సుజయ్ ప్రొడక్షన్స్ ప్రేమకథ చిత్రం

యష్ తేజ్, జయశ్రీ జంటగా సుజయ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఆర్ ఎన్ క్రియేషన్స్ సమర్పణలో చందు దర్శకత్వంలో కె గోపాల్, జె రవీందర్ నిర్మాతలుగా తెరకెక్కబోతున్న ప్రేమకథ చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభం అయ్యింది. నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ కెమెరా స్విచ్ ఆన్ చెయ్యగా ముహూర్తం సన్నివేశానికి దర్శకుడు వివిఎన్ ఆదిత్య క్లాప్ కొట్టారు అలాగే మామిడి హరికృష్ణ స్క్రిప్ట్‌ను చిత్ర యూనిట్‌కు అందజేశారు.ప్రేమించుకొనే యువత తల్లి తండ్రులని దృష్టిలో ఉంచుకుంటే ఏం జరుగుతుంది? ప్రేమలో ఉన్న అబ్బాయి అమ్మాయి వారి పేరెంట్స్ గురించి ఎలా ఆలోచిస్తారు? వంటి సంఘటనలతో ఈ సినిమా కథాంశం ఉంటుందని దర్శకుడు చందు చెబుతున్నారు. ఒక సరికొత్త ప్రేమను తెరమీద ఆవిష్కరించబోతున్నందుకు ఆనందంగా ఉందని నిర్మాతలు కె గోపాల్, జె రవీందర్ తెలిపారు. ఈ చిత్రానికి ప్రొడక్షన్ డిజైనర్ భూపతి యాదగిరి, సంగీతం నాగ వంశీ, సినిమాటోగ్రఫీ నాని బిశెట్టి, సురేష్ జిల్లా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రామకృష్ణ.

## క్యాన్సర్‌ను జయించిన మహిళ కథ 'పునర్నవి'




క్యాన్సర్‌ను జయించి, ఆత్మవిశ్వాసాన్ని ఆయుధంగా మలచుకొని జీవితంలో అత్యున్నత విజయాలను సాధించిన ధీరవనిత శ్రీమతి చురుకంటి సుమతి నిజ జీవిత కథ ఆధారంగా రూపొందించిన స్ఫూర్తిదాయక డాక్యుమెంటరీ 'పునర్నవి' ప్రత్యేక ప్రదర్శన ప్రసాద్ ల్యాబ్ లో జరిగింది. తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ డాక్యుమెంటరీని వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్యాన్సర్‌ను జయించిన ఒక మహిళ తన జీవితాన్ని తిరిగి నిర్మించుకొని అందాల పోటీల నుంచి జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికల వరకు ఎదిగిన జీవన ప్రయాణాన్ని చిత్రరూపంలో సమాజానికి అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి స్ఫూర్తిదాయక చిత్రాలు క్యాన్సర్‌తో పోరాడుతున్న వారిలో కొత్త ఆశను, ధైర్యాన్ని నింపుతాయని ప్రశంసిస్తూ, నిర్మాత, దర్శకుడు డా. భీమగాని సుధాకర్ గౌడ్‌ని అభినందించారు. శ్రీ లక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సమర్పణలో, సంతోష్ ఫిలిమ్స్ నిర్మాణంలో 'పునర్నవి' చిత్రాన్ని నిర్మించారు. 'పునర్నవి' డాక్యుమెంటరీని గోవా ఇండియన్ పనోరమా ఫిల్మ్ ఫెస్టివల్‌కు పంపించామని, ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయి ఫిల్మ్ ఫెస్టివల్స్, అవార్డుల పరిశీలనకు కూడా పంపించేందుకు సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత, దర్శకుడు డా. భీమగాని సుధాకర్ గౌడ్ తెలిపారు. ఎడిటింగ్ బిటావరం శ్రీమన్నారాయణ నిర్వహించారు.

## 'స్పిరిట్'కు 'ఎ' సర్టిఫికెట్ వస్తది

'రోమాంచకం' ట్రైలర్ లాంచ్‌లో దర్శకుడు సందీప్ రెడ్డి

డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా రోమాంచకం. సుమంత్ ప్రభాస్, అనంతిక సనీల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఉర్రూతలూగించేందుకు ఈ సినిమా సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఏషియన్ సినిమాస్ ద్వారా ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో రిలీజ్ చేస్తున్నారు. రోమాంచకం చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. చిత్ర సమర్పకులు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ నేను రోమాంచకం సినిమా చూశాను. చాలా బాగుంది. ఈ సినిమాలో హీరో క్యారెక్టరైజేషన్ ఇన్నోసెంట్‌గా ఉంటుంది. అలాంటి క్యారెక్టర్‌లో పర్ఫార్మ్ చేసి మెప్పించడం కష్టం. హీరో, హీరోయిన్, వారి స్నేహితుల క్యారెక్టర్స్ చూస్తుంటే సినిమాలా అనిపించదు. పక్క నుండి వీళ్లను చూస్తున్నట్లు అనిపిస్తుంటుంది. కథ విన్నప్పుడు నేను ఎంతగా నవ్వుకున్నానో, సినిమా చూశాక అంతకంటే ఎక్కువ నవ్వాను. ఫస్ట్ టైమ్ మా భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ సినిమాకు క్లీన్ యూ బై ఎ సెన్సార్ సర్టిఫికెట్ వస్తోంది. అన్నీ ఎ సర్టిఫికెట్‌లు వచ్చేవి. రాబోయే స్పిరిట్ కు కూడా ఎ సర్టిఫికెట్ నే వస్తుంది. ఈ కార్యక్రమంలో కాస్ట్యూమ్ డిజైనర్ కీర్తన,మ్యూజిక్ డైరెక్టర్ వాసుకి వైభవ్, డిఓపి పవన్ పప్పుల, యాక్టర్ వెంకటేష్ కాకుమాను, హీరోయిన్ అనంతిక సనీల్ కుమార్, డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రొడ్యూసర్ ప్రణ య్ రెడ్డి వంగా, హీరో సుమంత్ ప్రభాస్ పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 25న 'అవెంజర్స్ ఎండ్‌గేమ్'



మార్వెల్ అభిమానులకు మరోసారి బిగ్ 'స్క్రీన్‌ప్లే అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌ఫీరియన్స్ అందించేందుకు మార్వెల్ స్టూడియోస్ సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'అవెంజర్స్: ఎండ్‌గేమ్'కు ప్రత్యేకమైన ఎంకోర్ ప్రదర్శనగా 'అవెంజర్స్ ఎండ్‌గౌమ్: ఎంకోర్' సెప్టెంబర్ 25న భారతదేశంలోని థియేటర్లలో విడుదల కానుంది. ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే ఐమాక్స్ తో పాటు మార్వెల్ స్టూడియోస్ సమర్పణతో ఇన్ఫినిటీ విజన్ సర్టిఫైడ్ ప్రీమియం లార్జ్ ఫార్మాట్ స్క్రీన్స్‌లోనూ ఈ స్పెషల్ ప్రెజెంటేషన్ అందుబాటులో ఉంటుంది. పెద్ద స్క్రీన్స్, మరింత ప్రకాశవంతమైన విజువల్స్, అత్యుత్తమ సౌండ్తో ప్రేక్షకులకు మరింత గొప్ప థియేట్రికల్ అనుభూతిని అందించనుంది.'అవెంజర్స్ ఎండ్‌గౌమ్: ఎంకోర్'లో థానోస్ కారణంగా ప్రపంచ జనాభాలో సగం మంది కనుమరుగైన తర్వాత మిగిలిన సూపర్‌హీరోలు ఎదుర్కొనే పరిస్థితులు, తమ ప్రియమైన వారిని తిరిగి తీసుకురావడానికి వారు చేసే పోరాటం ప్రధానంగా సాగుతుంది. విశ్వంలో శాంతి, సమతుల్యతను పునరుద్ధరించేందుకు అవెంజర్స్ మరోసారి ఏకమై థానోస్తో తలపడే మహా సంగ్రామం ప్రేక్షకులకు మరోసారి అద్భుతమైన అనుభూతిని అందించనుంది.ఈ చిత్రాన్ని కెవిన్ ఫైజీ నిర్మించగా, ఆంథనీ, జో రూసో దర్శకత్వం వహించారు. లూయిస్ డి'ఎస్పొసిటో, విక్టోరియా అలోన్సో, మైఖేల్ గ్రిల్లో, ట్రిన్ ట్రాన్, జాన్ ఫావ్రూ, జేమ్స్ గన్, స్టాన్ లీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌లుగా వ్యవహరించారు.

# రూ.3 వేల కోట్ల బ్యాంక్ స్కామ్?

**సూత్రధారి సినీ నిర్మాత**
**నిరుద్యోగుల ఆధార్‌తో బ్యాంకు ఖాతాలు.. నకిలీ ఉద్యోగాలు.. కోట్లలో లోన్లు, క్రెడిట్ కార్డులు**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సినీ రంగంలో ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపించి నిరుద్యోగులను హైదరాబాద్‌కు రప్పించడం.. ఆధార్ కార్డులు తీసుకోవడం.. మొబైల్ నంబర్లు మార్చి ప్రముఖ బ్యాంకుల్లో ఖాతాలు తెరవడం.. నకిలీ కంపెనీల పేరుతో భారీ జీతాలు జమ చేయడం.. ఆ తర్వాత వారి పేర్లపై కోట్ల రూపాయల రుణాలు, క్రెడిట్ కార్డులు తీసుకోవడం.. చివరకు ఈఎంఐలు నిలిపివేసి బ్యాంకులను, అమాయక బాధితులను మోసం చేశారు. ఈ ఉదంతం హైదరాబాద్ కేంద్రంగా ఏడాది కాలంగా కొనసాగింది. భారీ స్కెచ్ కు ఓ సినీ నిర్మాత సూత్రదారి అని తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగులను హైదరాబాద్‌కు రప్పించి ఉద్యోగాలు, ఉచిత భోజనం, వసతి కల్పిస్తామని నమ్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. నగరానికి వచ్చిన తర్వాత వారి ఆధార్ కార్డులను తీసుకుని కొత్త సిమ్ కార్డులు తీసుకున్నారని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్లను మార్చి ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి, కోటక్ తదితర బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించినట్లు తెలిసింది.

**నకిలీ కంపెనీలు.. నకిలీ ఉద్యోగాలు**

అల్టిమో బిజినెస్ సొల్యూషన్స్, స్కైలైన్ టెక్ ఇండియా, సేపియన్స్ ఇన్ఫోటెక్ వంటి కంపెనీల పేర్లను ఉపయోగించి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, మేనేజర్ వంటి హోదాలతో నకిలీ ఆఫర్ లెటర్లు, ఐడి కార్డులు తయారు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుల బ్యాంకు ఖాతాల్లో నెలకు రూ.70 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు జీతాలు జమవుతున్నట్లు చూపించి, కొంతకాలం క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించేవారని తెలిసింది. దీంతో బాధితుల సిబిల్ స్కోర్ పెరిగిన తర్వాత అసలు మోసం మొదలయ్యేదని ఆరోపణలు ఉన్నాయి.

**ఒకే రోజులో 15-20 బ్యాంకుల్లో రుణాలు?**

డిఎస్ఎల సహకారంతో ఒకే రోజులో 15 నుంచి 20 బ్యాంకుల్లో పర్సనల్ లోన్లు, క్రెడిట్ కార్డులకు దరఖాస్తు చేయించి భారీ మొత్తాలను డ్రా చేసినట్లు వీడియోలో ఆరోపించారు. ఆ తర్వాత 6 నుంచి 8 నెలల వరకు ఈఎంఐలు చెల్లించి ఒక్కసారిగా చెల్లింపులు నిలిపివేసేవారని సమాచారం. దీంతో బ్యాంకులకు భారీ నష్టం వాటిల్లడంతో పాటు, బాధితుల సిబిల్ స్కోర్లు దెబ్బతిని వారు రుణాలు పొందలేని పరిస్థితికి చేరుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**రూ.11 వేల జీతం.. పేరు మీద కోటికి పైగా రుణాలు!**

భద్రాచలానికి చెందిన టెడ్లా లక్ష్మణ్ ఉదంతాన్ని పరిశీలిస్తే హోటల్‌లో నెలకు రూ.11 వేల జీతానికి పనిచేస్తూ సైకిల్‌పై తిరిగే సాధారణ వ్యక్తి అయిన లక్ష్మణ్ పేరుతో కోటి రూపాయలకు పైగా రుణాలు, థార్ కారు లోన్, పెద్ద సంఖ్యలో క్రెడిట్ కార్డులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**మరణించిన వ్యక్తి పేరుతోనూ రుణం?**

కత్తుల మంగ అనే మహిళ 2021 నవంబర్ 24న మరణించినప్పటికీ, 2023లో ఆమె పేరుతో సేపియన్స్ ఇన్ఫోటెక్ సంస్థ ద్వారా రుణం తీసుకున్నట్లు వీడియోలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా రుణ రక్షణ బీమాలో నామినీగా తమకు చెందిన వ్యక్తులను చేర్చినట్లు సమాచారం.

**సినీ నిర్మాతపై ఆరోపణలు..**

ఈ వ్యవహారంలో ఓ సినీ నిర్మాత కీలకంగా ఉన్నాడని తెలిసింది. ఆయన సినీ నిర్మాతగా వ్యవహరిస్తూ, మోసం ద్వారా వచ్చిన డబ్బుతో ఇటీవలే ఓ తెలుగు సినిమా నిర్మించి తన సోదరుడిని హీరోగా పరిచయం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సినీ నిర్మాత వద్ద డ్రైవర్‌గా పనిచేస్తు, కూకట్‌పల్లిలో ఉంటున్న వ్యక్తి ఇంట్లో స్వైపింగ్ మెషిన్లు, పెద్ద సంఖ్యలో క్రెడిట్ కార్డులు ఉన్నట్లు తెలిసింది.

**పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలేదని బాధితుడి ఆరోపణ..**

తన పేరుతో భారీ మొత్తంలో రుణాలు తీసుకున్న విషయం తెలుసుకున్న టెడ్లా లక్ష్మణ్ 2026 జూన్ 27న భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో సినీ నిర్మాతతో పాటు అతని గ్యాంగ్ సభ్యులపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అయితే ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రూ.3 వేల కోట్ల స్థాయిలో బ్యాంకింగ్ మోసం జరిగిందన్న ఆరోపణలు సంచలనం రేపుతున్న నేపథ్యంలో.. అసలు ఈ వ్యవహారంలో ఎంత మొత్తం మోసం జరిగింది? ఎంతమంది బాధితులు ఉన్నారు? ఎన్ని బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు? ఎవరి పాత్ర ఎంత? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.







## త్యాగాలు అమూల్యం (మొదటి పేజీ తరువాయి)

పలువురు నాయకులు, గ్రామస్తులు భావోద్వేగంతో ఆయనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, పాలమూరు జిల్లా వెనుకబాటుతనంపై నిరంతరం పోరాడుతూనే, దేశ రాజకీయాల్లో కమ్యూనిజం జెండాను ఎగరేసిన మహోన్నత నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కరువు, నిరుద్యోగం, వలసల నివారణకు సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం సురవరం జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని సరిచేసేందుకు ప్రత్యేక రాష్ట్ర సాధనే ఏకైక మార్గమని సిపిఐ జాతీయ వేదికపై బలంగా వినిపించి, పార్టీ వైఖరిని తెలంగాణకు అనుకూలంగా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇపిఎఫ్ కరీంనగర్ సిపిఐ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎంపి మల్లురవి, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ సరిత, స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సురవరం సుధాకర్ రెడ్డి ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సురవరం కుటుంబ సభ్యులు విజయలక్ష్మి, నిఖిల్, కపిల్, సిపిఐ జోగులాంబ గద్వాల్ జిల్లా కార్యదర్శిలు బి.ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, సర్పంచ్ నాగలక్ష్మి, కంచుపాడు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## కాంగ్రెస్‌లోనే...

(మొదటి పేజీ తరువాయి)

తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కొండా మురళి కలిశారు. సిఎం రేవంత్‌రెడ్డిపై తన కుమార్తె కొండా సుస్మిత వ్యాఖ్యల నేపథ్యంలో, ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. భట్టి విక్రమార్కను కలిసిన అనంతరం కొండా మురళి మాట్లాడుతూ 'మా బిడ్డ వ్యాఖ్యలతో మాకు ఏం సంబంధం? మా బిడ్డకు స్వతంత్రంగా మాట్లాడే హక్కు ఉంది. ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. సుస్మితను ప్రశ్నించే హక్కు మాకు లేదు' అని అన్నారు. సుస్మిత తనకు తగ్గట్టుగా తాను ఉంటుందని, ఆమె చేసిన వ్యాఖ్యలపై తాము బాధ్యత వహించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సుస్మిత వ్యాఖ్యలపై తాను భట్టి విక్రమార్కతో చర్చించలేదని మురళి తెలిపారు. ఓ బిల్లు విషయంలో ఆయనను కలిసినట్లు వెల్లడించారు. మంత్రి కొండా సురేఖ అందుబాటులో లేరంటూ జరుగుతున్న ప్రచారాన్ని కూడా ఆయన ఖండించారు. కాంగ్రెస్ పార్టీని వీడే ఆలోచన తమకు లేదని కొండా మురళి స్పష్టం చేశారు. 100 శాతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని, గాంధీ కుటుంబంపై సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు. బిఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళ్లిన విషయాన్ని మురళి ప్రస్తావిస్తూ రాజకీయాల్లో ఎవరి నిర్ణయాలు వారికి ఉంటాయని పరోక్షంగా వ్యాఖ్యానించారు.

## 'కొండ'ంత ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

నమస్కారంతో సమాధానం ఇస్తున్నారు. తూర్పు నియోజకవర్గంలోని ప్రైవేట్ శుభకార్యాలకు మాత్రమే సురేఖ పరిమితమవుతున్నారు. మరో పక్క మంత్రి రియాక్షన్ కోసం పార్టీ శ్రేణులు, అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఆమె మాత్రం వ్యూహాత్మక మౌనం ప్రదర్శిస్తుండటంతో ఏం జరుగుతుందోననే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**టిపిసిసికి క్రమశిక్షణ నివేదిక.. కొండా శిబిరంలో కలకలం..**

కొండా సుస్మిత వ్యాఖ్యలు, తదుపరి పరిణామాలపై విచారణ పూర్తి చేసి నివేదికను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కు అందించినట్లు టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి మంగళ వారం సాయంత్రం మీడియా సమావేశంలో వెల్ల డించారు. మంత్రి సురేఖకు నోటీసులు జారీ చేయడం, ఆమె వివరణ ఇవ్వడం, అనంతరం కమిటీ తన అభిప్రాయాలను నివేదిక రూపంలో సిద్ధం చేసి సమర్పించడం వరకూ వ్యవహారం చేరింది. క్రమ శిక్షణ చర్యలు కఠినంగా ఉండాలని కోరినట్లు మల్లు రవి ప్రకటించడంతో కొండా సురేఖ ఎపిసోడ్ లో ఏం జరుగుతుంది? అనేది మరింత ఆసక్తికరంగా మారింది.రాజకీయంగా సుస్మిత వ్యాఖ్యల వ్యవహారం.. పరిపాలనా, పోలీసు కోణంలో నార్ల సుమంత్ కేసు.. రెండూ ఒకే సమయంలో తెరపైకి రావడంతో కొండా కుటుంబంపై రాజకీయ ఒత్తిడి పెరిగిందన్న చర్చ సాగుతోంది. ఆయన గతంలో మంత్రి సురే ఖకు ఓఎస్డీగా పనిచేసినందునే ఈ కేసు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడి, హత్యాయత్నం ఆరోపణలతో నమోదైన కేసులో సుమంత్ డ్రైవర్ నవీన్‌తోపాటు మరో ముగ్గురు అనుచరులను పోలీసులు అరెస్టు చేశారు. కేసు నమోదులో జాప్యం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో జూబ్లీహిల్స్ సీఐ ముత్తు యాదవ్ ను సస్పెండ్ చేయడం ఈ వ్యవహారానికి మరింత ప్రాధాన్యం తెచ్చింది.

**ఉమ్మడి వరంగల్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్**

ఇప్పటి వరకు కుమార్తె వ్యాఖ్యల వ్యవహారం లో మంత్రి సురేఖను బాధ్యురాలిని చేయాలా? లేదా అది సుస్మిత వ్యక్తిగత వ్యాఖ్య లుగానే పరిగణించాలా? అన్నది కాంగ్రె స్ లో చర్చ జరిగినా.. చివరకు క్రమశిక్షణ సంఘం నివేదికలో సురేఖ వ్యవహారంపైనా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇప్పటికే మూడు పర్యాయాలు ఇలాంటి పరిణామాలు చోటుచేసుకున్నా యని కమిటీ ప్రస్తావించడం.. ఈసారి కఠిన చర్యలకు సిఫారసు చేశామనడం.. కొండా శిబిరంలో కలకలం రేపుతోంది. ఇదే సమ యంలో సుమంత్ కేసులో పోలీసులపై చర్య లు తీసుకోవడం కూడా చర్చకు దారితీసింది. ఈ రెండు పరిణామాల మధ్య పార్టీ అధిష్టానం ఎలాంటి రాజకీయ సమీకరణాన్ని ఎంచుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇదే సమయంలో ఉమ్మడి వరంగల్ ప్రజాప్రతినిధులను హైదరాబాద్ కు పిలిపిం చడం.. క్రమశిక్షణ సంఘం నివేదిక తీవ్రత.. పీసీసీ స్థాయిలో తదుపరి కసరత్తుపై జరుగు తున్న ప్రచారం.. ఇవన్నీ కలిపి చూస్తే త్వర లోనే కీలక నిర్ణయం వెలువడే అవకాశముందన్న చర్చ సాగుతోంది. మంత్రి పదవిపై ప్రభావమా? పార్టీ పరంగా చర్యా? వివా దానికి ఫుల్‌స్టాపా? లేక సర్దుబాటా? కాంగ్రెస్ అధిష్టానం ఏం తేల్చబోతోందన్నదే ఇప్పుడు ఉమ్మడి వరంగల్ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## మరింత సంక్షోభంలోకి...

(మొదటి పేజీ తరువాయి)

అవసరం లేదు. ప్రకృతి పరిస్థితి ఈవిధంగా ఉంటే పాలకులు సైతం సాగు రంగం పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పరం చేసేందుకు ప్రయత్నిస్తుంది తప్ప సాగును ప్రోత్సహించే ఏ పథకాన్ని ముందుకు తీసుకు రాలేదు. గతంలో సాగు రంగానికి ఇచ్చే సబ్సిడీలలో కొన్నింటిని పూర్తిగా ఎత్తివేయగా మరికొన్ని పథకాల విషయంలో సబ్సిడీని తగ్గించింది. కేంద్ర ప్రభుత్వం రసాయన ఎరువుల ధరలపై నియంత్రణ కోల్పోవడం, ఉత్పత్తి సంస్థలకు సానుకూలంగా వ్యవహరించడంతో రసాయనిక ఎరువుల కొనుగోళ్లు ఇప్పుడు రైతులకు ఆదనపు భారంగా మారాయి. దీనితో పాటు ధరలు పెరిగినా రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు అందించలేని స్థితి. యాప్‌ల ద్వారా యూరియా పొందే పద్ధతి ఇప్పుడు రైతులకు తలనొప్పిగా మారింది. గతంలో బ్యాంకులు వ్యవసాయ రుణాలను తక్కువ వడ్డీలకు ఇచ్చి సాగు రంగాన్ని ప్రోత్సహించేది.కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన సంస్కరణల పుణ్యమా అని బ్యాంకులు సాగు రంగానికి రుణాలు అందించే పరిస్థితి లేదు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రుణమాఫీ కానీ రైతుల విషయంలో రుణం పొందెందుకు మధ్య ప్రైవేటు అప్పు పుట్టడం లేదు. ఒకవేళ ఎవరైనా అప్పు ఇచ్చిన వడ్డీ అసలును మించి పోయే పరిస్థితులు దాపురించాయి. వ్యవసాయ రంగంలో పెరిగిన యాంత్రీకరణ సైతం రైతాంగానికి ఇబ్బందికరంగా మారింది. పెట్టుబడి గణనీయంగా పెరిగింది. పెరిగిన పెట్టుబడి ఆధారంగా ప్రభుత్వం మద్ధతు ధర నిర్ణయించడం లేదు. ఏ పంటకు సంబంధించి నిర్ణయించిన మద్ధతు ధర రైతుకు ఊరటనివ్వకపోగా మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తులను మద్ధతు ధరలకు కొనే పరిస్థితి లేక అడిగిన కాడికి ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి. మొత్తంగా సహకరించిన ప్రకృతి, సాగుకు సానుకూలంగాలేని పాలకుల మధ్య వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుండడంతో ప్రతి యేటా లక్షలాది కుటుంబాలు వ్యవసాయ రంగాన్ని వదిలి జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ రంగాల వైపు వెళ్తున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. సాగుపై ఆధారపడే వారి సంఖ్య ప్రతి యేటా గణనీయంగా తగ్గుతుంది. ఒకప్పుడు రైతులుగా ఉన్నవారు ఇ ప్పుడు పట్టణాలలో గుమస్తాలుగా, సెక్యూరిటీ గార్డ్స్‌గా, భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతే అది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీనితో పాటే ఉపాధి కరువై దేశ వ్యాప్తంగా ఒక విపత్కర పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. పాలకులు ప్రకృతిని శాసించలేకపోయినా తమ పరంగా ఇచ్చేటటువంటి ప్రోత్సాహకాలను అందించి సాగును సంక్షోభం నుంచి గట్టేక్కించాలని రైతులు కోరుతున్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com